

కాయస్థులు—

శిఖలఁబుపుల్ ధరించి విహసించెడుఁగొమ్మలు, ముమ్మరించె ది
మ్మిఖములఁ గోకిలాధ్యయనఘోష, మధున్యవసాయ కౌతుకం
బఖిలచరాచరప్రకృతి నాముకొనెఁ, బహుధాన్య సూచనా
సుఖయగు నీయుగాది దినశోభన లక్ష్మికి దోయిలింపుమీ!

ఓంధ్రులం గలసిపోనొల్లక యల్లాడు బ్రహ్మపురోపాంత బంధుజనము
ద్రవిడ దేశాంతరత్రస్తమై మాతృభాషా క్షామమునగ్రుంగు స్వకుల జనము
కర్ణాటకద్వేష కబళితకంఠమై అగచాట్లనడగారు ఆప్త జనము
బలవ దవిశ్వాసబద్ధమై పెడఁబోవు రాయలసీమాను రక్త జనము
అతి చిరంతనా విచ్ఛిన్నమయిన ఆంధ్ర
జాతి భూతచరిత్రను సంస్మరించి
తద్భవిష్య వభ్యుదయ సంధానమెంచి
కలుపవమ్మ! యేకముగా ఉగాదితల్లి!

క్షాళింపుఁడీ! యుష స్నానాలతోడ ననోన్యాంతరంగ మాలిన్యములను
ధరియింపుఁడీ! వినూతనవస్త్రములతోడ దేశసంవర్ధనాధీన దీక్ష
మ్రింగుఁడీ! కటూష్ణ మిశ్రపాకముతోడ రిక్తవాద జ్వరారిష్ట తపన
ఆలింఁపుడీ! గ్రహకాల చారముతోడ మానవోద్యోత తంత్రానువృత్తి
గరమువిస్మరించి పురోభిహితమునెంచి
పచ్చఁబడినవాకిండ్లతో పర్వశుభము
లయిన ఆశౌముఖాలతో నామతింపు
డీ! యుగాది పండుగతల్లి నెల్లజనులు.

వేంకటా విలాస్ పంచాంగం.

బ్ర. మొదలి రామకృష్ణ సిద్ధాన్తిగారు.

బహుధాన్యవప్పర తల సంగ్రహం.

బహుధాన్య సం॥ ఫలం:- ధాన్య సమృద్ధి, సస్యసమృద్ధికలిగి ఫలపుష్పశోభిత మై విరాజిల్లును.

శుక్ర, బుధ, కుజ, శని, గురు, కుజ, బుధ, చంద్రకేతువులు క్రమముగ రాజు, మంత్రి, సేనాపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘాధిపతి మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతులగుచున్న వారు. ఈ నవనాయకులలో రగురు సైపర్గిక శుభులు. 4 గురు సైపర్గికపాపులు. కావ బత్సర ములు మొత్తములో సైపర్గిక (స్వభావమే) అనుకూల్యము కలిగియున్నది. కాని ప్రతిపక్షములను బలవత్తరము కనుక సైపర్గికనిరోధములు కొన్ని కనుపించినను ఫలిత మనుకూలించును.

ఇప్పటి ప్రజాప్రభుత్వమువలెనే రాజును తన స్థానముగనుంచిన నవనాయకఫలములును గుణదోషములందు సమత్వమునొందియున్నవి. కావ రాజకీయ వ్యవహారములలో సమబలచర్చ కలవైయుండును. రాజగు శుక్రుండు శుభుడైనను అసురభావమతనికున్నందున అతను కేవల శుభుడవరాదు. కాబట్టి రెండుపక్షములకును అతనిబలము చేకూరును.

బుధునకు రెండధికారము లున్నవి. శనికిని రెండధికారములు కలవు. అప్రామర్యుండగు బుధాధికార బలముచేత అనుకూలఫల మప్రామర్యతగ కొంతయుండును. కేన్యధికారద్వయము కలన లోకవ్యతిరిక్త అననుకూలఫలము విశేష ప్రచురత గాంచును.

వర్షములు మూడురీతులుగ నుండును. (1) తొలకరులు, (2) చల్లకములు, (3) పోషణ వర్షములు. ఈ మూడురీతులందును వర్షములు కలిగియుండునని తెలియుచున్నది. నవనాయకులలో వర్షప్రతిబంధకులు మిక్కిలిలేరు.

వైత్రమునకన్న వైశాఖములో తొలకరి వానలు కురియగలవు. ఆరల ఆర్ద్రాది ఆరు కార్తెలలో విత్తులచల్లకము, దుక్కులు, కనుక ఈ కార్తెలందు కన్నములుకురిసి దుక్కులు, చల్లకములు, పెరకేయుటయేగాక కొన్నిచోట్ల తటాకములకును నీరువచ్చును. నదులు ప్రవహించును. ఆరల ఉత్తరమొదల మూలకార్తెలలో కొన్నిచోట్ల సమృద్ధివర్షమును కొన్నిచోట్ల అత్యధికవర్షమును కూడలభించును. ఇది ఫలనిష్టమును కలుగ జేయును. అషాడమంటే నదులూవచ్చును. శ్రావణములో ఖండవృష్టి. భాద్రపదమున ఒలుపు (అనావృష్టి) కొన్నిచోట్ల రాగలదను సూచన కలదు. శ్రావణబాద్రపదములందు సస్యపీడనము వచ్చినను అది బాధాకరముగాక నివర్తియగును.

లేతపైరులు విశేష వృద్ధికరముగ నుండవు ధరలు శ్రావణకూలొందలు కార్తికమాసాంతము పాట్టుధాన్యములు వడ్లు మొదలగునవి ధరలు కలిగియుండును. వ్యాధిబాధలు యథారీతికి మించి యుండవు. రసవస్తువులు నెయ్యి, నూనె, బెల్లము తేనె మొదలగునవి సమృద్ధిగనుండును. ధరలను విశేషించి పెరుగవు.

నీరసవస్తువులు లోహములు, ప్రత్తి, అభ్రకము, ఇత్యాదులు మొలలు కలిగియుండును. ఆర్ద్రా ప్రవేశమేషసంక్రమ ప్రవేశఫలములచేత పంటలు చక్కగా జేలివచ్చును. దేశాంతరములందు గాలివాన, పిడుగులు పడుట, ఇత్యాది బాధలును కొన్నికలవు. పశుజాద్యములవలన పశుపోని చాల తక్కువగనే యున్నది. క్షీరసమృద్ధి, కృషివృద్ధి

జగల్లగ్న ఫలము.

ళ	శుబుర	తుకే	
గు	జగజ్జాతికము.		
	రా		ల్చ

కలదు. చంద్రబలమున సస్యవృద్ధి, ధాన్యవృద్ధి కలదు. శశ్యంగారకబలముచేత ధ ఓ కలిగి యుండును.

బుధశుక్రులు వ్యయేశునితో కలసి అన్నమందున్నందున ద్రవ్యవంతులకు దారిద్ర్యము, పరిపాలనలో వక్రము, పరిపాలకులను, పరిపాలితులకును, భేదభావములు పుట్టును. గురుమన్మమున భూస్వాములకు, ఆర్యధర్మపరులకు, క్లేశాయాసములు కలుగును. కష్టజీవనము దుర్వ్యవహారములు పుట్టును. మస్తమనుముల శుభత్రయము సప్తమ భాగ్యముల పాపత్రయమున్నందున ప్రాచీన అర్వాచీన సంప్రదాయ వివాదరంగము, రెంటికిని ఉపాధి, నిర్వహణాసమర్థనము వ్యక్తమగును. రాజమార్గమున తీవ్రాక్షేపణలును కలుగగలవు. లగ్నచంద్ర బలమువలన అనేకములు (వివాదములు) సమసినను కొన్ని ప్రతిఘటనలుండును.

పాపబలాధిక్యతవలన యుద్ధా ద్యుపద్రవ భీతి యున్నను శుభగ్రహ న్యాయకబాహుల్యమువలన యుద్ధము ఈ దేశమునందురాదని చెప్పవలెను. ప్రతిఘటనలు మాత్రము విశేషించికలుగునని శంకింపవలెను.

శ్లో॥ యశ్శృణోతి మధుశుక్లపక్షకే,
ధాన్యనాథ సచివాదికంఫలం
ముక్తవిగ్రహోత్పాప్నుయాద్ధరిత
యూర్థమితులం యశస్సుఖమ్.

చిత్రగుప్తుని పంచాంగం

—చిత్రగుప్తుడు.

బహుధాన్య ఫలాపలాలు.

శ్రీ॥ శ్రీ జస్టీసు కుల హృయకరం-
-చిక్కుల్‌సదా దూరం
జమీందారుల దౌష్ట్య నాశన కరం-
-జన్మేసి లాభ పూరం
కాంగ్రే సాన్వయ మంత్రిపథ శుభదం
-"కాంగ్రెడ్డు" గోలప్రదం
నానా "బిల్లు"ను సాధనం-
-ప్రజహితం పంచాంగ
మాకర్ణ్యతాం॥

ఈ సంవత్సరం చైత్రమాసంలో పగలు మట్టమధ్యాన్నం యినుకలో అరికాళ్లుగాలును. రాత్రిపూట నీళ్లలో చల్లగా ఉండును. ఈనెలలో సెల్లూరు సౌత్ బోర్డు ప్రెసిడెంటుపదవి కాళీపడుతుంది. దీని ఆక్రమణలో కొంత వివాదాలు కలుగవచ్చును-

వైశాఖంలో కృత్తిక-రోహిణీ అతిథుల ఆగమనం ఉన్నది కాబట్టి వర్షానికి అవకాశమేలేదు. ఈ మాసంలో ధాన్యానికి ధరలులేవుగాని పంటబ్రాహ్మలకు- మంగళమేళగాండ్లకు కొంచెం గిరాకిగానుండును-

జ్యేష్ఠమాసంలో వెంకటగిరియందు ఏడుగొండల వెంకటేశ్వరులవారికి ఆసనం సవారి చాలా వైభోగంగా జరుగును. పడమటగాలి ప్రారంభించును. ఈగాలివల్ల లేత పైర్లకు చెడుపు. నీలిగిరిమీదతప్ప ఆంధ్రదేశంలో వర్షాలు లేవు-

ఆషాఢమాసంలో పడగాడ్పులు విశేషంగా ఉండును. రోగాలు- అగ్నిభయాలు ఎక్కువ. మూలపేట సంస్కృత కాలేజీలో "ఆషాఢస్య ప్రథమ దివసే" అని మేఘసందేశాన్ని చదివే పద్యాలు విద్యార్థుల డోలాందోళిత చిత్తవృత్తి మాదిరి పడమటగాలి వీచును. ఈ మాసం మధ్యలో మినిస్టరు వచ్చినప్పుడు సెల్లూరు రోడ్లమీద నీరు చల్లినంత దట్టంగా వర్షం కురియును. పారోహితుడు కార్తె బెట్టకున్నా జూక 7 తేది నాడు తప్పక మృగశిర ప్రవేశించును. అజ్ఞాతుకులు దొడ్లా రుక్మిణమ్మ గారిదర్శన మైతే తృప్తిపడ్డట్లు ఈ మృగశిరనుజూచి కాంగ్రేసు, జస్టీసు అన్ని పక్షాలవారు ఆనందం పొందుదురు-

శ్రావణ మాసంలో విస్సా రాజగోపాలరావుగారి టీపార్టీ మాదిరి చాలిచాలని వర్షాలు కురియును. ఈనెలలో ఎస్టేటు ల్యాండుఆక్టు సవరణబిల్లు శాసనసభకు రావచ్చును. కాని ఇది అంద చందాలలో ఒంటెమోస్తరుగాను, ఆకారంలో గోతిమోస్తరుగాను, రంగులో కాకిమోస్తరుగాను, రుచిలో మట్టిపిండు మోస్తరుగాను ఉంటుందని రైతులు భయపడతారుకాని గురుబలం- శుక్రబలం-పూర్తిగా ఉన్నందున ఆలా భయపడ నవసరముండదు-

భాద్రపద శుద్ధంలో వినాయకచవితివస్తుంది. తత్పూర్వం ముంగమూరు పిచ్చిరెడ్డి- పూణకాపట్టయ్యలాంటి సన్నపాటి విగ్రహాలు ఊర్ఖటించి పోదురు.

ఆశ్వీజమాసంలో బొమ్మల వెండ్లిండ్లగిరాకి బాగా ఉండును. ధాన్యంకంటే బొమ్మలకు మంచి గిరాకి. ఈనెలలో కుచ్చితులకు దుర్గుణాలు, రోగిష్టులకు అనారోగ్యాలు బాగా యుండును. మాస్తలో ఆకల్లాడటుంచే చిత్తలో చినుకుబడుతుంది గాలివానయే వైక్లోన్ కలుగవచ్చును.

కార్తీకమాసము:— 1927 సం॥ మొదలు దీన్ని గాలివానమాస మంటారు సెల్లూరు పౌరులు. ఈతుపాను కంటే యుద్ధతుపాను చాలా భీభత్సంగాఉండును. యుద్ధ బాధ లేకున్నా యుద్ధభయంమాత్రము హిందూదేశానికి తప్పదు.

మార్గశిరము:— వరుణయోగాన బుట్టిన మా బొమ్మా శేమయ్య ముఖశాదవ్వ మురిచ్చటా చిటుక్కున చినుకు బడదు.

మాభుం:— ఈ మాసంలో జిల్లా కాం్రగేసు ్రపెసిడెంట్లకంతా చలిబుట్టను ఉద్యోగ దస్తులు ఊడిపోతవనే దెంగచేత—

పాల్గుణం:— కాయకల్ప చికిత్సతో శరీరానికి జరా జర్జరితమైన రోగులు కదిలినట్లు, చెట్లకు ముసలితనపు పండుటాకులు రాలినట్లు, జిల్లా కాం్రగేసు కమిటీలకు కూడా దుష్ట ్రపెసిడెంట్ల బాధ తీరిపోతుంది.

ఋతువులు.

సృష్టి ఋతువు	...	౧౯౫౫ కోట్లు సం॥
కలియుగ ఋతువు	...	౫౦౩౯ ,,
కాం్రగేసుకవి ఋతువు	...	౫౫ ,,
జస్టీసుపతి ఋతువు	...	౧౭ ,,
స్వతంత్ర ఋతువు	...	౧౦ ,,
సెకండ్ ్రపిన్సిపాలు ఋతువు	...	౪ ,,
రాఘవయ్యగారి ఋతువు	...	౧౫౭౬— ,,

తన్నాళ్ళు

ఋణచట్టం బాధ	...	౧౬ పాళ్లు
తన్నాళ్ళు	...	౧౪ ,,
కల్లుఉత్పత్తి	...	౧౩ ,,
తన్నాళ్ళు	...	౪ ,,
దొంగసారా ఉత్పత్తి	...	౬ ,,
తన్నాళ్ళు	...	౪ ,,
ఫిలింకంపినీల పేర్ల కాపీ సింగు బాధ	...	౧౪ ,,
తన్నాళ్ళు		౪ ,,
ఆంధ్ర- తెనుగుఫిలిం కంపెనీలకు లాభం	...	౧3 ,,
తన్నాళ్ళు		౨౨ ,,
ఫిలింకంపినీల్లో ముఖసంకట వ్యాధుల బాధ	...	౧౪ ,,
తన్నాళ్ళు		3 ,,
జమీ్రైతుకు చందాలు ఎగబెట్టేబాధ	...	౭౫ ,,
తన్నాళ్ళు		౪ ,,
ఆంధ్రదేశంలో ప్రతిభోత్పత్తి	...	౫౯ ,,
తన్నాళ్ళు	...	80 ,,
మహారాజకుమార్ బాధ	...	౯౫ ,,
తన్నాళ్ళు	...	౫ ,,
డి. పి. డబ్లు లంచాలబాధ	...	౧౯ ,,
తన్నాళ్ళు	...	౧ ,,
జమాబంది మామూళ్లబాధ	...	౧౬ ,,
తన్నాళ్ళు	...	౯ ,,
వెంకటగిరి అరణమాలలబాధ	...	౬౦ ,,
తన్నాళ్ళు	...	౫ ,,
బొబ్బిలిఎస్టేటులో దౌర్జన్యబాధ	...	౧౧ ,,
తన్నాళ్ళు	...	౧ ,,
జస్టీసుపులోత్పత్తి	...	౫ ,,
తన్నాళ్ళం	...	౧౯ ,,
కాం్రగేసులో కలహోత్పత్తి	...	౧౬ ,,
తన్నాళ్ళు	...	౬ ,,
కాపీ ఎలెక్షనులఆఫీసర్ల అక్రమోత్పత్తి	...	౧౯ ,,
తన్నాళ్ళు	...	౨ ,,

సమిష్టిఫలం

ఈసంవత్సరం బ్రిటిషు ప్రభుత్వానికి కాం్రగేసు రాజ్యానికి అన్యోన్యవైరి సన్నిపాత జ్వరితునిమాదిరి "అంతర్దాహం - బహిర్శీతం" గా ఉండును. ఈసంవత్సర మంతా యూరప్‌లో యుద్ధధ్వనులు భయంకరంగా ఉంటవికాబట్టి కాం్రగేసు జండామీదికి జట్లండుప్రభుని వక్రదృష్టి పోదు. సివిలియనుల కృపారహిత కాలుగూడ సముద్రంలోని కెరటాల మాదిరి, దరిద్రుని కోర్కెలమాదిరి,ఎక్కడపుట్టినవో అక్కడే అస్తమిస్తవి.

ైరైతుసంఘాలకు కాం్రగేసు సంఘాలకు చీకాజపానుయుద్ధమంత సంఘర్షణవచ్చి పెొన్నటి బీహార్ సి. పి. ప్రతిఘటనమాదిరే ఉపక్రమిస్తుంది. కాం్రగేసులోని కొందరు పెద్దలకు భావపరివర్తన కలిగేదాక యీ కెరటాలు అప్పుడప్పుడు లేస్తునేఉంటని. చుక్కాని తక్కాలికంగా ఈతుపాను రేగకుండా చూస్తుంటాడు. కాం్రగేసువారు ైరైతుసంఘాలను ద్వేషిస్తుండడంమూలాన పూర్తిగా ఆస్ట్రియాను జర్మనీ స్వాధీనపెట్టుకొన్నట్లు ైరైతుసంఘాలను కాం్రమేడుఅు స్వాధీనపెట్టుకొంటుంటే కాం్రగేసువారు నోట్లో ్రపేలుబెట్టుకుని చూస్తుంటారు.

మారుటోరియంతో వక్కీల్లకు కూడుబడిపోతుందని అనుకొన్నందుకు ఊపిరాదని పనిదొరికింది ఋణచట్టం మూలాన. ఈసంవత్సరం తూర్పు పడమరలందు యుద్ధమేఘు ఘర్జనదుందుభులు, ఆకాశవిమానతూర్యారావాలు, బాంబుగుండ్ల

చిత్రగుప్తుని పంచాంగ శేషం:—

ఢక్కీ ఢమారాలు హిందూదేశమాత చెవులు గింగురుమనేట్టు చుట్టుప్రక్క పొలిమేరలలో ప్రతిధ్వనిస్తవి. జమీందార్లు కాం॥ మంత్రులమీదకు దండెత్తుతారు. సామదానభేద దండోపాయాలు నిష్ఫలమైనవెనుక "నీవేతప్ప యితఃపరం బెరుగరే నిర్భాగ్యులాదార్యడా!" అని పాదాక్రాంతులౌతారు ప్రధానమంత్రిగారికి.

* * *

పిఠాపురం ఎస్టేటుకు శుక్రుడు జన్మంలో ఉన్నాడు గనుక కాంగ్రెసు పెద్దల స్పెషల్ దృష్టి ఎస్టేటుమీద పడుతుంది.

* * *

కృష్ణాగోదావరి మధ్యప్రదేశే సోషలిస్టులకు కాంగ్రెసు వారికి సంఘర్షణ హెచ్చుగావుంటుంది. కామ్రేడులు పల్లెటూళ్లలో ప్రచారంచేతురు. కాంగ్రెసువారు టవునులలో డప్పాలు కొడుదురు.

* * *

చలసాని నాగభూషణంగారు కమ్మ సంఘ విద్యానిధిపై యెన్నికత్తి జయాన్ని సంపాదిస్తారుగాని, ఆంగలూరు పశుచికిత్సాలయంమీద ఎత్తిన ఖడ్గం మాత్రం వెనక్కుపోతుందేమో!

* * *

గుంటూరు:—

ఈ సంవత్సరంకూడ కుప్పయ్య రాచకీయసర్పం పుట్ట నుండి బయటకిరాదు. పాములపాటి కత్తికి రెండుపక్కల వాదర. ఏ యుద్యమంలో వున్నా సంపాదనకు లోటుండదు. ఎప్పైనా గోదానమే!

రంగాను ఓర్వలేక ద్వేషించేవారిసంఖ్య యీసంవత్సరం కూడా తగ్గదు.

ఒంగోలుబోర్డుపాలన స్వార్థరహితంగా ఉండకుంటే దెబ్బతింటుంది.

* * *

నెల్లూరు:—

గోపాలురెడ్డిగారికి గురుశుక్రులు ఏకాదశస్థానంలో ఉన్నారు గాబట్టిన్నీ, వైశాఖశుద్ధంలో చంద్రుడు తొమ్మిదింట శుభుడు గాబట్టిన్నీ, బహుశా మే నెలలో 11 తేదిన వివాహం జరుగవచ్చును.

మంత్రి గోపాలయ్యను ఆక్రమించినంతమాత్రాన గోయిందయ్య బోర్డు ఏప్రెలు 1 తేదిగాకపోయినా నెలాఖరు లోగానైనా అస్తమించకుండడానికి గ్రహగతి ఒప్పుకోవడం లేదు అయినా-

రెండుబోర్డులు ఏకమైతే ప్రెసిడెంటుగిరికి రేపాల దశయ్యపేరట ప్రయత్నాలు జరుగవచ్చును. కాని పాపగ్రహమైన కేతువు అడ్డుపడుతున్నాడు తీక్ష్ణంగా.

మంత్రుల భావిదశ.

ఆంధ్రమూర్తి సాంబమూర్తిగారి వాణి రానురాను స్వతస్సంలోనే వెగటుపుట్టిస్తది రాహుభుక్తంవల్ల-

ప్రధానమంత్రి రాజాజీప్రతిభ మాగాయ మాదిరి ఊరంగా ఊరంగా రుచి హెచ్చుతోంది-

టంగుటూరి కేసరిగారి భావికీర్తి ప్రతిష్టలు ఎస్టేటు ల్యాండు ఆక్టు, పంచాయితీ చట్టనిర్మాణంమీద ఆధారపడి కుమిలిపోతవి.

యాకూబ్ హుసేన్ గారి కలం కూర్మ రాజునడకమాదిరి మందగమనంతో వెనుక ముందుకువూగులాడుతూ నడుస్తుంది. పరిపాలన కొంచెంమురుగుడు వాసన కొడుతుందికూడా. అన్ని శాఖల్లో లంచాలు తగ్గుదలచూపినా సాహెబుగారి శాఖలోమాత్రం ఈ కువాసన హెచ్చిపోతుంది. స్టిక్ సైన్ ఇంజక్షనుకంటే ప్రభుత్వ ఖర్చుతో కాయకల్ప చికిత్సచేయించిన యీఫోర్టు పోలీసో బాగుపడుతుందేమో! రాజాజీ ఈసీటిపారుదల కొంచెం మరమ్మతు చేస్తేగాని వీల్లేదు.

మునిసామిపిళ్లై:—

స్థిరమైన మందగమనంతో నడిచినా వ్యవసాయ శాఖకు చిక్కులేదుగాని, ప్రభుత్వాలను అమాంతంగా బోల్లకోసే పశుఘోషమగల్గిన అటవీశాఖ కొంతఅపవాదాన్ని తెస్తుంది కార్యదర్శుమూలాన. శనిదానాలయిచ్చైనా యీచిక్కులు పరిష్కరించుకోవాలె-

వి. వి. గిరి:— మంచియోగజాతకుడు. తండ్రిచాటు బిడ్డ; చురుకైనపిండం; సకలరాచితనైపుణ్యంగల మేధావి. భావిజాతకంకూడా కుంటులేకుండా పాదరసం మాదిరి నడుస్తుంది సాగనిస్తే-

రామన్ మీనన్:— కోర్టులు- జైల్లు రెండుశాఖల్లో జైల్లశాఖలో మాత్రమే కొంతసంస్కారం జరుగుతుంది. చురుగ్గా పనిచేయగలిగితేమాత్రం కోర్టుల్లోఉండే తుప్పువదల గొట్టగలడా!

చిత్రగుప్తుని పంచాంగ శేషం:—

రామనాథన్:— వీరిది కోరుకపెట్టడానికి వీర్ప రచబడ్డశాఖ. మంత్రి ఎంత మేధావిఅయితేమాత్రం అరి కాళంఏది ఇక్కడ! ఈశాఖ వెంకటగిరి ఏనుగులమాదిరి మేతకేగాని చేతకు అవసరంలేనిది. గాండ్లవాడిఎద్దు ఎంత శ్రమంగా పరుగెత్తినా గానుగచుట్టేగదా! కాబట్టి ఈపోర్టు ఫోలియోకు గోచార నిర్ణయమెందుకు!

డాక్టరు రాజన్:—

మంచిమనుకైనఘటం. వీరిదృష్టంతా ఇంగ్లీషువైద్యం మీదనేగాని ఆయుర్వేదంమీద ప్రసరించదు. అసలు దాని ఆధిక్యం నిజంగా ఎరుగడు. తెలుసుకోవాలనే వాంఛ కూడ అంకురమంకలేదు. కావున దేశీయవైద్యం మందగతి తోనడుస్తుంది. నేటివ్ డాక్టర్లంతా ఈ మంత్రిమీద యీస డింపు కలిగియుంటారు.

గోపాలురెడ్డిగారు:—

వయస్సు, అందచందాలు, ఒకదానితోఒకటి పోటీపడ తవి. అనుభవం తక్కువైనా అవకాశం ఎక్కువుంది. అం దరికంటె పెద్దకట్టు. పెండ్లిప్రశ్న ఆలోచించడానికికూడ యిదా తెరిపిలేనిపని. ఈ సం॥ వీరికి మంచి యోగ జాతకం పాణిగ్రహణం జరిగితీరాలె. పేరుప్రఖ్యాతులకు లోటులేదు. ఎవరికి లోంగకుండా న్యాయంగా చెయ్యా లనివాంఛ. కాని ఈసంవత్సర గ్రహగతులబట్టి చూస్తే యిది సాగదు.

డా. సుబ్బరాయన్:—

కులంలో జమీందారేగాని గుణాన్ని బైటవారికి పట్టివ్వడు. మంచిప్రతిభా సామర్థ్యాలుగల్లవ్యక్తి. మస్లింలీగు సభ్యులకు నేరుకు ఒకటిన్నరసేరు కడ్డిస్తాడు శాసనసభలో. ఈసంవత్స రం వీరియోగజాతకాలు మామూలురకంగానే యుండును.

* * *

ఫిలిం కంపెనీల యోగజాతకం.

రామాఫిలిం:—

పెట్టుబడి దెబ్బతింటదేగాని ప్రాణభయం అంతగాలేదు-

కుబేరా:—

గురు, శుక్రులు, సప్తమంలో ఉన్నారుగాన పెట్టు బడికి లోటుండదు వెంకయ్యదయవల్ల. ఫిలిం క్రేక్ గా తయారౌతుంది మేధావుల మేనేజిమెంటుతో-

జయా:—

దుర్మార్గుడైన శనిగాడు ద్వాదశానజేరి కొంచెం పోకిరితనంజేస్తున్నాడు. కాని మీర్జాపురంరాజాగారు శని గాడి గూబబట్టుకొన్నాడంటే ఏకదశస్థానానికి లాక్క రాకమానడు.

రోహిణి:—

"ఘృతానికి పాత్రాధారమా- పాత్రకు ఘృతా ధారమా" అన్నట్లు "గృహలక్ష్మితో కాంచనమాలా! కాంచనమాలతో గృహలక్ష్మా!" అనే మీమాంసలోబడి జ్యోతిశ్శాస్త్రజ్ఞులంతా తన్నుకచస్తున్నారు ఇదమిద్ధమని తే ల్చలేక. గ్రహగతుల లెక్కవేసి చూస్తే "మణిసాకలయం-కల యేనమణిః" అన్నట్లు 'కాంచనమాలతో గృహలక్ష్మిని, గృహ లక్ష్మితో కాంచనమాలను, పరస్పరం విడదీసి లెక్కగట్ట డానికి వీల్లేకట్టుంది. కాంచనమాలతో గృహలక్ష్మి డబ్బు తడుతుండేది నిజం- గృహలక్ష్మితో కాంచనమాల ఛాయా చిత్రానికిగూడా ధర పెంచ్చినమాట నిజం.

మొత్తానికి ఫిలిం ధనిక పేరంటాండ్రగు 'లవకుశ' ఇత్యాది సంపన్న వర్గంలో విందుగుడుస్తుంది.

మా సముద్రాల కవిశేఖరి అప్పుడే రోహిణివారి ద్వితీయ చిత్రాన్ని నీళ్లాడేరోజులు సమీపించినవి.

సారధి:—

ఈమె కులంలో మాలపిల్లేగాని అదృష్టంలో రాచ పిల్లగా ఉంటుంది జాతక రీత్యాజూస్తే. ఈపిల్ల అలంకర ణాలు పల్లెటూళ్ల పైలా పచ్చీస్ గాఉండి ప్రజా సామాన్య హృదయాల దోచుకొంటుంది. దర్శకుని పల్లెటూరు హృద యమంతా ఫిలింలో అచ్చుపడుతుంది. 'గృహలక్ష్మి' అం ధ్రదేశంలో జేసే ప్రచారమంతా 'మాలపిల్ల' ఉపకరిస్తది ఆ మాధురే ఈ మాలపిల్లకాబట్టి.

లక్ష్మిసినిటోన్:—

మాగుప్తగారి స్వక్షేత్రుడైన బుధుడు పాపగ్రహా లతోజేరి వెనుక ద్రౌపది మానసంరక్షణాన్ని పాడుజేసి యాల్చన్నాడు దుశ్శాసనుడుమాదిరి. ఈనాడు శుక్రుడిస్నే హంతో కొల్హాపూరుకు పయనంగడుతున్నాడు. కాబట్టి శుభ వీక్షణంఉంటుంది గ్రహగతులబట్టి చూస్తే

సెంట్రల్ స్టూడియో:—

కోయంబుత్తూరువారి తెలుగు 'తుకారాం' ఉత్తమ తరగతికి చెందిన చిత్రరాజం. లోట్లుకానరావు. నిజమే! గ్రహబలం తక్కువైనందున మాధురివంటి పచ్చిశృంగారదేవత వ్యగ్రమైంది కథలో. దాన్తో ధనాభావం ఏర్పడ్డది.

చిత్రగుప్తుని పంచాంగశేషం: —

కన్నాంబతో తీయబోయే కాళిదాస నాటకం ముందుచూద్దాం-

చింతామణి:—

వై. వి. రావు అంచూరు నుబ్బాశాయుడంత యోగజాతకంలో మునిగితేల్తాడు మున్ముందు. గ్రహబలం సరిగ్గాఉంటే మట్టిబట్టుకొంటే బంగారమౌతుంది. అతను దర్శకుడుగాఉన్న స్వర్ణలత- మీరాబాయి- సక్కుబాయి ఫిలిములు మున్ముందు తమిళరంగంలో కళాకాంతులీనగలవు.

సాసైటీపిన్నర్సు- అశోకకుమార్ ఇవిరెండు తమిళ-ఆంధ్రంలో- కెలుకరడనున్న చిత్రాలు. ఈద్వయం ఇతనిసొంత సొత్తు. దర్శకుడు ఉత్తమజాతకుడంటే స్వంతచిత్రాలు లాభహేతువులన్నమాట-

వెంకటగిరి

అంతర్ పంచాంగం.

రాజా సెకండు ప్రిన్సస్యఫలం: —

ఫోటోగ్రాపులోతప్ప అసలు రాజారూపం మానవచక్షు లకు కనపడకుండును. ఎస్టేటులో షామాడంబరాలు జాస్తిగా యుండును. కంచలతకరర్లు హెచ్చిపోవును. కోటపోలూరు- కరబల్లవోలు- తీర్థంపాడు గ్రామాలమీద సివిల్- క్రిమినల్ చర్యలు హెచ్చును. మహారాజ కుమార్ గారు కాలు బెట్టనిచోట్లగూడా మహావైభవంగా సన్మానాలు జరిగినట్లు పత్రికల్లో అబద్ధపుప్రాతలు పెరిగిపోవును. అరవమాలల ఆర్భాటాలు ఆకాశ విమానంమీద పాయ్యోవారికిగూడా వినిపించును. చైత్రమాసంలో తియగా వెంకటగిరి పోలీసులు ఎస్టేటుజోలీలోదూరి ప్రజలపై దూరుభారుజేతురు. ఎస్టేటు అత్యాచారాలతో చివరకు మంత్రులకు తలబట్టి ఏదోయొక పుణ్యకార్యానికి దిగుదురు.

మంత్రి ఆచార్యస్యఫలం:—

కేసులు వక్రమార్గాల వడవడం, ఎస్టేటుప్రక్క అపజయం కాస్తిగాపొందడం, దుస్సలహాలు హెచ్చడం, అనీతి పెరిగిపోవడము, ప్రజల్లో అశాంతి దినదిన ప్రవర్థమానం గావడం జరుగును.

రిగ్ ఆగ్ రామస్వామయ్యరస్య ఫలం:—

డాళ్లల్లో యధోచితమర్యాదలు- ఉత్తరఖండపు పాతబాకీల వత్తిళ్లు జరుగును. కనిఅవ్యవహార శుభుడుగాదు.

పేష్కారు సూరయ్యస్యఫలం: —

పొదిలి- దర్శి- మార్కాపూర్ తాలూకాల్లో తకరర్లు పెరగడం, ఛస్తిఫాలు అనుభవజరక్క-పోవడం, దర్శివారు వసూలు జేసినడబ్బు గుటకాయిస్వాహా చెయ్యడం, పొదిలిఅధికార్ల అనురాగదృష్టి ఎస్టేటు భవనంమీదికి పారడం, పొదిలిలో కాంగ్రెస్ వారికి జస్టీసువారికి కంట్రాక్టులకాడ తీవ్రసంఘర్షణలు జరగడం వీర్వదున్న-

మేనేజరు గోపాలయ్యస్యఫలం:—

ఆఫీసులో నానాచిందరవందర, రికార్డు అబందర, చేతగానితనం, చేతులుచాపడం హెచ్చును.

తహసిల్ రాఘవులు నాయుడస్యఫలం:—

వెంకటగిరి తాలూకాలో జూపల్లిరాజ్యం నాటి కంటే లంచాలరభస జోరుగా సాగడం, గ్రామాల్లో పార్టీలు పెరగడం, కంచెల విషయంలో మిత్రభేదం, కలెక్టరుచేసిన రాటీకంటే కంచలపెంత్తాలు హెచ్చించడం, బత్తాలక్రింద దుంపదెంపి భ్యూటీపన్ను వసూలుజెయ్యడం జరుగును-

రిగ్ యిగ్ కోదండరామయ్యస్యఫలం:-

వసూల్లో దుండగాలు, గుటకాయిస్వాహాలు పెరుగును. డబ్బుగడితే జప్తిఖర్చులక్రింద బోలెడు వసూలుజేసి రసీదులుకూడా యివ్వడం, ప్రతిగ్రామంలో అకౌంటెంట్లను పెంచడం జరుగును-

ఒంటుదార్ పెద్దిశెట్టస్యఫలం:—

దినదినం కోర్టు- గారెలు హెచ్చుగామెక్కడం, ఎస్టేటునౌకర్లు కైతుల్ని బాధించడం- భేదించడం- గోల పెట్టించడం- దుంపదెంపించడం- ఏడ్పించడం- రావణాసుర రాజ్య మనిపించడం- ఏవగింపుబుట్టించడం హెచ్చిపోవును.

మార్కాపుర్ల తహశిల్దారస్య ఫలం:—

పూహార పాళోహితునిభార్యచేత మంగళహారతులు, కరణాలచేత కరుకు కరపాల చదివింపులు, గొరిగింపులు, ప్రతిపూర మంగళతూర్యరాఘాలతో పూర మాలాడసందు పూజగింపులు, పదమూక్కల- పాయసళోక్యాల- ఆరగింపులు, జరుగును.

———

వికటపట్టణ నూత్నవత్సర బిరుదావళి.

—హాలికుడు.

ఆంధ్ర రాష్ట్రము

1. సమయానుకూల సమాజ వాది
—డాక్టరు పట్టాభి.

2. నిజకార్యదర్శీ ప్రౌఢత వాక్చతుర కేసరి.
—టంగుటూరు ప్రకాశంపంతులు

3. మదరాసు మంత్రాంగ అజాగళ స్తనము
— మాగంటి బాపినీడు

4. నానాపక్షాశ్రిత నిష్ఫల మేధావి
—కట్టమంచి రామలింగారెడ్డి

5. శస్త్ర మాత్ర పరిత్యాగ రసికాగ్రేసర
—మహర్షి స్పీకర్ సాంబమూర్తి

6. "ఖద్దరు తంతుల" పరిత్రాణలౌల్య
—గొల్లపూడి సీతారామశాస్త్రి

7. వివిధ పక్షనాయకా మనోరంజక
—డాక్టరు. సుబ్బరాయన్ మంత్రి

8. ఆంధ్రోద్యమ మహార్ణ వాచమిత అగస్త్య-
—ప్రధాని రాజగోపాలాచారి

9. వితరణ రహిత విశ్వదాత
—కాశీనాథుని నాగేశ్వరరావు

10. అఖిలభారత కిసాన్ టాకీ
(ప్రొడ్యూసర్సు నెల్లూరు శ్రీరామా ఫిలిమ్సు వారుగారు)
—ఆచార్య రంగా

11. మదరాసు ప్రభుత్వ కార్యక్రమ కథాస్తు దేవత
—అయ్యదేవర కాళేశ్వరరావు

నెల్లూరు మండలము.

1 స్వజననాటక కళాపరిపోషక
—తూములూరు శివరామయ్యపంతులు

2. ఎం.ఎన్. రాయి ఆంధ్ర ఛాయాచిత్ర
—కాంరేడు వెన్నెలగంటి రాఘవయ్య

4. నిజకార్య నిర్వహణ గణ నానా వక్రమార్గ పండిత
—బొమ్మా శేషురెడ్డి

5. నిఖిలాంధ్ర టాకీ డిక్టేటరు
—రేబాల దశరథరామిరెడ్డి

6. జస్టిసుపక్ష ప్రత్యర్థ్యపజయ దుందుభి
-అస్ట్రాలజర్ శేషాద్రి అయ్యంగార్

7. జస్టిసుపక్ష అధికార ధన లౌల్య కాంగ్రెసుభక్త
—తిరుమల కొండారెడ్డి

8. వెంకటగిరిసంస్థాన ఆస్థాన వైతాళిక ఖద్దరుప్రియ
-పాటూరు సుబ్బరామయ్య ఎడిటర్

9. ప్రతిపక్ష అనుక్షణ ధిక్కరణ సహన దీక్షా పారీణ
-రా॥సా॥ పొణకా గోవిందురెడ్డి

10. అంతర్జాతీయ సహకారోద్యమ ఫల అపహారి
—వెన్నెలకంటి అప్పారావు

11. సింహపురి వాఙ్మయ సమర శిఖండి
— ములుమూడి నారాయణరెడ్డి

Stop Press

అజ్ఞాత సర్వశాస్త్ర స్వారోపిత జ్ఞాన లవదుర్విదగ్ధ
—ప్రిన్సిపాల్ హనుమచ్ఛాస్త్రి

వై. వి. రావుగారు నెల్లూరు.



చింతామణి— స్వర్ణలత— మీరాబాయి— సక్కుబాయి, సొసైటీసిన్నర్సు— అశోకకుమార్ ఫిలిముల డైరక్టరు

మద్రాసు కాంగ్రెసు శాసన సభ్యులు

మంత్రులు



గౌ॥ రామస్వామి



గౌ॥ రాజాజీ



గౌ॥ బి. గోపాలరెడ్డి



గౌ॥ డా॥ పి. సుబ్బరాయన్



గౌ॥ టి. ప్రకాశం పంతులు



గౌ॥ వి. వి. గిరి



గౌ॥ యస్. రామనాథన్



గౌ॥ టి. యస్. యస్, రాజన్



గౌ॥ ఐ. వి. మునుస్వామిపిళ్లై



గౌ॥ యాకూబ్ హుసేన్



గౌ॥ బి. సాంబమూర్తి
అసెంబ్లీ అధ్యక్షుడు



ఏ. కాళేశ్వరరావు



కే. ఆర్. కరంత్



యు. బాపినీడు



టి. విశ్వనాథంగారలు



టి. యస్. రామకృష్ణారెడ్డి.



సి. పీబిరెడ్డి.



జి. వెంకటరెడ్డి.



యస్. శంకరరెడ్డి.



కె. సీతారామిరెడ్డి.



కె. కోటిరెడ్డి.



పి. రామలింగారెడ్డి



హెచ్. సీతారామిరెడ్డి.



యన్. రంగారెడ్డి



గద్దె రంగన్యానాయుడు.



వి. వి. నరసింహం



కల్లూరి చంద్రమౌళి



కె. రాజారావు



ఆక. బి. కాసుకృష్ణరాజు



దంసు నారాయణరాజు



కళా వెంకట్రావు.



లక్కరాజు సుబ్బారావు



వి. గంగరాజు.



యస్. చితంబర అయ్యర్



ఆర్. యస్. మాణిక్యం



కె. శక్తివాది గౌండరు



యస్. యం. ఆర్. సుబ్రమణ్యఅయ్యర్.



కె. పి. మల్లికార్జనుడు



యస్. కృష్ణ



ఆర్. వెంకటప్పనాయుడు



యస్. జి. రామస్వామినాయుడు



పి టి. వెంకటాచారి



కె. మాధవయ్యంగార్.



ఆర్. యస్. వెంకటాద్రియ్య్.



యం. అన్నామలైపిళ్లై



యి. కన్నన్.



కె. యస్. రామస్వామిగౌండర్.



కె. వి. శ్రీనివాసఅయ్యంగార్.



కె. కొలందవేలు నాయర్.



జి. వెంకన్న



కె. కామరాజనాడార్.



టి. ఎ. రామలింగచెట్టియార్



డి. గోవిందదాసు



వి. వెంకటపున్నయ్య



పి. పొన్నస్వామిపిళ్లై



డి. శ్రీరామమూర్తి



రా బా యం. సి. రాజా.



పి. ఆర్. శేషగిరి



పి. వెంకటరామయ్యర్



ముమ్. మారిముత్తు



కె. యాశ్వంత్.



యస్. వెంకటాచలం



కొండా వెంకటప్పయ్య పంతులు



పి. అచ్యుతరావు



యల్. కృష్ణస్వామి భారతి.



కల్లూరు సుబ్బారావు



యల్. సత్యనాథ కరతుల్



వేముల కూర్మయ్య



పి. బుచ్చపనాయుడు



కె. భాష్యంఅయ్యంగారు,



నటేశచెట్టియార్.



యు. సి. దామోదరం.



ఎ. కరుణాకరమీనన్.



ఆర్. శ్రీనివాసఅయ్యంగారు.



వి. కె. పళనిసామి గౌండరు.



కె. కులశేఖరదాసు



వి. లక్ష్మిఅమ్మాళ్.



వ. రామలింగం.



కె. వెంకటస్వామినాయుడు



యం. నారాయణరావు



కె. యస్. పెరియస్వామి.



యం. పి. పెరియస్వామి.



కె. జే. అచ్యుతన్.



ఎ. కె. వి. రామచంద్రారెడ్డి



కె. యస్. నాగప్పగౌండరు



ఏ. వి. కుట్టిమాలు అమ్మాల్.



జి. చెలపతి సెట్టియార్.



హ లాస్యం అయ్యరు



మహమ్మద్ అబ్దుల్ ఖాదరురావుతరు



కె. వెంకటరెడ్డి



కె. కుప్పస్వామిఅయ్యరు



యస్. నాగరాజయ్యంగారు



పి. యస్. శ్రీనివాసఅయ్యరు



బి. రాజారావు.



ఆర్. రాఘవమేనన్



జె. శివషణ్ముగం



మహమ్మద్ అబ్దుల్ రహిమాన్.



వి. ఆర్. పెరుమాళ్ : సెట్టియారు



కె. ఎ. షణ్ముగం మొదలియార్.



ముత్తు. కె. ఆర్. ఎ. ఆర్. అరుణాచలం

సెట్టియారు.



పి. రత్న వేలుటావెరు



వల్లియప్ప చెట్టియార్.



ఓ. చొగపిళ్ళై



యస్. సి. వెంకటప్ప శెట్టియార్.



యం. దొరైకణ్ణు



వి. జె. స్వామిపిళ్లై



బి. లక్ష్మణస్వామి



స్వర్ణ నాగయ్య



ఏ. వేదరత్నంపిళ్లై



పి. మాధవ్



వెంకటసుబ్బ రెడ్డియార్



కె. వి. నారాయణరావు



యస్. నాగప్ప



ఆర్. హారుతి



బి. టి. శేషాద్రి ఆచారియర్



నటేశ మొదలియార్



టి. యస్. చొక్కలింగం



జె. యల్. సి. రోచ్ విక్టోరియా



ఎ. ఆర్. ఎ. యస్. దొరస్వామినాటారు



కె. పెరియస్వామి గౌండరు



డి. కదిరప్ప



పి. చిన్నముత్తు



జయంతిపురం జమీందారు



కే యస్. రామస్వామిగౌండరు.



పి. యం. ఆదికేశవులు నాయకర్.



యన్. కె. పట్టగోపమొదలియార్



ముత్తురామలింగతేవార్



బెల్దోనా భీమారావు



సి. కె. గోవిందన్ నాయర్.



ఎ. యం. పి. సుబ్బరాయచెట్టియారు



పి. పెద్దిరాజు



పి. పెరుమాళ్ల రెడ్డియార్



బి. అనంతాచారి



బి. వెంకటా్వు బాలిx



మొహిదీ్ కుట్టి



జి. కృష్ణమూర్తి



వి. భూవరాహ అయ్యంగార్



కే. వరదాచారి



నాడి ముత్తుపిళ్లై



రా॥సా॥ ఏ.యస్. అలగర్ సెట్టి గారు



కె. పి. యజ్ఞేశ్వరశర్మ



యం. భక్తవత్సలం



బి. యస్. మూర్తి



సి జె వార్కి



పి శ్యామసుందరరావు



పాండులక్ష్మణస్వామి



వి. వసంతరావు



వి. వీరభద్రస్వామి



సి. యస్ బాలకృష్ణ



అబ్దుల్ రహిమాన్



డా॥ యు రామారావు.



టి. సి. శ్రీనివాస అయ్యంగారు



డి. శ్రీనివాస అయ్యర్



నాయుడు గారు



పడి పల్లి సుబ్బరాజు



నవాబు సి. అబ్దుల్ హకీమ్



వి. యం రామస్వామి మొదలియార్



డి॥ బి॥ కె. దేవకి భూషణి మొదలియారు



వి. సి. పళనిస్వామి గౌండరు

నెల్లూరుజిల్లా కాంగ్రెసు శాసన సభ్యులు



బి వెంకటనారాయణరెడ్డి



గౌ॥ బెజవాడ గోపాలరెడ్డిగారు
స్థానిక పరిపాలన శాఖా మంత్రి



కమతం షణ్ముగం



ఓరుగంటి వెంకటసుబ్బయ్య



బత్తెన పెరుమాళ్లనాయుడు



తేబూరు సుబ్బరామిరెడ్డి

జమీందారీ విచారణసంఘ సభ్యులు



బి. నారాయణస్వామినాయుడు



గౌ॥ టి. ప్రకాశంపంతులు గారు అధ్యక్షులు.



యమ్ పల్లమరాజు



బి. వెంకటాచలంపిళ్లై



టి. విశ్వనాథం కార్యదర్శి



మహమ్మద్ అలీబేగ్



వి. వెంకటజోగయ్య



రంగస్వామి అయ్యంగారు



పి. యస్. కుమారస్వామిరాజా

కర్షక!

నీశక్తి జూపి నీ సర్వోపకుల నడుగుమా కర్షకా! తడయకుండ
నీపాట్లు గనుగొని నిద్దురబోకుండ మేలుకో కర్షకా! వేళమించె
హాయిచేకూర్చు నీ యందమౌసృష్టికి నీవెగా కర్షకా! నిర్గతునక
భాగ్యవంతులపాట్ట బాగుగా పెంచుట కీవెగా కర్షకా! హేతుభూత

మీవులేకున్న జగమున కేది హాయి
యీవుసృష్టికి కారణ మెంచవోయి!
అట్టి నిను జూడకుండిరి యవనిపతులు
కర్షకా! నీవులేకున్న గలదెజగము.

ఉ॥ నాగలిబూని విత్తనము నాటినగాదె జగంబులో
పలన్ బాగుగ నెల్లవారలకు పాల్పడు భో
జన మబ్బుచుండె; నీ బాగును గోర రెవ్వరును
బాపురె! యేమనవచ్చువారలన్ త్యాగివి సర్వ కా
ర్యముల కాకరమీవు దలంప కర్షకా!

సంపూర్ణస్వాతంత్ర సంపాదనమునకు కర్షకా! నీశక్తి ఘనతగాదె
స్వేచ్ఛావిహారంబు చేకూరవలెనన్న కర్షకా! నీశక్తి ఘనతగాదె
లోకానికన్నంబు ప్రాకటంబుగగూర్చ కర్షకా నీశక్తి ఘనతగాదె
పలు రకంబుల పంట పండించవలెనన్న కర్షకా! నీశక్తి ఘనతగాదె

యెల్లజీవుల పోషింప హితముగూర్చు
హాలికా! నీవుదాల్చు నాగలియెగాదె
యిన్నిటికి మూలకారణం బీవుగావె
కర్షకా! నీవు లేకున్న గలదెజగము.

పురిజాల వెంకటప్పారావు.

సీత

—పి. వెంకట రెడ్డిగారు.

సుబ్బడు రెడ్డిగారిపాలేరు. విశ్రాంతిలేనివని. ఆదరణలేని శ్రమతో వాడిజీవితం నిరుత్సాహమైంది. ఆరోగ్యము బలముతో వున్న శరీరము గొడ్డువలె పనిచేయడంతో కండలుఅరిగి రొమ్ముకేలు బయటపడినవి. అధికారులలిట్లు— హీనముగా చూడటముతో ఆతనిలో ఒకప్పుడు వృద్ధిపొందుటకు ప్రయత్నము చేసిన, దయ, జాలి, ప్రేమ, కానిసదావాగ్నిలో అగ్నిప్రవేశముచేసి, కాఠిన్యం— లోకం పైగా చికస్వార్థంతో నిర్మించిన స్మశానమైందతని!. ఆనందం ఎప్పుడో కల్లుతాగి నిషాలోవున్న కొన్నిఘడియలు మాత్రమే, కాని అది శుభాంతంగాక, మానవతియు, భార్యయగు, లక్ష్మిని జాలుగు తన్నటంలో విషాదాంతంగా పరిణమించేది.

లక్ష్మి పేదదయినా రంగు అంత పసుపుపచ్చ గాకపోయినా పోషణ, శ్రద్ధలేక వెంట్రుకలు జడలుగట్టి, గుమ్మడి చెమటతో ముఖం కప్పబడియుండినా, మా మాటకు అందముగానేయుండేది. సుబ్బడు తగినవాడే గనుక వారికిబుట్టిన సీతగూడ చక్కగయుండేది. తీవ్ర నిస్పృహతో గడిపే కాలంలో సీత మృదుపలుకులు, తియ్యనిచూపులు, లేతనవ్వులు, దంపతుల కానందం కలిగించాయి. ఏదో తెలియని ఉద్రేకముతో పిల్లను మురిపెముగా లాగలించి, ముద్దుపెట్టుకొని, ఎక్కువగా పాలించి ప్రేమించేనుగాని శక్తిలేదని తెలిసినా తినుబండారాలుపెట్టి— జబ్బుచేసే మందువేసి పెంచింది లక్ష్మి సీతను. 12 ఏండ్లు వచ్చి— యింకా లోకము— దానిదౌర్జన్యము యెరుగని సీత ముగ్ధవదనము, హృదయానికి స్వర్గతుల్యమైన ఆనందం చేకూర్చే దెప్పుడోగాని అంతా తెరువని నేత్రాలు, విభ్రమముగొల్పేయి ప్రతివారిని. సీత తెలివిని మెచ్చుకుంటూ హయ్యర్ గ్రేడ్ తెలుగులోతప్పి మరల పరీక్షకు చదివే ఉపాధ్యాయుడు "నీవు సుబ్బడి పుట్టకలసినదానివిగావు. ఒప్పులకుప్పవి. బాగా చదువుకో ఉద్యోగం వస్తుంది" అని చెప్పేవాడు.

నీళ్ల మడవద్ద జరిగిన పోరాటఫలితంగా సుబ్బడికి ఒంటినిండా దెబ్బలుతగిలి కదుములు కట్టాయి. తనరక్తాన్ని అమాంతంగా త్రాగే రెడ్డిపైనుంచిన భక్తి ఆతనిచిరిప్రక్క కర్రతో బాదిచినగాయంగా మారి బాధపెడుతుంది. మూలుగుతూ పండున్నాడు. లక్ష్మి వుపచారాలు చేస్తున్నది. కాని సరియైనవైద్యము, పథ్యము యెక్కడలభిస్తాయి! సీత బడినుంచి వస్తూనే తండ్రిస్థితిచూచి ఏడ్వసాగింది. సుబ్బడు శోభ్యవద్దని సీతను ఓదార్చి దగ్గరకుతీసుకొని మూల్గుతున్నాడు.

"నాన్న, యెందుకీబాధ, యెవరుకొట్టారు?"

"మడవద్ద చలమారెడ్డి సేద్యగాడు కొట్టాడట తల్లీ" అని అంది లక్ష్మి.

"మనవాళ్లకు నాకర్లకద తల్లీ అందుకని దెబ్బలుతినాలి"

"మనరెడ్డి కోసమా"

"అవును"

"అయితే నాన్నకు మందు"

"యెవరిస్తారు తల్లీ"

"రెడ్డికోసం దెబ్బలు తింటే రెడ్డిపంపించడూ"

"ఆయన దగ్గరకు పోయి అడగదవే!"

"ఏమి అడిగితే నేనడిగి వస్తానమ్మ" అంటూ పరిగెత్తింది సీత.

"మాతండ్రికి చాల దెబ్బలుతగిలాయి వైద్యుని పంపండి"

"ఎవరు నువ్వు?"

"సుబ్బడి కూతురును"

"ఇక్కడ ఎవరు వైద్యులు లేరని చెప్పు"

"అయ్యా చాలదెబ్బలు తగిలాయండి, అపాయస్థితి"

"ఎవరురా ఈపిశాచి, తలమనిషినికనుక్కోపో"

"మీకొరకు కదండీ మానాయన దె.. తింది"

"ఓరి వెంకా నెట్టరా దీన్ని"

నెట్టెదెందుకు నేనే వెళ్తాను. అని దుఃఖంతో తొలుకాడే హృదయంతో ధనవంతుల పిశాచాన్ని నిందించుకుంటూ యింటికి పోయింది. సుబ్బడి మూల్గులు ఎక్కువయినాయి. లక్ష్మి యేమితెలియక ఏడుస్తుంది పథ్యాలు వైద్యపద్ధతులు చెప్పేవారేగాని సహాయం చేసేవారు లేక పాయ్యారు యిరుగు పొరుగు.

సీతకు:— బడిలో పాఠాలు — దమయంతి సావిత్రిలు, వారు దేవతల సాయాన పొందిన లాభాలు జస్తి వచ్చాయి. పతివ్రతల శక్తి, దేవతల కరుణ, ఆమెలో చైతన్యం కలగింప జేశాయి. తనలోకూడ వారిలోని నిర్మలత్వము, పవిత్రత వున్నదని దృఢపర్చుకొంది. దేవతల దయకొరకు వారితో తన తండ్రి విషయం చెప్పి తగిన సాయం పొందడానికి దేవళం వైపు పరుగెత్తింది.

పూజారి మధ్య వయసుకుచెందిన వితంతువుతో శ్రీవ తత్వమునుగూర్చి చెపుతున్నాడు పూలచెట్టు క్రింద. సీత రావటంతోనే దేవళంలో కల్లి పార్వతీదేవికి సాష్టాంగపడి—

"తల్లి— శక్తిసంపన్నవు. ఈహతభాగిని మొరాలకించి నాతండ్రిని రక్షింపుము. సావిత్రికి, రుక్మిణికి సాయంచేసిన మీరు ఈదీనురాలిపై ఆ కృపచూపండి" భక్తివినమ్రమైయాబాలికచేతులు జోడించియట్లే నిలిబడింది. అశ్రువులు లేతచెక్కలగుండా భుజముపై జారిపోతున్నయి. పీఠహత్తరళ క్రియా యాకటికశిలనుండి వెలువడి తన తండ్రిని రక్షించునని కాబోలు యామెతలంపు ఇప్పుడిప్పుడే తనముందుజరిగే పైశాచిక కృత్యాలకు లేడివలె బెదరుతూ— కారణం తెలియక ఎన్ని శతాబ్దములనుంచో పూర్వులరక్తంద్వారా లభించిన విశ్వాసం దోచతీయగా— తనకందు బాటులో వున్నందున నిమ్మళ్ళమభక్తితో ఆరాధించింది.

దేవతలను. సగంమూసిన ఆకళ్లలో ప్రస్ఫుటే అందమూ, ముఖంలో ప్రశాంత చేకూర్చే గంభీరమూ- భక్తితో- ఎవరికీ లేని విశ్వాసంతో చేసిన ఆరాధన రాళ్లను సైతం దేవశక్తి దైవత్వము కలుగజేసేటట్టుంది. ఎట్టి త్యాగం ఆమెవల్లతనకు చెందాలనో చెప్పటమగాని ఆమె గంభీరాన్ని, అందాన్ని, పవిత్రతనుజూసి ఊరకున్నట్టుంది. సీతమెుఖ నిస్సహాయ స్థితి ఆమెని ఏస్థితి చూస్తున్నదో లేదో, సీతవూహించుకునే దేవతలు వారి ప్రభావము నిజమో- అసలా దేవతలువున్నారో సీతకు తట్టనేలేదు.

పూజారి, ఆయనకౌగిలిలో ఏకంతువు సీతనూ, ఆమె అందాన్ని చూచి- పార్వతీ దేవియే నామని ఒక్కచేకేక వేసి నిలబడిపోయినాడు. సీతంతు అక్కడినుంచి వెళ్లిపోయింది. పూజారి వెనుకను మరలి కళ్లుమూసుకున్నాడు. అదృశ్యమైందనే తలపుతో మరలా ఆవైపు చూచాడు- సుబ్బడి కూతురుసీత. గుడిలోనుంచి వెళ్లిపోతున్నాది సీతను.

సీత యింటికిరవ్వేసరికి ఆవూరిలో రైతుజాలి ఉద్యమంకోసం కష్టపడే సుందరం అనే యువకుడు డాక్టరును పిల్చుకవచ్చి సుబ్బడికి వైద్యం చెయ్యిస్తున్నాడు. సీత డాక్టరుకు దండంపెట్టి తండ్రిబాధను పోగొట్టమని వేడుతుంది. లక్ష్మి సుందరంబాబు డాక్టరును తీసుకొచ్చాడని సీతకు చెప్పించి. సీత యువకునివద్దకొచ్చి తలవంచి పూరకొంది. సుందరము సీత అందమునకు ప్రమతకు- గుడిసెలలోగూడ వుండే యిట్టాంటిరత్నాలను లోకం ప్రకారంగాజూడటం మనస్తాపము కలిగించినందునిక. దేవతలు తన ప్రార్థనను స్వీకరించారని సంతోషంతో గంతులువేసింది సీత సుందరం పోగానే.

సీతను సుందరమునకు పరిచయం జాస్తి అయింది. సుందరం త్యాగానికి, మానవసేవకొఱకు నిరంతరము కృషిచేసే యతని విశాలహృదయానికి- తనహృదయంలో పవిత్రస్థానము నాక్రమించిన భక్తిని సమర్పిస్తూ, అతనిమాటలు, వూహాలు, భావాలువింటూ ఆనందంచెందేది. సుందరం సీత అమాయకత్వాన్ని, అమూల్యసౌందర్యాన్ని ఎర్రటిపెదవులపై మెరిసే చిరునవ్వును, నిష్కల్మత్వాన్ని గంభీరాన్ని చూపెట్టే చూపులను గంటల కొలది ఆరాధించి అతృప్తితో వెళ్లేవాడు. వారిద్దరి మధ్య యేదో తెలియనిఅనురాగం చిరకాలపరిచితులను చేసింది వారిని. సీతకు- సీతకే కాదు, సీతవంటి అమాయకులకు, సర్వాంగసుందరులకు వారిసౌఖ్యంకోసం తనప్రాణాల సహితం యివ్వటానికి సంతోషపడుతాడు సుందరం. కాని సీతకు సుందరంవంటి త్యాగి, తననింతగా ప్రేమించేవాడు ఈలోకంలో వుండడనే సందేహం చాల బాధిస్తుంది. అందరు తనతండ్రివలెనే పెండ్లాన్ని చావగొట్టుతారని భ్రమపడేది. తాను దేవతలనారాధించి పూజచేసిన ఫలితంగా తనకు సుందరం పరిచయమైనాడని తన ఆధారంలేని వూహలను బలపర్చుకుంటూ తండ్రికి వుపచర్యలు చేస్తూయుండేది.

సుబ్బడు నెలరోజులకు చనిపోయినాడు. లక్ష్మి, సీత యేడ్చి సొక్కపడిపోయినారు. రెడ్డి తలమనిషి, యితరప్రముఖులువచ్చి "తప్ప మనమూ పోయేది తెలుసుగదా, యెందుకేడ్వటం" అని ఓదార్చి- సుబ్బడికీతం లక్ష్మి అనుకొంటూవున్న దానిలో సగమేనని తలమనిషి చెప్పి జీతం యిచ్చాడు. క్రతువులు జరిగిపోయినవి

ప్రచారమునకు పోయిన సుందరం సుబ్బడు చనిపోయిన 10 రోజులకు తన భార్యతో వచ్చినాడు. లక్ష్మిని —- సీతను ధైర్యము తెచ్చుకొమ్మని చెప్పి తన భార్యనే అందరికి చాల వంట చేయమని చెప్పి, సీతను తనకు లక్ష్మికి అన్నం తన యింటి నుంచి తీసుక పొమ్మన్నాడు.

సుందరంకు భార్యవుందని తెలంగానే యేదో తెలుపనిబాధ సీత హృదయాన్ని కలవర పెడుతుంది. తానెందుకు సుందరంను ప్రేమించిందో అదిసాధ్యమో అసాధ్యమో తానిప్పటికి ఆలోచించలే. అతని త్యాగం, ధర్మబుద్ధిని చూసి అయితే యిక ఏవిధమైన సౌఖ్యము అతని వలన బడయవలయునని వాంఛ లేకపోతే తనకేమి కష్టముండదు. హృదయమునకు నచ్చిన అతని భావాలతో ఆశయాలతో, గుణాలతో తనకానందం కలుగజేసే ఒకనిని ప్రేమించి, వానితో సౌఖ్యాలు పొందుట సహజమే. అటువంటివాడు లభించకపోతే నిస్సహాయ స్థితియందున్న స్త్రీయెవరినో ఆశ్రయించక తప్పదు. తనకు నచ్చని యెవరినో ఆశ్రయించటం సీతవంటివారికిగాని అందరికీ కష్టముగా యుండదు. సామాజిక పద్ధతి పూర్వంనుంచి కర్మానుభవ రక్తంతో నిండి పారేవరాలూ వారికి తామూ పురుషులకు స్వార్థ రహితంగా చేసే సేవ, నిరాదరణకు ప్రతిఘటించుచూ అందిచ్చే ప్రేమ వీటి ఔన్నత్యం తెలియనీయవు.

సీత తాను అనుకొన్నది. ఆనందం చెందింది. ఇట్లా పరిణమిస్తుందని యెప్పుడూ అనుకోలేదు. సుందరం భార్య ఎంత ఆదరము, ప్రేమచూపింది, తనపై తానిట్టి ఆలోచనలో ఉన్నానని తెలిస్తే అబ్బా ఎంత కష్టముగావుంది ఆమాట అనుకోటానికి, సుందరము భార్యపై భక్తి, విధేయత ప్రత్యేకంగా యెట్లు చూపాలనో తనకు తెలియదు.

సుందరమునకు సీత హృదయము- జరిగే కల్లోలము - అణచుటకు ప్రయత్నించే ఆమె ఆత్మశక్తి- తెలియక పోలేదు. సీత తన మనోవాంఛ సుందరానికి తెలుస్తుందేమోనని తత్తర పడుతుంది. అంతకు ముందుసుందరం ప్రక్కన కూర్చొని ఎంతో సరదాగ మాట్లాడే సీత అతనిముందు నిలుచోడానికి గూడ భయపడుతుంది.

సుందరం సీతనుపిల్చాడు.

సీతా! ఆశ్చర్యపడకు లోకంవిషయము నీకు బొత్తిగా తెలియదు. నీకొఱకు, నీసౌఖ్యం కోసం యెంతైనా కష్టపడతాను. నీకు పెండ్లిచేసిందాకా నాకు విశ్రాంతియుండదు."

సీత యేమీ మాట్లాడలేకపోయింది. తానేమి మాట్లాడాలో తనకు తెలియదు. మాట్లాడితే తన దృఢవాంఛ అతనికి తెలుస్తుందేమోనని భయము.

"సీతా నాస్నేహితుడున్నాడు వాడిని రేపు పిలిపించుతాను. సర్వవిధాలా వాడు నీకు భర్తగా తగినవాడు. అతనికి భారతిమిల్లులో 80 రూ॥ జీతము. మిల్లు యూనియనుకు చదువుకొన్నాడు గనుక కార్యదర్శిగా వున్నాడు."

"మీదయ, తమరేమిచేసినా సమ్మతమే"

పిచ్చిసీతా! నిమనఃకల్లోలము నాకుతెలుసు. నాకు చెల్లెళ్లులేరు. ఆకొరతను పోగొట్టావు నువ్వు నీవంటి చెల్లెలువుంటే ఎంత ఆనందంగా బ్రతుకొచ్చో యిప్పుడూహించుకున్నాను. సీతా సోదరి వియోగంతో యెండిపోయిన హృదయంలో నీ దయవలన ప్రణయవాహినిని ప్రవహింపచేశావు! తేలిపొయ్యే కళ్లతో, తడబడే పెదవులమధ్య"

"అన్నయ్యా!"

రైతు ధ్వంకా.

మోగాలి మ్రోగాలి
మారైతు ధ్వంకా
అనుమానమే లేక
ఆలస్యమే లేక-మ్రోగాలి॥

మితవాదధోరణుల్
మంటగలియంగా
నెహ్రూమాటలనూడ
నెట్టివేయంగా మ్రోగాలి॥

బక్క రైతులబాధ
బాసిపోవంగా
రగ్గుసీండ్లెల్లరూ
రాలిపోవంగా
మ్రోగాలి మ్రోగాలి
మారైతు ధ్వంకా॥

***

ఎప్పటికైనా వేడి.

రౌద్రరూపమున
హాహాకారం
చేస్తూవుష్ణం
తికుగంగా।

లావూ సన్నం
మెట్టా పల్లం
సమమైసమరస
మేర్పడునూ॥

దినకరుకిరణా
హిమగిరినంతటి
వాహినుతానటు
మార్చిందీ।

వెచ్చటిగాడ్పే
భూమినిగాల్చీ
నదములనీరము
పీల్చిందీ॥

—కాళీశ్వరరావు చౌదరి.



ప్రభుత్వ రివిన్యూ విధానము

—బి. సూర్యనారాయణగారు బి.ఏ.

హిందూదేశమునందు రివిన్యూవిధానము అనేక విధములగు మూర్ఖులకులోనై కుదరక బ్రిటీషు పరిపాలనలోనుండ సరియైన మార్గమునబడకుండా యున్నది. పూర్వము హిందూరాజుల క్రింద భూమిమీదశిస్తు రైతు పండించుదానిలో అన్ని వ్యవసాయకర్చులు పోను మిగిలినదానిలో 1/6 వంతు వసూలుచేసికొనినట్లు చరిత్రకర్తలు తెలియు చున్నది. మహామ్మదీయుల దేశమును దోచుకొని పోవచ్చినవారి పరిపాలనలోనైతేనేమి సామ్రాజ్యములు స్థాపించి నిలకడగ రాజ్యమేలినవారి క్రింద నైతేనేమి నిఖరాదాయములో 1/5 వంతు తీసికొనుచుండినట్లు తెలియుచున్నది.

హిందూదేశము బ్రిటీషువారి వాస్తగతమైన శుస్థిరమగు బ్రిటీషురాజ్యము నెలకొల్పినతర్వాత రివిన్యూవిధాన మెట్లుండవలెనను సమస్య వారి నెదుర్కొనెను. దానిమీద ఏర్పడిన విచారణ కమిటీలును, రాష్ట్రప్రభుత్వములును భూమి మీదశిస్తు చాలకొద్దిగా ప్రభుత్వము తీసికొనవలె ననియు అట్టిది తీసికొన్నను రైతుకు కుటుంబ పోషణ జరుగుటకు తగినంత మిగులునట్లుండు అవకాశములుండవలెననియు, రైతు తాను స్వయ ముగా భూమిని సాగుచేసినను లేక యితరులకు సాగుకియిచ్చినను తాను చెల్లించవలసిన శిస్తు బోను తనకు కొంతశుస్థిరమగు మిగులాదాయ ముండవలెననియు అభిప్రాయముల తెలిబుచ్చిరి.

ఈ అభిప్రాయముల ఆధారముచేసుకొని ప్ర భుత్వమువారు రైతుకుభూమిలోపండిన పంటలో అన్నిఖర్చులపోయిన తర్వాత మిగిలినదానిలో సగమునకు మించని విధానశిస్తులు తీసుకొనుసిద్ధాం తముచేసిరి. కాని 80 సంవత్సరములు కొకసారి మరల శిస్తువిధానమును పరిశీలించి అదాయము వృద్ధియైన దానిప్రకారం హెచ్చించుకొను సదు పాయములనుకూడ చట్టములందు చేర్చుకొనిరి. అదికేవలము రైతుకు నష్టదాయకముగా పరిగ ణించెను.

ఎందువల్ల? ప్రభుత్వమువారు తానుఅనుసరిం చుసిద్ధాంతం ప్రకారము రైతుయొక్క నికరాదా యమును స్పష్టముగా తేల్చలేక పోవుటయేగాక మరల హెచ్చించుపద్ధతి రైతుకు నష్టదాయకము గాక మరేమగును.

1940 సం. జనవరినెలలో ప్రభుత్వంవారు శిస్తులనిర్ణయించుటలో అనుసరించవలసిన భాధ్యత లను బొందుపరచి యున్నారు. దానిలోరెండు ముఖ్యసూత్రములున్నవి.

1. శిస్తు భూమిమీద నిర్ణయము కావలెనే నేగాని భూమిమీదపండింపబడు వివిధపైర్ల ననుస రింపగూడదు. నీటిసదుపాయములు కలిగింపబడిన యడల నీటిశిస్తు తీసికొనవలెను.

2. ప్రభుత్వము భూమిమీదవచ్చు నికరా దాయములో కొంతభాగమునుమాత్రమే తీసికొన ట్లర్హతకలిగియున్నది.

నికరాదాయమును నిర్ణయించుటలో యీ క్రిందనుదహరించిన విషయములను లెక్కకు తీసి కొనవలసి యున్నది.

1. ధాన్యము సమీప కోస్తాకు చేర్చుటకై రైతు కగు ఖర్చు.

2. రైతుదగ్గర కొనుగోలు చేసుకొను వర్తకు నకు చెందు లాభము.

3. సరియైనఅదును చిక్కక సమగ్రఫలితములు రానియెడల అట్టి నష్టములు.

4. భూములలో వ్యవసాయమునకు పనికిరాక రైతుకుపచరించని కట్టలుకాలవలు మొదలైనవాటి వల్ల కలుగునష్టము.

5. కత్తనముల క్రయము.

6. వ్యవసాయ పశువుల క్రయం.

7. వ్యవసాయ పనిముట్లక్రయం.

8. సత్తువకగు వ్యయం.

9. భూమిమీద వ్యయమగుకూలి యితర ఖర్చులు.

దీనిలో రైతు కుటుంబము వారెల్లరు పనిచేసి యున్న అట్టి వారికి కూలి కట్టలేదు. ఉదయా స్తమానం పొలములో కష్టించు రైతు కుటుంబము వారియొక్క కష్టము లెక్కకు రానందున అట్టిలా భములంతా ప్రభుత్వమునకు చెందుచున్నది. దీని వల్ల రైతు చాల నష్టపడుచున్నాడు. ఎందువల్ల నంటే తన కుటుంబమునకు ప్రభుత్వము నికరాదా యంలో సగము పంచుకోగా సరియగు పోషణ జరుగు మొత్తము నిలుచుటలేదు. అందువల్ల వర్ష కూడే సంప్రాప్తించుచున్నది. అప్పులపాలై పోవు చున్నారు. ప్రతి సంవత్సరము యివ్విధమైన నష్ట ములగుచున్నవి. కాబట్టి అప్పులు తీర్చుటాలక అధోగతికిపాలై పోయివున్నారు. కావునసే ఇప్పు డు వ్యవసాయుల ఋణ నివారణ చట్టములు కా వలసి వచ్చినని. ప్రస్తుతం ఉపద్రవమగు ఋణ బాధ ప్రభుత్వం తగ్గించినను యిది స్థిరమగు సుఖ మును రైతుకు చేకూర్చజాలదు. అట్టి సుఖము కే వలాల నవిన శిస్తు విధానమే మారవలెను.

కనీసము ఇండియన్ రివిన్యూ విచారణకమిటీ వారి సిఫారసుల ఆచరణలో పెట్టవలసియున్నది. వారివిధానము కొంతవరకు రైతులకు మేలు చేకూర్చగలదని అందరును రూఢిగా అభిప్రాయ పడియున్నారు. మూర్తుళ్యాంకు కమిటీవారు కూడ దాని సిద్ధాంతములనే ముఖ్యముగ పాటించిరి.

ఆవిధానములోని ముఖ్యసూత్రము క్రింది విధముననున్నది.

1. శిస్తును నిర్ణయించుటకు సంవత్సరాదా యము ప్రధానముగా గైకొనవలెను. సంవత్సర ఆదాయమనగా మొత్తపుపంటలో అన్నివ్యవసా యములకు సంబంధమగు ఖర్చులుపోను మిగులు పట్టిదిగా యున్నది. దీనిలో రైతు అతనికుటుం

ఖము చేసినట్టి కష్టమునకు సమమగు విలువను తోఁపుచేయుటలేదు.

2. వైవిధముగా ఏర్పడిన నిఖరాదాయములో అనగా సంవత్సరాదాయములో చాల కొద్దిభాగమే ప్రభుత్వము శిస్తుగా తీసికొనవలెను. అది ఎట్టి సందర్భములలోనైనను 4 వ వంతుకు మించ కూడదు.

యీ కమిటీయొక్క విధానము ప్రస్తుతము ప్రభుత్వమవలంబించు విధానము కంటే బాగున్న దని చెప్పవచ్చును. రైతులకుకూడ కొంతవరకు మేలు చేకూర్పగలుగవచ్చును.

ఇప్పుడు మనరాష్ట్రములో జమీందారీ భూములు రైత్వారీ భూములు అని రెండురకము లున్నవి. జమీందారీ రైతులు దుర్భరమగు దారిద్ర్యము ననుభవించుచున్నారు. వారు చెల్లించు శిస్తులకు ఏమాత్రముగాని చట్టముగాని అన్నట్టు లేదు. జమీందారీలలో పుట్టుటకంటె ఒక అడవి మృగముగాపుట్టి అడవులలో స్వేచ్ఛగా తిరుగుట మేలని తోచెడివి. ప్రస్తుతము దేశమును మానిసత్వమునుండి యుద్ధరింప కంకణము కట్టుకొని రైతులందరిని సమానులుగ చూచి వారిని దారిద్ర్యమునుండి విముక్తులజేయ తలపెట్టి కాంగ్రెసు ప్రభుత్వమును సాగించుచున్నది. జమీందారీ విచారణ కమిటి వొకదానిని నియమించి విచారణసలిపి రైతుల నుద్ధరించ తలపెట్టియున్నారు. ఇట్టితరుణమునకే జమీందారీలలో నున్న ప్రస్తుత విధానము నంతయు రూపుమాపి ప్రభుత్వరైతు లనుభవించు సౌకర్యముల నొసంగుచు 1924 సం. ఇండియన్ రివిన్యూ విచారణ కమిటీవారి సూచనల ప్రకారమయిన కనీసము జమీందారీలలో శిస్తుల నేర్పరుప గోరెదను. ప్రభుత్వ రైతులకును త్వరలోనే ఒక చట్టరూపమున శిస్తువిధానమును అదేమాదిరి మార్చి రాష్ట్రచరిత్రమునందు కాంగ్రెసు మంత్రివర్గ మహోపకారముల సువర్ణాక్షరములలో లభింపబడునట్లు చేయ కోరెద.

రైతు ప్రబోధము.

గుడ్దేటి వీరసుబ్రమణ్యం.

సోదరా!

ఏటికీ పేరాస యేటికోరన్న
ఎవరు నీ గోడాలకించువారన్న-

దేవుడని దెయ్యమని దేవురించితిమి
పూజలని వ్రతములని పాక్కుపోయితిమి
ధర్మమని కర్మమని తప్పిపోయితిమి
యేమిలాభించెరా యింతకూ మనకు
ఏటికీ పేరాస యేటికోరన్న-

వర్షాలు ముంచినా వరపాలుమాడ్చినా
మారిదండెత్తినా మతియేమి మాడినా
పేదరైతులకెగా వెతలుదాపించు
ప్రకృతే మనగోడు పాటించదింక.
ఏటికీ పేరాస యేటికోరన్న-

ప్రొద్దస్తమానమ్ము బురదలో పొర్లాడి
కండలే కరగిపో కాయకష్టము జేసి
పండించు ఫలితాన్ని పంచుకొను స్వార్థులా
నీదున్యాయానికై నిలిచిపోరేవారు.
ఏటికీ పేరాస యేటికోరన్న-

పేదసాదలను తమ బానిసీలుగ జేసి
భోగవస్తువుల గాపాటించు ధనికులు
మనల పీడించి జీవించేటి పెద్దలు
మనకు ప్రతినిధులుగా మధ్య గూర్చున్నారు.
ఏటికీ పేరాస యేటికోరన్న-

మనము ఒకరైనచో మర్యాదదక్కదని
మనల మోసముజేయ మన పాలబడ్డారు
నిజము గుర్తించుమోరన్న యింక
నీవు జాగ్రత్త పడుమన్న——కర్షకా.
ఏటికీ పేరాస ఏటికోరన్న-

***

రుద్రాక్షిపిల్లులకు లోబడకుమన్న
లోబడిన నీకింత లోకమేమున్న
క్షుద్రవాంఛలనీకు జూపెంతురన్న
పాడి తప్పకునీవు బ్రతుకుచేటన్న.

జంగ్లీ చేష్టలు.

బక్కరైతులా
పేగులుపిండీ
డిన్నరులంటూ
దొరలకుకుడుపూ॥

రైతుబిడ్డలా
చెంబూపళ్లెం
వేలంపరచీ
వెలనులకిచ్చూ॥

బక్కరైతునో?
బడితపూజలూ
గిండీరేసులో
దండిగవదలూ॥

కర్షకాంగనా!
గాజులులాగీ
ఆఫీసర్లకు
ఆహ్వానంబులు॥

జమీన్‌దారుల
జంగ్లీచేష్టలు
స్పష్టంబైనా
చూడరునేతలు॥

—కాశీ విశ్వనాథచౌదరి

లక్ష్మీవారి పౌరాణిక చిత్రరాజములకు ఎదురు చూడుడు.

దక్షిణ ఇండియాయంతటను సుప్రసిద్ధ నటుడని ప్రఖ్యాతిజెందిన

స్థానం నరసింహారావుగారు పాల్గొనుచున్నారు.

తదితర నటీనటులు యేరికోరిన అమెచ్యూరు బృందము.

మిస్టర్ నాగేశ్వర అయ్యర్
" టి కే.యస్. మణి
" జియం. సుబ్బారావు
" గురుమూర్తి ఆచారి
" యస్. కృష్ణఅయ్యర్
" యి. షణ్ముగనాథన్
" ఎస్.ఆర్.కల్యాణసుందరం
" రామస్వామినాయుడు
" యం. అంకయ్య
" వి. జి. రామచంద్రన్
" సి.హెచ్.యల్. నరసింహ మూర్తి భాగవతార్
" యస్. గురుమూర్తి
" కే. వెంకోబరావు
" జే. జానకిరామయ్య

రాధాకృష్ణ

(తెనుగు)

-శ్యామసుందర్

(అరవము)

15-4-38 నుండి షూంటిగు

మాస్టరు వి.సి.ఎల్. క్రిష్ణ
" దండపాణి, శివజ్ఞానం
" నటరాజన్, జి. సుందరం
" ఆర్. సానందమూర్తి, రాజు

మిస్. సుబ్బలక్ష్మి
" కుప్పమ్మాళ్
" నాగభూషణం
" రుక్మిణీదేవి
" లక్ష్మీదేవి
" రామరత్నం
" కోకిల
" భానుమతి
" విజయామ్మాళ్
" లక్ష్మి
" రుక్మిణి
మరికొందరు.

డైరెక్టరు:—ఆనందప్రసాద్ కాపూరు (బొంబాయి)—అసిస్టెంటు డైరెక్టరు: టి. ఆర్. శేషన్—
మ్యూజికల్ డైరెక్టరు: హెచ్. ఆర్. పద్మనాభశాస్త్రి (బెంగుళూరు)

స్టూడియోలు:—హన్స్ పిక్చర్స్ స్టూడియోలు, కొల్హాపూరు; గ్రంథకర్తలు: వి. జోషువాకవి (తెలుగు)
హనుమంతరావు (అరవము)

వివరములకు:— డిస్ట్రిబ్యూటర్లు (1) మెసర్సు ఇంటర్ నేషనల్ ఇంపోర్టర్స్, టిన్నెవల్లి (2) మెసర్సు లక్ష్మీ సౌండు సర్వీస్, మేనేజింగు ఏజెంట్సు, వైరాయిల్ ఎజన్సీస్, టిన్నెవల్లి (తిరువాన్కూరు, కొచ్చిన్, మలబారుజిల్లాలకు).

పబ్లిసిటీకు: "ఫోటోప్లే" మద్రాసు.

హెడ్ ఆఫీసు:— లక్ష్మీ సినిటోన్ లిమిటెడ్,
146 బ్రాడ్వే, మద్రాసు.

హరిజన గేయం.

"ఏకుల మే కులమని"

రామానాయుడు.



"ఏకుల మేకులమని మమ్మడిగిన - ఏమనిజెప్పను లోకులకు?
లోకులకు పలగాకులకు - దుర్మార్గులకు ఈదుష్టులకు"

బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులకు - ప్రాణమువంటిది మా కులము
ధర్మమార్గమున దప్పక నడచుచు - ధన్యతనొందే దీ కులము ॥ఏ॥

కోటులురానీ కోటులుబోనీ - మాటనుదప్పను మాకులము
ఏటివెల్లువల కెన్నటికైనను చేటును - -జెందదు ఈకులము ॥ఏ॥

అందగ రానటువంటి ఫలంబుల - కల్లులుజూచదు మా కులము
పొందుగ దొరికిన కొంచెముతో - సుఖమొందును తృప్తిని మాకులము ॥ఏ॥

"ఛండాలుడు ఛీ పొండ"ని కసిరిన - అండబాయనిది మాకులము -మీ
రుండు పురంబుల జొరనీకుండిన - చండము కినియను మాకులము ॥ఏ॥

ఎండకు వానకు జంకక పైరుల - పండించేదే మాకులము -ఆ
పండినపంటల ప్రభుకర్పించి పాలును గోరని దీ కులము ॥ఏ॥

బ్రాహ్మణవీధుల రానీకుండిన - బాయదు తిట్టదుమాకులము -ఈ
పాపంబేమని తిరుగబడక తన - పాటింబోవును ఈకులము ॥ఏ॥

అష్టకష్టములు జేసియు తిండికి - కష్టపడేదే నాకులము -అ
దృష్టము ఈతీనాయ నటంచును - నష్టము నెంచదు నాకులము ॥ఏ॥

పరులమేలె తన మేలను ధర్మపు - పరువు నిలిపినది నాకులము
పరగనమ్మిన యజమానికి తన - ప్రాణమునిచ్చే దీకులము ॥ఏ॥

చిలుక చదువు

—రవీంద్రుడు.

అనువాదకుడు
—"పరాభి"

1

అనగా అనగా ఒక చిలుక. దానికి చాలా మూర్ఖం. క్రాస్యంగా పాటపాడేదేగాని, శాస్త్రాల చదివేదికాదు. సంతోషంతోగంతులు వేసేగాని వాల్మీకిమహర్షి దానికి లేలియదు.

రాజన్నాడు, "ఈలాంటి పక్షులతో పనేమి జరగదు. అదీగాక, పోనుపోనూ చాలనష్టము కూడ అడవిలోని పండ్లనంతా కొఱకొంటుముకేత బజారులోని పండ్లధర అధికమయింది" అంచుకని మంత్రినిపిల్చి అపక్షికిసక్రమ శిక్షణనిమ్మని ఆజ్ఞాపించినాడు

2

చిలుకకు చదువుచెప్పించేభారము రాజుగారి అల్లుళ్ళనొదపడింది. దిగ్దిగంతములనుండి పండితులు వచ్చిగుమిగూడినారు. అవార్నికలు ఆలోచనసల్పినారు. ఆమూలాగ్రము పరిశీలించి, చిలుకయొక్క మూర్ఖతకు అవిద్యకారణమన్నారు. ఇల్లువాకిలి లేక విశృంఖలంగా సంచరించుట, అవిద్యకు కారణమన్నారు. కనుక ప్రథమము చిలుకకు తగిన పంజరము చేయాలనివారంతా సిద్ధాంతీకరించారు

పండితులు ఉచితరీతిని సన్మానింప బడినారు. దండిగా దక్షిణలపడసి సంతోషించారు.

3

అపరంజి పంజరము చేయనారంభించాడు కంసాలి. అపూర్వమగు అపరంజి పంజరము, నిర్మింపబడినిది. దేశదేశాలనుండి ప్రజలుదానిని చూచి ఆశ్చర్యమగ్నులయినారు. "అదివిద్యయొక్క కైలాసశిఖర"మని అన్నాడుఒకడు. "విద్యలేకుండ చేయటకేమి! బంగారుబోను సిద్ధమయింది. ఏమాయదృష్టము, చిలుక!" అనిఅన్నాడు మరొకడు.

కంసాలికి మంచిబహుమతి దొరికింది. చాలా సంతోషించి ఇంటికిపోయాడు.

చిలుకకు చదువుచెప్పేనిమిత్తము పండితులు కూర్చున్నారు. సభ్యంపీఱుస్తూ, "పుస్తకాలు, అధికంగావుంటేసేగాని చదువుసాగ"దన్నారు.

రాజుగారిఅల్లుళ్ళు, బందబందల వ్రాతగాళ్లను పిలిపించిరి. వారంతావచ్చి పుస్తకములు ప్రతులు వ్రాసి, గ్రంథసముదాయమును పర్వతపరిమాణము చేసిరిచేరు.

"అహహా! బాగు, బాగు! ఇంతకన్నావిద్య ఇంకేమికావాలికి" అనిఅన్నారు చూచినవారంతా వ్రాతగాళ్లగుమికి నుంచిసారితోవకము చిక్కించి. ధనవంతులయి పోయినారుకూడ. అపరంజి పంజరము చాలా వెలగలదగుటచేత, దాన్ని కన్నుమూయక కనిపెట్టిరక్షించేవారు రాజుగారి అల్లుళ్లు. ఏనుదినము జరుగుచుండినది మరమత్తు బంగారు పంజరాన్ని; శుభ్రంచేసేవారి. మెఱుగు పెట్టేవారి, మహాఘటనకాంచి అదిఅత్యున్నత మని, అపూర్వమనిఅనినారు సకలురు.

పంజరముయొక్క పనులకుగాను అనేకమంది అవసరమయింది. మరిపీరినంతా పయిన కనిపెట్టి యుండుటకు ఇంకాఅనేకమంది అవసరమయింది. వారంతా సెలసెల లావుజీతాల పుచ్చుకొని తరుజేబీల నింపుకొనినారు.

వారు మరివారిమామలు, మేనమామలు, అన్నలు, తమ్ములు, అన్నదమ్ములు, అప్పలు, చెల్లెల్లు, అప్పచెల్లెళ్లు, ఇంకాబంధువర్గమంతా విద్యాలయ సన్నిధానమున నివాసంచేసుకొనినారు.

4

లోకంలో రంధ్రాన్వేషిచయములకు లోటు లేదు. వారనేకమంది "అత్యున్నతమగు అపరంజి పంజరము చాలా చక్కగావుంది కాని, చిలుక చిక్కిపోతూవుంది" అని అనినాడు ఒక రంధ్రాన్వేషి. సమాచారము రాజకర్ణాలపడింది. తన అల్లుళ్ళను పిలిపించి "ఈసమాచారము విన్నావే ఇతండి?" అని ప్రశ్నించాడు "మహారాజా! నిజం తెలుసుకొనవలయునన్న మీరు కంసాలను, పండితులను, వ్రాతగాళ్లను పిలిపించి యడగండి. మరమ్మతుచేసేవారిని పిలిపించి యడగండి. కడుపుకూటికి లేనందువల్ల కథల కల్పిస్తున్నారు రంధ్రాన్వేషులు. వారిమాటల పాటింపకండి" అని వచించారు రాజుగారిఅల్లుళ్ళు. జవాబుని రాజు సంతోషించి అల్లుళ్ళకంశాలకు సువర్ణహారాల చుట్టినాడు.

5

విద్యాశిక్షణ భయంకరరాజస్సుతో సాగుచుంది. స్వయంగా దీన్నిచూడాలని రాజునకు ఇచ్ఛపొడమింది. స్వయంగా దీన్ని పరీక్షించటానికోసం, అమాత్యబంధుగణయుక్తుండై రాజు సపరివారముగ బయల్దేరినాడు. విద్యాలయమునకు వచ్చినాడు.

రాజురాగానే ద్వారముకడ శంఖ, ఘంట, ఢక్క, ధోల్, తూరీ, భేరీ మృదంగము, మర్దలము ఇవన్నీమ్రోగినవి. కరతాళధ్వనులు చెలరేగినవి. పండితులు గొంతుసవరించి, పిలకసవరించి మంత్రాల పఠింపసాగినారు. మేస్త్రీలు కంసాలులు వ్రాతగాళ్ళు వారికి సంబంధించినవారంతా సాధునాథము చేశారు.

"మహారాజా! ఇదంతా చూచారా?" అన్నారు అల్లుళ్ళు.

"ఆశ్చర్యము! శబ్దమాత్రమ్ము వకాదు" అన్నాడు మహారాజు.

"శబ్దము మాత్రమేకాదు. దానిలోని అర్థము కూడా తక్కువకా"దన్నారు అల్లుళ్ళు.

రాజు సంతోషించి, వెలికివచ్చి తనయేనుగు నెక్కిపోయినాడు. అదేసమయమున సమీప మునగల పాదలోన దాగుకొనియుండిన రంధ్రాన్వేషి "మహారాజా! పక్షినిచూచారా ఏమి?" అటూ లేచాడు

రాజు ఉలిక్కిపడి "ఇసీ! మరచిపోయాను, చిలుకను చూడలేదే" అని అన్నాడు. తిరిగివచ్చి పక్షికి ఏలాశిక్షణఇస్తున్నారో చూడనిచ్చగలదని పండితోత్తములతో నన్నాడు.

చూచాడు. చూచి అమిత సంతోషించాడు. అవిద్యావిధానము కక్షీకరించి అంత బ్రహ్మాండ

మూగావుంది, చిలుకనుచూడడానికే వీలులేకుంది. చిలుకను చూడకున్నాకూడ విద్యావిధానము సరిగ్గానే నడవగలదని తోస్తుంది. ఈ మహాఘటన యందు పీమాత్రము గొంకులేదనుకొన్నాడు రాజు.

పంజరంలో దానాగాని, నీళ్లుగాని లేదు. పుస్తకములుమాత్రము రాశిపడియుండినవి. చిలుక యొక్క ముక్కు లోనికి సంపులేకుండా పుస్తక పత్రములు, గ్రుచ్చబడియుండినవి. పక్షి ఇంక పాట పాడలేదు. చీకాకు చేయటానికయిన గొంతునందు సందులేదు. చూస్తే శరీరమంతా పులకీకృతమగుచుంది.

"రాత్రిపూట వెలికివచ్చి యేమునగనెక్కే సమయాన, చెవినులికొట్టు వానితో, "ఇక మీ దకథల కల్పించుమో రంథార్తిస్వీకి తగుపరిహారము నివ్వ" మనెను.

6

దినదినానికి చిలుక మర్యాదస్తునిలాగ సగం చస్తూ మారిపస్తూంది. ఇది చాలా అశాజనకమని అనుకొన్నారు పండితోద్దండులంతా. కాని స్వభావదోషమును, పరిపాత ఉపకారాంతుల దిక్కుచూచి, చిలుక ఎరకల టపటపకొట్టేది. ఇవ్వకాదు; ఒకనాడు అది బంగారు కమ్మిలొరక యత్నించినది. "ఏమి తులిపితనమిది"? అన్నాడు కొత్వాలు.

అంత నుత్తి, నిప్పు, కొలిమితిత్తులను తీసుకొని హాజరయినాడు కమ్మరి. ఎంత దనుడను! లోహశృంఖలములు తయారయినవి. చిలుక యొక్క ఎరకల కట్టివేశారు. రాజుగారి అల్లుళ్ళు ముఖమును చిట్లించి, మూతివిరిచి, 'ఈ రాజ్యంలో చిలుకలకు బుద్ధిలేకుండేదేగాక, కృతజ్ఞత కూడా లేదు'. అని అన్నారు.

అంత పండితులు ఒకచేతిన కలంపట్టుకొని, ఇంకొచేతిలో చేయిపట్టుకొని మహా తదంగం దేశారు. దీన్నే విద్యాశిక్షణ అంటారు సకలులు.

కమ్మరివానికి డబ్బు చాలాచిక్కింది వాని పెళ్ళాము ఒళ్ళంతా బంగారుగలు. మరి కొత్వాలయొక్క నడవడికను మెచ్చి రాజు వానికి గొప్ప బిరుదునిచ్చాడు.

7

చిలుక చచ్చింది. అది చచ్చినట్లుకూడా గమనించినవారు ఎవరులేరు. విద్యాశిక్షణ అఖండంగా జరుగుతుంది. మర్లా, "చిలుక చచ్చింది" అనే వార్త వ్యాపింపచేశాడు రంథార్తిస్వీకి. తన అల్లుళ్ళను పిలిపించి, "ఈలావార్త వింటున్నారా? ఇదేంది?" అని ప్రశ్నించాడు.

"పక్షికి శిక్షణ పూర్తిఅయింది" అన్నారు రాజుగారి అల్లుళ్ళు.

"అదింకా ఎగురుతుందా?" అని అడిగినాడు రాజు.

"రామ! రామ!" అన్నారు రాజుగారి అల్లుళ్ళు.

"అదింక పాటపాడుతుందా?"

"అవా"

"ఇంకా ఎరకల టపటప కొట్టుందా?"

"అలా సాహసింపలేదు."

"ఒకసారి చిలుకను తీసుకొనిరండి, చూస్తాను" అన్నాడు రాజు.

పక్షి వచ్చింది. కూడా కొత్వాలువచ్చినాడు, అయ్యవార్లు వచ్చినారు, అఖిలులువచ్చినారు. చిలుకను వేగిలితో పొడిచినాడు రాజు. అది ఆ అనలేదు, ఊ అనలేదు. దానికడుపులోని మటుకు గర్వింధపరితులయొక్క తుమ్మపత్రి ములు, కిసకస గజగజ చేయసాగినవి.

లెప్పర్ కూర్చర్ (రిజిష్టర్డు)

సర్వమేహామచ్చలు, 18 రకములు తుప్పలు, బొల్లి, బోద, గజేరియా, సవామేహము, గర్భాశయ దోషములు యెంతకాలమునుండి కీర్తించినను గ్యారంటీచికిత్స. 25 సంవత్సరముల అనుభవము. కేట్లాగు ఉచితము.

లక్ష్మీ అండ్‌కో (రిజిష్టర్డు)

వాల్తేరు - ఆర్. యస్. పోస్టు.

(శాఖలు:-తపాలుపెట్టె నె 187, మద్రాసు గాంధీనగరం, బెజవాడ మరియు, కటకం)

ది ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
మద్రాసు.

శాఖలు— మధుర, నెల్లూరు.

నెల్లూరు బ్రాంచి : అత్తితోట అగ్రహారం.

పనిచేయుకాలము : ఉ॥ 9 గం. మొదలు 12 గం. వరకు, మధ్యాహ్నం 1 గం. మొదలు 4 గం. వరకు, శనివారం ఉ॥ 9 మొదలు 1 గం. వరకు.

వడ్డీరేటు :

- కరెంటు అకౌంటు 2% — సేవింగ్సుబ్యాంక్ అకౌంటు 3%
- ప్రావిడెంటు డిపాజిట్లపై 5 % - (సం॥ తీర్పు)
- ఫిక్సెడు డిపాజిట్లపై 6 నెలలకు 4%, 12 నెలలకు 4½%, 24 నెలలకు 5% 6 నెలల కొకసారి వడ్డీ యివ్వబడును.
- బ్యాంకు వ్యవహారములన్నియు జరుపబడును. బంగారునగలు, గవర్నమెంటు పేపరు మొదలగువాటి కుదువపై అప్పులివ్వబడును.
- నెలసరికి రు 80, 40, 20, 10 లు చందాలు గల రు 2000, 1000, 500, 250 మొత్తము చిట్టీపాటు జరుపబడును.

వివరములకు :: ఏజంటు నెల్లూరు.

కలియుగార్జునుఁడు.

బ్ర॥ శ్రీ॥ దుర్భా నుబ్రహ్మణ్య శర్మగారు.

పటుకార్ముకము చేతఁబట్టి 'ఇదం క్షాత్త్రి' మన్న పాటుని ప్రభా వాతిశయము,
నప్తసాలములఁ బెల్చిన నొక్కకోలఁగూల్చిన క్షత్త్రిసుతుని విచిత్ర శక్తి,
భువిని దృష్టి ఘటించి, దివిని లక్ష్యమునేయు దివ్యప్రభవుని శరవ్య శుద్ధి,
కుటిలంపు టూజ్జ గంగుటమూడ్చి యిడి ధన్యుఁడైన బోయని శరాభ్యాస పటిమ,

కాలగర్భాన లీనములౌగాక మున్న
అనృతము లటంచు శూన్యాత్మ్ల లనకమున్న
భారతోర్వికిఁ బ్రత్యక్ష పటిచితౌర!
ప్రగుణ గణనీయ! శ్రీయప్పరాయ ధన్వి!

తలఁగినశౌర్య మాటినప్రతాపము డిందినపెంపునై మహో
జ్వలిత పురాణ వీరచరితంబులె కల్లలుగాఁదలంచు నీ
కలుషపు నీరసంపుఁ గలికాలమునఁ భరతోర్వియందు నీ
వలె నొకఁడేని చొప్పడుఁబె భాగ్యము మాకు ధనుర్ధరాగ్రణీ!

తప్పి చనకుండ లక్ష్యభేదన మొనర్పఁ
జాలు కృతహస్తు లిప్పుడే జగతిఁగలరు;
పజ్జ్ఞకంఠ కంఠచ్ఛిదా ప్రవణుఁడైన
రాఘవుఁడొకండు; మా అప్పరాయఁ డొకఁడు.

చాటువు

కాఫు కినాతు పావడ చొకాటపు మేల్కుథినీ జరీఫసల్
చూపెడు కావిదామెనయు, చొక్కపు గుల్భరగా హారంగు న
క్షీణని చిల్కపట్టు రవికెల్ మణికీలిత ఫర్మహారముల్
బాపురె! చాల్చిరా నిను శుభంబుగ గాంచు టదెట్లొ ప్రేయసీ॥

—శ్వరకవి రామకృష్ణయ్య.

1932 నుండి ప్రసిద్ధిజెందిస


డాక్టరు. యం. కె. కోరాగారి దంత చికిత్సశాల,

ట్రంకురోడ్డు, నెల్లూరు.



దంతములకును, వాటిచిగుళ్లకును సంబంధించిన వ్యాధులు శాస్త్రోక్తముగా బాగుచేయబడును.

చెడినదంతములు గట్టిగా ఉండినప్పటికిని ఏమాత్రము బాధ కలుగనీయక తీయబడును.



ఆరోగ్యము, సౌందర్యము పొందుటకు మీదంతములను డాక్టరు కోరాగారిచే పరీక్ష చేయించుకొనుడు

"ఆంధ్రాశోకా" వక్కపొడి.




క॥ వక్కలు, అడకొత్తు, నవే
నొక్కియు తాంబూల మేయ నోపును లేదా?
మక్కువ "ఆంధ్రాశోక" పు
వక్కపొడినె విధిగ వాడవలయును సుమతీ॥

కె. కె. కంపెనీ,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

అతిథి నెల్లూరు ట్రంకురోడ్డులో నిల్చొని—

"ఎక్కడయ్యా! ఆ
కోమలవిలాస్?"

"అదుగో
ఆమహోన్నత సౌధరాజం
నల్లపరెడ్డివారి మందిరం
—దానిలో



"రండీ!
మీరు—
మీ మిత్రులు—
మీ బంధువులు—
ఒక్కమాటు మా ఆతిథ్యం స్వీకరించి మమ్మ్ధన్యుల జేయండి!"

—నారాయణ నాయర్
ప్రొప్రైటరు కోమల విలాస్

"అబ్బా! ఎన్నాళ్లకు!!
షడ్రసోపేతమైన భోజనం—
అమృతోపమానమైన ఫలహారం దొరికింది ఈ నెల్లూరులో.
ధన్యోస్మి!!!"

—అతిథి.

"భోక్తలంతా
ఈమాదిరే
అంటున్నారు"

—ఒక ప్రేక్షకుడు.

"కార్మిక కర్షక శక్తి సముద్రం"

నారపరెడ్డి రామిరెడ్డి.

మతము పేరితో- మాయలు జేసే
బక్క-బడుగులా- రెక్కలకష్టం
ఫలితంబంతా- దోపిడిజేసే
భోగలాలసత- ప్రాభ్దులుబుచ్చే
ధనికుల్లారా! దనుజుల్లారా!
కార్మిక కర్షక- శక్తిసముద్రం
ఘూర్ణిలు చున్నది- చూడండోయ్
మాయనాటకముల- మానండోయ్.

కూటికి గుడ్డకు- కూడానవసి
దేవుడయంటూ- దిక్కులుజూస్తూ
యేడ్చేకండ్లా- కురిసేరక్తం
దోస్సిళ్ళాది- ప్రాణమదించిన
ధనికుల్లారా! దనుజుల్లారా!
కార్మికకర్షక- శక్తిసముద్రం
ఘూర్ణిలుచున్నది- చూడండోయ్
మాయనాటకముల-మానండోయ్.

పూర్వకర్మముల- కబుర్లుచెప్పుచు
దేవునిపేరా- దెయ్యముపేరా
గుళ్లనుగట్టీ- చాళ్లనునాటీ
మీరలుజేసే- ఘోరకృత్యములు
కుంగుచేళ్లతో - కూలిపోవునిక
ధనికుల్లారా! దనుజుల్లారా!
కార్మిక కర్షక- శక్తిసముద్రం
ఘూర్ణిలుచున్నది- చూడండోయ్.

మాయనాటకముల-మానండోయ్.

బడుగుమనుజులా- బక్కచేగులా
ఆకలిమంటల- అగ్నికీలలకు
సోమరిపోతులు- భోగలాలసులు
మిడుతలరీతిని- మాడేరోజులు
తప్పవు తప్పవు- దగ్గిరెయున్నవి.
ధనికుల్లారా! దనుజుల్లారా!
కార్మిక కర్షక- శక్తిసముద్రం
ఘూర్ణిలుచున్నది- చూడండోయ్
మాయనాటకముల-మానండోయ్.

మీరు సృజించిన- చచ్చుసంఘమూ
దొంగలసంఘం- దోపిడిసంఘం
కుంగుచేళ్లతో- కూలిపోవునిక
సమానవాదుల- సత్యసంఘమూ
రైతూ కూలీ- నవీనరాజ్యం
నవశక్తులతో- స్థాపనజరిగే
మంచిదినంబదె- కాలపుదెరలో
విశ్వదీప్తమగు- చాయలరాగిలె
కార్మిక కర్షక- శక్తిసముద్రం
ఘూర్ణిలుచున్నది- చూడండోయ్
ధనికుల్లారా! దనుజుల్లారా!
మాయనాటకముల-మానండోయ్.

స్వాగతము!

గొట్టిపాటి సుబ్బరాయచౌదరి.

1. బహుధాన్యాబ్దమ! స్వాగతంబు విజయ
ప్రారంభమౌనాడహో
బహు సంఖ్యాకులనంత కష్టవిభవు
ల్లోపాలపాదతులే,
మహారాజుంబలె రాజ్యమేలగలిగే
మాంగళ్య పుంభూతికిక

2. భవా! నీదగుపేరువిన్నమదిలో
బరోర్వీదులై మోదముల్
పహిలిమ్మనులవోలె గంతులిమచు
ప్రాదుర్భవానందపుం
లహరిన్, యీతలుగొట్టుచుండె విధ
వోల్లాసంబు లుద్విగ్నమై
నహివికంటెను వంచివాడు హలిక
స్నగ్నోజ్వలుం డేయగన్,

8. కనుక మముజూచిపోయిన ఘనులయట్లె
శీతిబీరపదంబటు నీచమైన
ఫక్కిజనకుము, పార్థక బరచుకొమ్ము
పేరు, నధికాధికులకు నోరూర, ధీర!

4. "ప్రభవ"వాటను ధనికులు ప్రాభవంబు
నంది భోగోపరతుల వానందములను
జేలి సోలిరి మముబోటి శేలదున్న
హాలికులకెల్ల యిక్కటు లలముకొనియె

5. "విభవ" ధనికుంబోయిన పెరిపెరి
త్రోవలెన్ననిజెప్పను, తోయధులను,
నింగిని, విహారలీలలం చెంగలించె
స్వైతు లాకటిచిచ్చుచే రగిలిపాగల

6. "శుక్ల" బూర్జువపక్షపు శుక్రదశయె
కలిగిపోయెను వారల జేమభావ.
లీలలందున గరళగుణాలపెలం
కంటకంబయి, కార్మిక కర్షకులకు

7. అల "ప్రమోదూత" వాయుకోడన్నివిధుల
బలాప్రమోదము బూర్జువాళి కొసంగె
రైతుకార్మికమోదము స్థాతిపెట్టి
అష్టకష్టములన్నిటి నంటగట్టి

8. ఇక "ప్రజోత్పత్తి వత్సరమెల్ల విధుల"
సార్థకావ్యాయపేదల పాదలందు
అందుచే వున్నకొంతయే నందుబాటు
లేకవడిగయ్య తిండికిలేని పాట్లు.

9 "ఆంగిరస" వాటిమాటకు ఘాంగివచ్చి
యేడ్పురైతులకీ యేట నెన్ని బాధ
లనుభవించితిమో! యనియన్యులెల్లు
పారలుగప్పిన దృష్టితో నెరుగరులరు.

10. శ్రీముఖంబబ్బ! బూర్జువా శ్రీముఖాల
కడ్డులేనట్టి పద్ధతినాదరించె
శ్రీముఖంబుగ వారిసృష్టులెల్ల
పేదసాదల కష్టపుంభోదియయ్యె.

11. "భావ" వాటికి ధనికులభావములకు
దారితెన్నును, స్పష్టమౌ తీరుగాను,
మేరసారలతోగూడ నేరుపడియే,
కారుకటికతయవ్వారి జేరుకొనియె.

12. "యువ" ప్రచండాత్మశక్తిని సవనతంత్ర
దుష్టధాత్మక కర్మలదోహదమున
కెంతయోపాటుపడియెను, శాంతిదాంతి
భూరుహాలకుచా కేరుపుర్వబోలె.

18. "ధాత" మాటకు గుండెలుతద్దరిలును
అబ్బ! అఘోరమనుకొంటె సెబ్బరయ్య!
కటికలోకపు చెయదమగనులగట్టి
హాలిక కూలీలకఠతయు నర్థమయ్యె!

14 ఈశ్వరుడు బిచ్చగాడయ్యె నింత్రకితమె
దనదుబుద్ధి ప్రహించియు తనకుబుద్ధి
లేనికతమున మనపత్నిమానకుండ
వున్నవాళ్లకె పనిజేసె నిన్నదనుక

15. ధాన్యమెంతైన ఫలమేమి ధరలులేని
రోజులందని వెక్కిరి రోజుచుంద్రు
గాని కులబద్ధరోగుల గానివార
లెవ్వరుంగూడ సైహాట కిచ్చపడరు.

16. అయ్యోనింకొకమనవి వుందయ్యమూడి
యెంతబాడియు లాభమావంతలేదు
రైతుకప్పులవారలే చేత,కాల,
దన్ని, దోపిడిగావింత్రు ధర్మవిధుల.

17. ధర్మమునుగూర్చి విజ్ఞప్తి! ధాన్యబహుళ
శామకా యివ్వనోయన్న నాయకావ
తంసులెది సమర్థింత్రు తక్కినట్టి
లోపులెల్లరు దానికి పోకరింత్రు.

18. అగుటరైతుల కెంతయే నకర్షంబు
జరుగుచున్నది యిపుడట్లు జరుగకుండ
బోర్విచుప్పుడు కణికొకపోగుకరణి
నిన్నుబూజించు కృషికాళియెన్నో విధుల.

19. నీకుతరువాత వచ్చెడు రాకుమారు
రైతుకు పరిమోది సామ్రాజ్య రాజ్యములకు
భీకరంపు పరిమాదపాకారములను,
చేష్టలను, జూపునట్లుగా జెప్పిపొమ్ము.

20. లేనియెడనిన్నుసు బైవిధానమునను
శత్రవర్గపు "లిష్టు"లో జేర్చిన
స్వీయపరితిథను జూపించిధీయుతముగ
రాజ్యమార్జించుకొందుము పూజ్యమగను.

మిగుల
మేలైన మిసిక
ఇంగువ.
G.S.R.
రిజిస్టర్డ్.
జి. సుబ్బరాయుడు & బ్రదర్.
స్టోహవుస్‌పేట,
నెల్లూరు.

ప్రపంచయుద్ధం ఎప్పుడు?

—న్యాయవాది వెంకటేశ్వరరావుగారు.

ప్రస్తుతం అనేకులు ఈప్రశ్న వేస్తున్నారు. నిజం చెప్పాలంటే ఈప్రశ్న దాన్ని వేస్తున్న వారి అజ్ఞానాన్ని తెలుపుతుంది.

ఎంచేతనంటే, ప్రపంచయుద్ధం ముందెప్పుడో రావడంకాదు. ఇప్పుడు జరుగుతూనేవున్నది.

ముసోలిని అబిసీనియా ఆక్రమణను నులిపివెయ్యడం, హిట్లర్ ఆస్ట్రియాను కబళించడం, జర్మనీ, ఇటాలియన్ సైన్యాలు స్పెయిన్‌పై దండెత్తివెళ్లడం, జపాను చైనాలో భీషణరక్తపాతాన్ని చెయ్యడం- ఇది ప్రపంచయుద్ధం కాకపోతే, మరి అమాటకు అర్థమేమిటో మనకు తెలియదనే చెప్పాలి.

* * *

ఇప్పుడు సాగుతున్న ఈ ప్రపంచయుద్ధానికి మూడురాజ్యాలు కారణం.

వాటిలో మొదటిది ఇటలీ; రెండోది జర్మనీ; మూడోది జపాను.

ఈమూడూకూడా ఫాసిస్టురాజ్యాలు; మూడు కూడా తమ సామ్రాజ్యతృష్ణా పరితృప్తికోసం విపరీతమైన సైనికశక్తిని సమకూర్చుకున్నాయి.

ఇంతవరకు ఇవి మూడూ ఇతర పెద్దరాజ్యాలకు ప్రత్యక్షంగా నష్టం వాటిల్లు పద్ధతిమీద యుద్ధాన్ని సాగించాయి; సాగిస్తున్నాయి.

కాని, ఇకముందు- త్వరలోనేకూడా- ఇవి తక్కిన పెద్దరాజ్యాలతో బహిరంగంగా సంఘర్షించక తప్పదు.

ఎంచేతనంటే, సామ్రాజ్యతృష్ణకు పరితృప్తి అనేది లేదు. తీర్చినకొద్దీ ఆదాహం పెరుగుతుందిగాని, తరగదు!

ఈ సత్యాన్ని నిరూపించడానికి నిదర్శనాలు కావాలంటారా? అయితే, వినండి.

అబిసీనియాను ఆక్రమించుకోవడంలో ఇటలీ సంతృప్తిపడిందా? లేదు.

అబిసీనియా ఆక్రమణ పూర్తి అయిందో, లేదో తన దురాశాపూరిత దృష్టిని స్పెయిన్ వైపుకు మరల్చింది.

ఇలాగే జర్మనీ కూడా!

ఆస్ట్రియాను కబళించుటకు తడవు- చెకొస్లోవాకియాను మింగివెయ్యడం ఎలాగా అనే యోచనకు పూనుకుంది.

ఇక జపానుసంగతి ఇంతే!

ముందు అది కొరియాను జయించింది. తర్వాత మంచూరియాను, ఆ తర్వాత ఉత్తరచీనా. ఇక ఇప్పుడు చీనా అంతటిని స్వాధీనపరచుకోవాలనే ఆశ. ఆ మీదట ఆసియా, అటుపైన ప్రపంచం.

* * *

సామ్రాజ్యతృష్ణకు పరితృప్తిఅనేది లేదు. గనుక-

ఇప్పుడు ప్రపంచవిస్తృత సామ్రాజ్యాలను కలిగివున్న బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా ముఖ్యమైన రాజ్యాలకు-

కొత్తగా సామ్రాజ్యాలను సంస్థాపించుకోవాలని అనుకుంటున్న ఇటలీ, జర్మనీ, జపాను రాజ్యాలకు-

త్వరలోనే బహిరంగ సంఘర్షణ తప్పదు.

అప్పుడు—

ప్రస్తుతం స్పెయిన్, చీనా యుద్ధరంగాలలో జరుగుతున్న ప్రపంచసంగ్రామం ఇతరరంగాలకు కూడా పాకుతుంది.

అంచేతనే నేడు స్పెయిన్ చీనాలలో జరుగుతున్న చిన్నయుద్ధాలు, రానున్న మహాయుద్ధానికి "డ్రెస్ రిహార్సల్" అని కొందరు అంటున్నారు.

* * *

తమసామ్రాజ్యతృష్ణపరితృప్తికోసం ఇటలీ, జర్మనీ, జపానురాజ్యాలు, ఇతరరాజ్యాలమీద దండెత్తిపోవడమూ, అక్కడి నిస్సహాయ ప్రజాసమూహాయాన్ని ఘోరంగా చిత్రహింసచెయ్యడమూ, తను నిరంకుశాకారాన్ని పాదుకొలపడమూ. ఇవి అధర్మకృత్యాలు.

"మీరు అధర్మం చేస్తున్నారు!" అని చెప్పడానికి బ్రిటన్‌కుగాని, ఫ్రాన్సుకుగాని, అమెరికాకుగాని, అధికారం లేదుగా!

పైనచెప్పిన ఈమూడు పెద్దరాజ్యాలకూ స్వయంగా సామ్రాజ్యాలు వున్నాయి.

ఈ సామ్రాజ్య నిర్మాణంలో ఇవి ప్రస్తుతం ఫాసిస్టురాజ్యాలు చేస్తున్నవాటికంటే ఘోరమైన రక్తపాతాన్ని చేశాయి.

ఇంతేకాదు రక్తపాతంద్వారా సంపాదించుకున్న తమ సామ్రాజ్యసంరక్షణ ప్రయత్నంలో ఇవి నేడుకూడా హింసాపద్ధతులనే అవలంబిస్తున్నాయి.

ఇట్టిస్థితిలో ధర్మాధర్మాలను గురించి ప్రసంగించడానికే వీటికి వాక్కులేదు.

పోతే ఇవి చేయదగినపని చేయవలసినపని- సైనికశక్తి అంతకంటె అధికమైన సైనికశక్తితోనూ, రక్తపాతాన్ని అంతకంటే ఘోరమైన రక్తపాతంతోనూ ప్రతిఘటించడమే!

అందుకే ఇప్పుడివి త్వరితగతిని ఆయత్తపడుచున్నవి.

బ్రిటన్, ఫ్రాన్సు అమెరికాలు కోటానుకోట్ల ధనాన్ని వెచ్చించి శీఘ్రగతిని నిర్వహిస్తున్న ఆయుధనిర్మాణకార్యక్రమ రహస్యం ఇదే!

* * *

నేటి ప్రపంచపరిస్థితుల్ని సమగ్రదృష్టితో పరిశీలిస్తే స్పష్టపడే ఒక్క-ప్రధానవిషయం ఏమంటే-

ప్రస్తుతం చీనా స్పెయిన్ దేశాలలోమాత్రమే చెలరేగుతున్న యుద్ధానికి త్వరలో సర్వప్రపంచం యుద్ధరంగం అవుతుంది. ఈయుద్ధంలోకి బ్రిటన్ కూడా- అది కోరినా, కోరకపోయినా- దిగకతప్పదు.

అప్పుడు బ్రిటిష్ జాతీయసత్వంలోవున్న మన కర్తవ్యం ఏమంటే-

దీని కొరవ 26 వేజీ 3 వ కాలంలో చూడుడు.

గాంధీజీ తర్వాత?

బి. టి. నరసింహాచార్య.

గాంధీజీతర్వాత, మనదేశానికి నాయకత్వం వహించి, వడిదుడుకులు లేకుండా జాగ్రత్తగా నడిపించే శక్తిగల నాయకుడెవరు? అనేది బాగా విచారించవలసిన విషయం.

అసలు మనదేశంలో పరస్పరవిరుద్ధంగా సంచరించే జాతులు, కులాలు చాలావున్నాయి. అంతే గాకుండా రాజకీయంగాకూడ ప్రతికూలపక్షాలున్నాయి. వీటినన్నిటిని గాంధిమహాత్ముడిలాగ అణిచిపెట్టి మనదేశపు రాజకీయపాశములను గట్టిగా పట్టుకొనే సరియైనసమర్థులు గాంధీజీ తర్వాత నెవరో మనం ముఖ్యంగా గమనించవలసిన విషయం. గాంధీజీవంటి రాజకీయానుభవం, చాతుర్యంగల సమర్థులైన నాయకులెవరైనా వున్నారా? లేనేలేరా? అలాంటివారు లేకపోతే మనదేశంగతి యేమిటి?

ఒకవేళ అలాటి నాయకత్వంకోసరం, ఒకరితోనొకరు పోరాడుకొని, ఆఖరికి ఛిన్నాభిన్నాలయిపోయి, దేశాన్ని అధోగతిలోనికి, అల్లకల్లోలంలోకి తోసివేస్తారా?

ఈ విషయములు బహుజాగ్రత్తగాను, శ్రద్ధగాను, నిష్పాక్షికంగా పరిశీలింపదగిన విషయాలు.

మన దేశీయ తారాగణము.

మనదేశంలో సమర్థులైన కొంతమంది ప్రముఖ తారాగణము నేడు భారత రాజకీయాకాశమున మిలమిల మెరిసిపోతున్నారు. ఎవరయ్యా అంటే పండిత్ జవహర్లాల్ నెహ్రూ, రాజాజీ, సర్దార్ వల్లభాయిపటేల్, రాజేంద్రప్రసాద్ - వీరుగాక వీరికి కొంతదూరంలో ఎమ్. ఎన్. రాయిగారు కూడా వున్నారు.

వీళ్లందరు గొప్పవాళ్లే, వీరందరు రాజకీయ వేత్తలే, రాజకీయ పరిజ్ఞానంలో ఒకళ్ల కొకళ్లు తీసిపోయేవారుగారు. కాని వీరందరిలోను ఎవరు సంపూర్ణాధిపత్యమును వహించి దేశస్వాతంత్ర పోరాటాన్ని సర్వతోముఖంగా జయప్రదంగా నడుపగలుగుతారు?

అందరికంటె మేధావి.

పైన పేర్కొనబడిన వాళ్లందరిలో జాగ్రత్తగా పరిశీలించి, నిష్పాక్షికంగా చెప్పాలంటే, దక్షిణదేశీయుడనే చెప్పాలి. వాదనలోనా పొల్లు పోనీయడు; విదగ్ధపూర్వకంగా విషయాల్ని ముందుపెట్టి, యెదురులను ఒప్పించడంలోనా మహా గట్టిపిండం; ప్రతికూల పక్షంవారి తాకిడి తగిలిందంటే, హుషారుగా దెబ్బలు తప్పించుకొని, బోల్తాపడకుండ, అతిజాగ్రత్తగా ప్రతికూల పక్షం వారిని వారికి తెలియకుండానే లొంగదీసే మహా మేధావి. శంకరాచార్యులగానే, ఇతడు శాంతంగా, చల్లగా మాట్లాడుతాడు. కాని, యెదుట వారిని, యింతలో లొంగదీసుకొనే చాకచక్యం కూడా వుంది. కాని, ఆయన సహజంగా ధరించే అద్దాలని సులోచనాలలో ఏమి కలకలవుంటుందో యెవరికి తెలియనీయడు. ఎవరైనా స్థిరత్వంలేక చంచలంగా వుండేవానిని సరియైనమార్గంలో పెట్టగలడు. ఎవరైనా ఆయనదగ్గరనే వుంటే స్థిరప్రజ్ఞ గలవారినిగా తయారుచేయగలడు. కాని ఆయనవిరోధులు ఆయనవిచూసి భయపడ్డాకాని [illegible] ద్వేషిస్తారు. కాని మొత్తంమీద, అందరికంటె యితడే గాంధీగారికి సరియైన అనుచరుడు. తెలివి గలవాడు [illegible]. కాంగ్రెసు సంస్థాన్ని [illegible]గా నిర్వహించగలవాడు.

[illegible]

సర్దార్ వల్లభాయి పటేలుగారు సరియైన మనిషి. కదనరంగంలో కాలుపెడితే [illegible] అంటే యేమిటో యెరుగడు. బాహుబలం గలవాడు. ప్రతికూలురను సవాల్ చేస్తూంటాడు. ఇతనికి పోరాటమంటే చాలాయిష్టం. ఇతనికి యేయేమనుష్యులు ఎలాటివాళ్లో బాగా కనిపెట్టగలిగే సామర్థ్యంవుంది. ఇతనికేదైనా క్లిష్ట సమస్య పరిష్కారాధికారమిచ్చి, యొక లక్ష్యాన్ని చెప్పి వదలివేస్తేసరి. ఆసమస్యలో వుండే చిక్కులన్నిటినీ, లోటుపాటులన్నిటినీ విడమార్చి వియ్యానికి వియ్యం, కూరకి నార లాగ చక్కగ కేటాయించి పెట్టగలడు. ఎదుటిపక్షంవారు ఏమైనా తంత్రాలుపన్నితే అంతకంటె యెక్కువ తంత్రాలు పన్ని వాళ్లతంత్రాలన్నిటికీ కట్టించివేస్తాడు. కాని యితడంటే సోషలిస్టులకు సరిపడదు. ఇతడు సోషలిస్టులను కట్టి యుద్రేకపూరితులని భావిస్తాడు. కాని, సర్దారు కిసానులలో కల్తీలేని మేలిరకపు కిసాను. వారి కష్టనష్టాలను తనవిగా భావించుకొని పనిచేస్తాడు ఇతనితో కలిసి పనిచేస్తే. అలా కాకపోతే అతడు ప్రతికక్షులకు సరియైన సర్దారులాగే ప్రవర్తిస్తాడు.

కాని, సర్దారుకి రాజాజీకంటె రాష్ట్రాభిమానం చాలా హెచ్చు. అడవులలో చెట్లనేచూచి ఆచెట్లలోనే మరుగుపడిపోతాడుగాని, విశాలమైన అరణ్యమును చూడడు. ఏదైనా ఒకసంఘమునకైతే తానుసంసిద్ధుడవుతాడుగాని, దానియొక్క పరిణామాన్ని, పరిస్థితుల్ని యే మాత్రం యోచించడు. అసలు అతనికి వ్యక్తులమీద నేగాని, పరిస్థితులమీదికి దృష్టి [illegible]. ఇతడు తనయధికారికి [illegible] మాత్రమైనా యెదురాడకుండా అతివిధేయుడై మెలగుతాడు, తాను సర్దారుకాబట్టే. కాని [illegible] విశ్వాసముంచాలి. కాని, యితడు గాంధీజీ తర్వాత యెంతవరకు [illegible]వుతాడో చూడాలి.

గాంధీజీవలెనే [illegible]?

గాంధీజీ మారదృష్టి రాజాజీకి వుంది. గాంధీజీ ధైర్యం వల్లభాయికివున్నది. బాబూ రాజేంద్రప్రసాదుకు గాంధీజీ హృదయంవుంది. అభిరుచులలో ఆయనచాలా నిరాడంబరుడు.

ఉద్రేకంలో శాంతమూర్తి, అతికరుణార్ద్ర హృదయుడు. ద్వేషమూర్తి. అన్నిటినీ ద్వేషాదరణలతో వీక్షిస్తూంటాడు. కోపంఅంటేయేమిటో యెఱుగడు. ఏపక్షమునకు చెందడు అనవసర ప్రాధ్యమునకు శాశ్వీయడు. భారతరాజకీయంలో ఆకదత్యంత మధురమూర్తి. కాంగ్రెసులోగాని, కొంపలగాని, అంటలూ ఆంటేనిమాటంటే ఆదరిస్తారు. ఆతడుగొప్ప న్యాయవాదికాబట్టి ఆతని వాదన కూడా చాలాయుక్తి యుక్తంగా వుంటుంది. సర్వదా సత్యప్రియుడుకాబట్టి ఎన్నడు ఎవరిని అనుమానించడు పైపెమ్మ విశ్వసిస్తాడు.

కాని రాజేంద్రప్రసాదు శరీరము చాలా బలహీనము, కాబట్టి యీలాటి క్లిష్టకార్యభారాన్ని వహించెటంతయోపి శక్తి అతనికిలేదు. అతడు సలహాదారుడుగ ముఖముగ నుండవలసినవాడే! సలహాదారుల వర్గంలో అతడు విధిగనుండితీరవలసినవాడు. ఈలాటియతడు భారతజాతీయ న్యాయశాస్త్రం వహింపగలడాయనుటది యసు మాగమే!

భావిభారత విధాత!

ఇక గాంధీజీ తర్వాత మతియెవరు భారత రాజకీయాకాశమున భానువైవెల్గుచు, దేశస్వాతంత్ర్యం సంపాదించడాని కర్హుడు? అనేది ప్రశ్న గాంధీజీతర్వాత దేశంలో పలుకుబడి అనుమతి ణముకలిగి యెల్లరచేత యేకగ్రీవంగా యెన్నుకొ బడదగిన సమర్థుడు పండిత జవహర్‌లాలు నెహూ్రి గారొక్కరే! తక్కినవారికంటె నెహూ్రి కన్ని విధాలవైకివచ్చట కొంత అమూల్య అవకాశా లున్నాయి. అతనిపుట్టుక, అతనిదృక్కులు, అతని విద్యాపరిజ్ఞానం, అతనిగంభీరవాగ్ధాటికి, హిందీ యాంగ్లభాషలలో అతనికుండే పాండితీగరిమ-యింకెన్నోకలిసి నెహూ్రిని తదితరులకంటె యొక ప్రత్యేకోన్నత స్థానాన్ని ఆక్రమింపజేస్తు న్నాయి. అతనికిగల భావములు మహోదారము లైనవి. అతడు ప్రపంచ జాతీయవాదులలో ఒక డు. అతనికి రాష్ట్రాభిమానం యెంతమాత్రంలేదు. అతనికి మనసాయపులందరికంటె దృఢమైనజీవం దృఢమైనవ్యాదయాలు వున్నాయి. అతడంటే చాలా మందికి భయం, కానిఅందరికీ అతనిమీదఇష్టమే. సౌహార్దమంటే బ్రిటిషువారికి బెదురు. కాని ముసల్మానులకు సయితము ఆశనిమీద యెక్కువ విశ్వాసం. ఈరోజున గాంధీజీతర్వాత యితడే విశేషంగా అనుసరణంకలవాడు. గాంధీజీని అనుసరించడంలో ఏమాత్రం యిష్టంలేకుండా అనుసరిస్తున్నవాడైనా అందరికంటే గాంధీజీకి సౌహార్దమీద యెక్కువ విశ్వాసంవుంది.

కాని నెహూ్రిఅంటే మిత్రులకు విరోధులకుసూడ ఒకవిధంగా భయమే. అప్పుడప్పుడు నెహూ్రి, పిడుగులను కురిపిస్తూంటాడు. నెహూ్రికు దేశంలో అనుసరణం అధికం. కాని అయన ఏపక్షానికి చెందడు. నిజమైనన్యాయమునకే యేపక్షం వుండగూడదు. అయినప్పటికీ, న్యాయమునకై పక్షయంత్రం యెలానడుస్తుందో దానిని గూర్చిన పరిజ్ఞానం పూర్తిగా అవసరం. నిజంగా, నెహూ్రిలో గొప్పవారి కుండవలసిన గొప్పలక్షణాలన్నీ వున్నాయి. వ్యక్తిగతంగా ఆయనకి తానింత గొప్పవాడినని, అంతమేధావంతుడనని యేమాత్రము లేదు. ఆయనతో సర్వదా సంచరించే అనుచరులనుగూర్చి వారెన్ని సంవత్సరాలుగా తనలోవున్నా, వారినిగూర్చి ఆయనకు తెలిసినవిషయం ఏమిటంటే, వారంతా దేశసేవకులని మాత్రమే. అంతకంటె వారి వ్యక్తిపరమైన విషయాన్నిగూర్చి ఆయనకేనీ తెలియదు; తెలిసికోడు. అతడేదైనా కార్యభార్యం వహించాడంటే దానియొక్క సంపూర్ణ బాధ్యతను వహిస్తాడు.

ఇండియా స్టాలిన్.

ఒకపక్షాన్ని లేవదీసి, దాని కాధిపత్యం వహించి క్రమపద్ధతులతో నడుపదగినవాడు ఒకడున్నాడు. అతడే ఎమ్. ఎన్. రాయిగారు, ఇండియాస్టాలిన్. అతడు చాలా కుశాగ్రబుద్ధిగలవాడు, దీర్ఘాలోచనపరుడు. జేనినిగాని త్వరపడి చేసేవాడుగాడు. లాభనష్టాల్ని బేరీజువేసుకొని మరీ రంగంలోకి దూకుతాడు. ఎప్పుడో యొకప్పుడు పండిత జవహర్‌లాలు నెహూ్రిగాకే అతన్ని పాడడం సంభవిస్తుంది.

గాంధీజీతర్వాత భారతరాజకీయ నాయకమణి విషయంలో పెద్ద గందరగోళమేమి లేదు.

తగాదాయేమైనావస్తే అది నెహూ్రి, పర్దారుల మధ్య రావాలి. దానినణచడానికి సమయోచిత పరిజ్ఞానంగల రాజాజీగారును కరుణాద్రహృదయుడు, ద్వేషమూర్తిఅయిన రాజేంద్రబాబు ఉన్నారుగా!

ప్రపంచయుద్ధము ఎప్పుడు?

---

24 వ పేజీ కొరవ.

బ్రిటనుకు కలిగిన ఆపత్తును వినియోగించుకొని స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడం!

ఇటలీ అబిసీనియామీదకు దండెత్తి వెళ్లినపుడు, ఆఫ్రికాలో బ్రిటిష్ అధికారానికి ప్రమాదం కలుగుతుందేమో అనే శంక కలిగింది.

అప్పుడు ఆ అవకాశాన్ని వినియోగించుకొని ఈజిప్టువారు బ్రిటిష్ పాశవిత్వంనుంచి తప్పించుకోగలిగారు.

మున్ముందు, మనంకూడా ఈజిప్టు అవలంబించిన విధానాన్నే అవలంబించవలసి వుంటుంది.

అందువల్ల ఈ విషయాన్నిగురించి ఇప్పటినుంచీ మనం తగు జాగ్రత్తలో వుండాలి.

పూర్వం బ్రిటిష్ జాతీయనాయకులు "England's trouble in Ireland's opportunity" (ఇంగ్లండు ఆపత్తు ఐర్లండు అవకాశం) అనే సూత్రాన్ని ప్రబోధం చేస్తూండేవారు.

ఈసూత్రాన్నే నేడు మనంకూడా ప్రభోధించాలి.

ఇంగ్లండు యుద్ధాలలో మనం పాల్గొనకపోవడమేకాదు- ఆ యుద్ధాలను మనకు లాభయుతంగా చేసుకోవాలి.

పూర్వపురాష్ట్రపతి జవహర్‌లాల్ గాని, ఇప్పటి రాష్ట్రపతి సుభాష్‌చంద్రబోసుగాని "మనం అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగివుండాలి" అని అనడంలోగల రహస్యం.

—ఇంతే!

"ఓపిచ్చముంత్రే"

నారపరెడ్డి రామిరెడ్డిగారు.



నింపు శ్రమకోర్చి అన్నమో యంచు నేడ్చి
కండలును రక్తమే లేక యెండినట్టి
బడుగులము దీనులమిదె మా పడెడునట్టి
గోడు వినియైన మమ్మ్మి కాకాడు మమ్మ్మి!
పేదజనములచింత! ఓపిచ్చముంత

న్యాయమని ధర్మమని మాయనాటకాల
నాడు పెద్దమనుష్య లేనాడొ నీకు
తలను రెంపు పేళ్లవరుస చగ్గపోవ
గొరిగినారలు మా కడుపు కోయలేక
పేదజనములచింత! ఓ పిచ్చముంత!

కఠిన శిలలే కరగిపారి కాల్వగట్టె
మనుజుని కటికగుండెలే తొనుక వాయె
మమ్మ్మి నీవైన రక్షించి మనుప వమ్మ
పేద వారల చింత! ఓపిచ్చముంత!

ఎముక లరుగంగజేసిన యింతశ్రమకు
అక్రమంబున కనుమూసి అపహరించి
భోగములదూగు ధనికుల పొంతజేరి
తిరిపెమటు వారలిచ్చు బత్తెమున నీవు
సగము కుంచించి మమ్మిటు చంపుచుంటె!
పేద జనములచింత! ఓ పిచ్చముంత!

తనువు తనువెల్ల వారికై ధారపోయు
నిట్టి మమ్ముల జంప సృజించినారె
ఆడచి నను ఆగరాని ఈ కడుపుచిచ్చు
కాల్చ కుండునె ధనిక దౌష్ట్యాలనెల్ల
పేద జనములచింత! జీతాలముంత!

ఆకటను మమ్ము జంపి తా మనుభవించి
పూర్వజన్మ కర్మమనియు, పుణ్యమనియు,
మతముపేర మమ్మోదార్చి మాయ జేయు
వారి మాయల నొక మాయవై జనించి
మా కడుపుమాడ్చి కుము జంపు మారివైతె
పేదజనములచింత! ఓ పిచ్చ ముతత!

తోడి మనుజులు మమ్ముల్ద్రోసివైవ
దేవుడనెడినాడున్న మా దిక్కుగనడె?
ఉండెనో లేదో మాకేల వుత్తగోల;
నేను మమ్ముల గాపాడ నీవె గతివు
పేద జనములచింత! ఓపిచ్చముంత!

మా బడుగు దేహాములుగాంచి మా విషాద
దీన రవములు విని ప్రాణమేని లేని



ఏడుకోట్ల హరిజనులకు దేవాలయార్హతచాటే సారథి ఫిలుమ్సువారి
ప్రథమ సాంఘిక చిత్రం.


మాలపిల్ల
వస్తున్నది

పాత్రధారులు.

కాంచనమాల
హేమలత
డా. సుబ్బారావు
సూరిబాబు
వెంకటేశ్వరరావు
వెంకట సుబ్బయ్య
సుందరమ్మ
లక్ష్మీకాంతం
అనసూయ
భానుమతి
రాఘవన్
నరసింహామూర్తి
శేషయ్య
గంగారత్నం
సూర్యప్రకాశ్



డైరక్టరు,
గూడవల్లి రామబ్రహ్మంగారు,



Remember! It's a
SARATHI PRODUCTION.

For booking Apply to:-
Saraswati Talkies, Ltd., BEZWADA.
Telgrams:- ' SARASWATI '

కుటీ ప్రావేశిక రసాయనసేవ

ఆయుర్వేదభూషణ,
భిషగ్వర
మాలవ్య పండితునకు చేసినదీచికిత్సనే! డాక్టర ఏటూరు శ్రీనివాసాచార్యులు, ఏ.ఎమ్ ఎ.సి,

తీసిన కొందరపెద్దలు కాయకల్పచికిత్సయను చున్నారు. ఇయ్యది ఆయుర్వృద్ధికరమగు అద్భుతచికిత్స. ఇయ్యది వేదములందు చెప్పబడి ఆయుర్వేదమను చికిత్సాశాస్త్రమున వివరింపబడి నది. ఇట్టిచికిత్సలచే మనమహర్షులు సేవించి అమితాయుష్కులై వందలు వేలు సంవత్సరములు జీవించినటులమనకృతి స్మృతిఇతిహాసపురాణాదుల వలన వెల్లడియగుచున్నది. ప్రాచీనతంత్రకారులు "యజ్జరావ్యాధి విధ్వంసిభేషజం తదిహాయ నమ్." ముదిమియు వ్యాధియు లేక చిరకాలము జీవించునటులజేయు ఔషధములే రసాయనములనిరి.

రసాయనగుణము:-నరకచికిత్సాస్థానము-రసాయనపాదము.

"దీర్ఘమాయుస్స్మృతిం మేధామారోగ్యం తరుణం వయః ప్రభావర్ణ స్వరౌదార్యం దేహేన్ద్రియ బలంపరమ్ వాక్సిద్ధిం ప్రణతింకాన్తిం లభతే నా రసాయనాత్ లాభోపాయోహితక్తా వాం రసాదీనాం రసాయనమ్॥"

రసాయనసేవచేయుటవలన దీర్ఘాయువు. జ్ఞాపక శక్తి, ధారణాశక్తి, రోగములేకుండుట, తరుణ వయస్సు, తేజస్సు, శరీరకాంతి, సుస్వరము, ఔదార్యము, శరీరమునకును ఇంద్రియములకును అధికమైనబలము, వాక్సిద్ధి, శోకవంధ్యత, మనో జ్ఞమైనరూపము పొందలగునని తలంగును.

వేరేల రసాయనసేవనమునకు పూర్వమునం దున్నట్టి దీర్ణమైన రసరక్తమాంసాదిధాతువులమారి పురల కొత్తవియై పరిశుద్ధములగు మారుటయే రసాయన మునిది

ఈరసాయనసేవనము కుటీ ప్రావేశిక మనియు, వాతాతపికమనియు, రెండు విధములుగ నున్నది. అందు కుటీప్రావేశిక చికిత్సయే ఉత్తమ మైన రసాయనశైత. దీనిని క్రమముగ వివరించెదము.

వాతాతపికము అనగా ఎండలోను గాలిలోను తిరుగుచు ఇష్టానుసారముగ పథ్యము చేయుచు ఔషధముల సేవించుట.

కుటీనిర్మాణవిధి:-ప్రభువులు, విజ్ఞానానుభవ సంపన్నులగు వైద్యులు బ్రాహ్మణులు, రాజోగ్యులు, పుణ్యపురుషులు, గోవులు నివసించు నదియు రసాయనమునకు వలయు సర్వోపకరణములును ప్రశస్త జలవాతాదులునుగలదియునగు పట్టణమునం దు తూర్పుదిశయందుగాని ఉత్తర దిశయందుగాని ప్రశస్తమును మనోహరమును నగు ప్రదేశమున లా వుగను ఎత్తుగనునుండు గోడలు గలదిగను మూడు బిలాలములైన గదులు లేక ఆవరణములుగలదిగను చిన్నవియగు గవాక్షములుగలదిగను అన్నిఋతువు లయందునసుఖముగ నుండునదిగను మంచిశిల్పముచే నుస్పష్టమైనదిగను శుభ్రముగనుండునది. తనకిష్ట మువాసనట్టియు మనస్సును వ్యాకుల పరచునట్టియు ధ్వనులులేనిగాని వాసనలులేనిగాని రాకుండు నదిగను నీచులు, దుష్టులు మొదలగువారు ప్రవేశించుటకు వీలులేకుండునదిగను స్త్రీలకు ప్రవేశము లేనిదిగను రసాయనోపకరణములు శిద్ధౌషధములు సద్వైద్యులు, పరిచారకులు వేదవిదులగు బ్రాహ్మణులు వీరు మాత్రము ఉండుటకు అవకాశము గలదిగను ఉండునటుల కుటిని నిర్మించ వలయును. ఈకుటీ నిర్మాణము మాతృగర్భనిర్మాణమువలె కడుజాగరూకతతో చేయవలయును. శరీరమునకు శిరోగురువా ఉరోగురువా వస్తి గురువా అను మూడుగదులుండి నటుల నై మూడుఅవ రణములను ఊర్ధ్వ భాగమున శ్వాస నాళముల ద్వారా ప్రాణ వాయువును పీల్చు కొనునటుల పైభాగమున చిన్న గవాక్షములు గలదిగను రంభి ణి అనిమగంధ శబ్దాదులు యెటుల అపాయకర మో అటులనే కుటీ ప్రవేశమును చేసిన వారికిని కలవచోట కుటీ నిర్మాణమువందు కలయుసౌకర్య ములు యోర్వశుభ బడినవి.

కుటీ ప్రవేశము

మనోదోషములను పోగొట్టుకొనుటకై మత సంబంధమయిన ప్రాయశ్చిత్తాదులను చేసికొని స్మృతిని ధైర్యమును, బలమును పొందినవాడై శ్రద్ధా భక్తి నిశ్చల మనస్కుడుసై సర్వభూతహితమయం దును మైత్రిని తలంచుచు దేవతలను, గురువులను వైద్యులను, బ్రాహ్మణులను, గోవులను ఉచితరీ తిని పూజించి ప్రదక్షిణ నమస్కారములనుచేసి ఉత్తరాయణమునరసాయనానుకూల ఫలాదులుగల మాసమునందు శుక్లపక్షమున ప్రశస్త తిథినక్షత్రా దులుగల శుభదినమున కుటీ ప్రవేశమును చేయవల యును. కుటీ ప్రవేశము చేసినపిమ్మట తైలాదు లచే శరీరమును మర్దించుకొని ఆవిరిచే స్వేదకర్మను చేయించుకొని శరీరమును మృదువుగచేసికొని మల శోధనమునకై కరకవలుపు, సైంధవలవణము, ఉసి రికకరుగు, వెల్లము, వస, వాయువిడంగములు, పనుపు, పిప్పల్లి, శుంఠి వీనిచూర్ణమును వేడినీటితో కలిపి త్రాగవలయును. దీనిచే కోష్ఠము శుద్ధమ గును. అనంతరము ఉపసర్జనక్రియ అనగా భోజన సేవనానంతరము ఆచరించవలసిన నియమ మును పాటించవలెను. పేగులలో పాతమలము ఉండినటుల తోచినయెడల మూడు దినములుగాని అయిదు దినములుగాని ఏడుదినములుచాని కోష్ఠము బాగుగ శుద్ధమగువరకుగాని గోధుమ గంజితో అవునేతినికలిపి ఆహారముగ త్రాగుచుండవల యును పిమ్మట రసాయన విజ్ఞానముగల వైద్య గురువుచే వారివారికి తగినటుల నిర్ణయింపబడిన రసాయనమును సేవించుటకు ప్రారంభించవలెను. మన శాస్త్రమునందు ఓషధులనుబట్టియు, మన చిరువారి పేర్లనుబట్టియు గుణమునుబట్టియు అ మలకరసాయనము, చ్యవనప్రాశ రసాయనము, బ్రాహ్మరసాయనము శారపింపా రసాయనము పొందలగునని ఎన్నియో రసాయనములను, అనేక కల్పనాలను వివరింప

దీని కొఱకు 88 వపేజీలో 3 కాలంలో చూడుము.

సేద్యగాడు - పిచ్చబోచ్చె

యర్రంరెడ్డి కోదండరామిరెడ్డిగారు.

అసలెపిచ్చముంత, యిసనకోర్లిచ్చుచు
రాగుల కినకారు లాగివైచి,
భార్య ప్రసవమునకుబడిన యప్పునకుగా
కట్నమెల్ల నాముగట్టికొనవె!

యిచ్చునది మూడు నవశేర్ల కెచ్చులేదు.
కూటుగప్పుచు కాల్జారి మూలబడిన
పనికి రాలేని రోజులు పట్టుకొనెను
నిల్వ నాలుగు నవశేర్ల; నీతియగునే?

ఒకరి కొకరికి వైరుధ్య మొదవు విధము
కల్పనముజేసి, నోరు మెదల్ప కీవు
ఆవ మందున పర్ధిల్లు యగ్ని నార్ప
పైన మసిగప్పు వెంగలి భాతివైతి.

"నిల్చిపోయెద నా లెక్క దేల్చుమ"నిన
అరరె! రావణు తలలట్లు వరుసబెంతు
తాత తండ్రుల పేరిటి పాత యప్పు.
పుత్ర పౌత్రులుదీర్చిన పూర్తిగాదు

లేమపెన్నను, సెలవైన లేదు పెద్ద
పండుగకునేని, పనిజేయనట్టి కాల
నిర్ణయములేదు, రాత్రిపనికిని నుపరి
జీతమైనను లేదు యోజించు మన్న!

ప్రొద్దు వోయెడునందాక బొలము నందు
పార పనిజేసి యింటికి వచ్చునరికి
గింజలకు రెడ్డిగారింటి కేగియడుగ
రెడ్డి చీట్లాట నాడుచు "శేపురమ్మ
తీరలేద"నె నంతట దిరిగితిరిగి
యిరుగు పొరుగుననున్న యీ యిండ్లలోన
ద్రొక్క యడుగని గడపలే దొక్కటియును
నిట్లు మనపలెనున్నార లిచట సగమి
కేమిసేయుదు? బిడ్డలు యేడ్చి యేడ్చి
సొక్కి నిద్రించుచున్నారు చూడు మరుగొ!"
అనుచు వాపోవు మాలెత ననునయించి
యుస్సు రనుచును గోడకు నూని నిల్వ
కాంత బిడ్డలకంటికి గానబడక
దాచి యిచ్చిన చేరెడు ద్రావి గంజి;
నొక్క మూలను తాను, వేరొక్క మూల
చంటిబిడ్డను నానుక సతియు, బండి
వేకువనె లేచి " వేవేగ వేళయయ్యె
న"నుచు నిద్రించు నిల్లాలినైన లేప
కరుగుడెంచియు తలవాకి టరుగు మీద
నొరుగుడిండున కాని గూర్చుండి చుట్ట
గాల్చుచుండెడు కామందుగని విభీతి
నక్క నక్కచు జేరరా యొక్క మొగిని
గ్రుక్కదిప్పక "గాడిదకొడక! నీకు
ప్రొద్దుబొడిచెనె? పెండ్లాము నొద్దజేరు
మిండగాండ్రకు కావలి యుండకున్న
తిండిదినివచ్చి వాకిట బండి మీద
చావుమని చెప్పనే యెన్నిసార్లొ? నీవు
తెగులుమానవు నీ యమ్మమగ డెవండ
జేయు? నీపనుల"నినోట జెప్పరాని
వెన్నొ బడదిట్ట నౌను! కాదన్న మాట
నోటివెంబడి రానీక పాటు బడుచు
ఉండి తిన్నను లేక పస్తుండి యైన
సేద్యమును జేయ నట్టి, నీ సేద్యగాడి
కింక గ్రమమైన పాత్రతో నివ్వకుంటి
వేని కర్షక! పుట్టి నట్టేట మునుగు.

కాల గర్భాంతరాళ వికార ప్రళయ
భీక రారావ మయ్యయో! వినియు వినవు;
సర్వ[illegible] దహించు నీ యగ్ని పర్వతంబు
పగు[illegible]ము మున్న జాగ్రత్తబడవె యనుజ!

ఆంధ్ర రైతుదండు - వారి నివేదిక.

ఆంధ్రరాష్ట్ర రయితురక్షణయాత్ర దళము వారు గతసంవత్సరం జూలై 8 వ తేదీన ఉత్తర విశాఖపట్నంజిల్లాలో ఇచ్ఛాపురంనుండి ఆంధ్ర రాష్ట్ర రయితుసంఘాధ్యక్షులను, అప్పటి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘ సంయుక్తకార్యదర్శియు నగు శ్రీయుత కొమ్మారెడ్డి సత్యనారాయణ మూర్తిగారి నాయకత్వమున బయలుదేరిరి. అఖిల భారత కిసాన్ సభాధ్యక్షులగు ఆచార్య రంగా గారు, యం. యల్. ఎ. (Central) ప్రారంభోత్సవము జరిపిరి.

యాత్రలో కాంగ్రెసునాయకులు, కాంగ్రెసు కార్యసభ్యులు, కాంగ్రెసుసేవకులు చాలామంది పాల్గొని అమూల్యమగు సహాయమొనర్చిరి. సోషలిస్టులు, యువజన, కార్మికవర్గముల తర పునకూడ అనేకమంది యువకులు ఈయాత్రలో పాల్గొనిరి. ఉభయ విశాఖపట్నం జిల్లాలలోను ఉభయ గోదావరిజిల్లాలలోను, కృష్ణ, గుంటూరు, నెల్లూరుజిల్లాలలోను చెంగల్పట్టు జిల్లాలోని 2 తాలూకాలలోను ఈదళము 1-10-87 తేది 16-2-88 ల మధ్యకాలములో తప్ప, బయలుదేరి నప్పటినుండియు ఇప్పటివరకు కాలినడకను సంచారము చేయుచునేయున్నారు. మొత్తం 1512 మైళ్లు కాలినడకను 542 మైళ్లు బన్సుల మీదను 180 దినములు ప్రయాణము చేసి తే 27-2-88 దిమదరాను చేరుకున్నారు. యాత్రాదళము 525 గ్రామములు స్వయముగా వెళ్లి దాదాపు 25000 ప్రజల సంతకాలుగల 800 దరఖాస్తులను ప్రోగుచేసికొనివచ్చిరి. వీరితో బాటు స్థానిక ఇబ్బందులనుగూర్చి రయితులు పెట్టుకున్న 800 అర్జీలనుకూడా తెచ్చిరి. ఈ పిటిషనుల నకళ్ళు ఇదివరలో జిల్లాధికారులకు కూడా సమర్పింపబడియున్నవి. మొత్తంమీద 500 గ్రామాలలో సభలున్నవి, 60 ఫిర్కా, తాలూకా రయితుసభలున్నవి యాత్రీకుల అధ్వర్యమున జరుపబడినవి. దాదాపు 450 వేల ప్రజలు సభలకు హాజరయిరి.



జమీన్ రైతులు.

1. ప్రస్తుతము జమీకాలలో అమలులోనున్న హెచ్చుశిస్తులను ప్రక్కనున్న రైత్వారీ భూమి రేట్లకు సమానముగ తగ్గించవలయును.

1. వైరువారి రేట్లను రద్దుచేయవలయును. మాగాణి, తోటరేట్లను రద్దుచేసి మెట్టరేట్లే వీసి కొనవలయును.

2. రెండవ కారువైరుకు శిస్తు మొదటికారు వైరు శిస్తుకు సగముకు మించరాదు.

3. మూడుకాలువలు, ప్రక్కనున్న ఏటి కాలువ మొదలగు జలాశయములనుండి బిందెలతో గాని ఏతము మొదలైన సాధనములతో, తోడుకొని పాగుచేయు వైరులకు నీటితీరువాయి విధించరాదు. ప్రస్తుతము అట్లు విధించుచున్న

హెచ్చు పెనాల్టీలను వెంటనే రద్దుచేయునట్లు శాసించవలయును.

4. ఇండ్ల స్థలములకు, పశువుల కొట్టములు మొదలైన వాటికి శిస్తు విధించరాదు.

5. ధాన్యరూపేణా శిస్తులు రద్దుచేసి వాటి స్థానే రొక్క పూర్వపు శిస్తులను ఏర్పాటు చేయవలయును.

6. మాగాని భూములలో నీటి వసతులు లేనప్పుడు మెట్టపైర్లు వేసిన నీటి తీరువాయి వసూలు చేయరాదు. మెట్టశిస్తే తీసుకొనవలయును.

7. చట్టరీత్యా నిర్ణయింపబడిన శిస్తులు తప్ప తాళ్ళ శిస్తు మొదలగు అక్రమశిస్తులు వసూలు చేయకుండ ఏర్పాట్లు చేయవలయును.

రెమిషన్లు.

పంటలు పండక పోయినపుడు, కరువు కాటకాలు మొదలైన ప్రకృతి అవాంతరములు సంభవించినపుడు రెమిషన్లు తప్పక యిచ్చే ఏర్పాటు చేయవలయును.

నీటివసతులు.

1. శే మరమ్మతులలో నున్న చెరువులు, కాలువలు మొదలైన నీటి పంపకములను వెంటనే ప్రభుత్వమే పూనుకొని మరమ్మతు చేయించవలయును. వాటికైన ఖర్చులను జమీందారుల వద్దనుండే వసూలు చేయవలయును. అట్లు మరమ్మత్తు చేయబడిన నీటిపంపకపు వసతులను, వారి పరిపాలనను గ్రామపంచాయితీకి వశపర్చవలయును.

2. ప్రతి సంవత్సరము నీటిపంపకము వసతులను సంరక్షించుటకు జలాశయ సంరక్షణనిధిని ఏర్పరచి దానికగు ఖర్చులను ఏటేటా గ్రామము నుండి వసూలు చేయు శిస్తుల మొత్తమునుండి ప్రత్యేకించవలయును. అట్టి సంరక్షణనిధిపై అధికారము గ్రామపంచాయతీకే ఉండవలయును.

అడవులు

1. పుల్లరి శిస్తులు పూర్తిగా రద్దు చేయవలయును.

2. పశువుల మేతకై గ్రామంచుట్టూ ఉన్న [illegible] ఒక మైలు [illegible] రిజర్వుగా ఉంచి వసూలు చేయవలయును. దీనిపై అధికారము గ్రామపంచాయితీల కుండవలయును.

3. అన్ రిజర్వుగాని తక్కిన అడవిలో వ్యవసాయమునకు, గృహోపకృత్యములకు, ఎరువులకు పనికివచ్చు కట్టె, కలప, కంప, ఆకు మొదలగునవి ఉచితముగా తెచ్చుకొనుటకు రైతులకు, కూలీలకు హక్కుండవలయును.

4. అడవులు, కొండలు ప్రక్కనున్న గ్రామాలవారికి పైరుపంటలను, అడవి మృగముల నుండి రక్షించుకొనుటకు ఆయుధములు కలిగియుండుటకు హక్కుండవలయును. అందులకుగాను వెంటనే లైసెన్సులు యిప్పించుటకు స్థానికాధికారులకు ఉత్తరువు లివ్వవలయును.

5. ఇదివరకున్న లైసెన్సులు కోల్పోయిన వారికి తక్షణం స్థానికాధికారులే తిరిగి యిచ్చునట్లు వెంటనే ఉత్తరువులు చేయవలయును.

5. శిస్తు వసూళ్లు

1. శిస్తు వసూలు అధికారము గ్రామ పంచాయితీలకే ఉండవలయును.

2 ఋణ పరిష్కార చట్టముప్రకారము రద్దు చేయబడిన పాతబకాయిలపై చేయబడిన డిక్రీల ఖర్చులు, సెస్సులను రద్దుచేయుచు శాసించవలయును.

3. 1846-47 ఫసలీ శిస్తులు కట్టితేనే పాత బకాయిలు రద్దు అగునను షరతు తొలగించుచు శాసించవలయును.

4 ఏ సంవత్సరపు శిస్తు ఆ సంవత్సరమే సస్పెన్షన్. రెమిషను ఉన్న తప్పక వసూలు చేయవలయును. మరో సంవత్సరములో గత సంవత్సరపు శిస్తు వసూలు చేయరాదు.

---

5. శిస్తు వసూలు అయా వాయిదాలలో పంట పండు కాలమును బట్టి కాలనిర్ణయము చేసి 4 మాసముల సమాన వాయిదాలపై వసూలు చేయు అవకాశ మేర్పరచవలయును. శిస్తు బకాయిలకై ఏ చరాస్తిని జప్తుచేయరాదు. స్థిరాస్థి జప్తు చేయునపుడు వ్యవసాయదారుని కనీస కుటుంబ పోషణకు అవసరమగునంత భూవసతిని వినహాయించి జప్తు చేయవలయును.

6. ఏ నెంబరు భూమిపై బకాయిపడునో ఆ నెంబరు భూమికే జప్తుతీసుకు రావలయును తదితర భూములపై శిస్తు బకాయికై జప్తు చెల్లరాదు.

8. జమీందారుకు రైతు భూమిపైగల ప్రథమ చార్జీ హక్కును తొలగించవలయును.

సాముదాయక భూములు.

అనాదినుంచి గ్రామస్థులు అనుభవించుచున్న గ్రామకంఠములు, తోటలు, తోపులు, మధ్య భూములు, డొంకలు, చెరువులు, చెరువులోట్లు, పుంతలు మొదలగు సాముదాయక భూము లన్నిటిని గ్రామ సమిష్టి వినియోగార్థమై గ్రామ పంచాయితీల పరం చేయవలయును.

సర్వే సెటిల్ మెంట్లు.

1. ప్రతిరైతునకు అతని భుక్తములోనున్న భూములను ప్రభుత్వమే స్వయముగా సర్వే సెటిల్ మెంట్లు చేయించి గ్రామమునకంతకు కలిపి తగిన సర్వేరికార్డులు ఉంచవలయును.

2 సర్వేచేయబడిన రికార్డుల ననుసరించి ప్రతి రైతుకు ప్రత్యేకవిడివిడిపట్టాల ఎట్టి నజరానా లేకుండ యివ్వవలయును. వీటికగు ఖర్చులన్నియును జమీందారే భరించవలయును.

3. ఈ విధముగా పట్టాలివ్వకపోయిన శిస్తు వసూలుచేయు హక్కు తొలగింపబడవలయును.

లంకలు

1. నదీప్రవాహమువల్ల విరిగిపోయిన లంకలకు శిస్తు తీసివేయవలయును.

2. విరిగిపోయిన ప్రదేశమునగాని, మరెచ్చటైనాగాని క్రొత్తలంక ఏర్పడిన విరిగిపోయిన లంక విస్తీర్ణమునకు సరిసమానమైన విస్తీర్ణముగల భూమికి ఎట్టినజరానా లేకుండా ఆలంక వ్యవసాయదారులకు పట్టా యివ్వవలయును. హెచ్చు భూమికి గ్రామసమిష్టి వినియోగార్థమై గ్రామ పంచాయితీలవశము చేయవలయును.

స్వంతకమతములు

జమీందారునకున్న స్వంతకమతాలను రద్దు చేసి అభూములను కుటుంబమునొక్క కనీస

జీవితపోషణకు చాలని ఆదాయమువచ్చు భూవసతిగల పేదరైతులకును, వ్యవసాయకూలీలకును సహకారపద్ధతులపై సాగుచేసుకొనుటకే ఉపయోగపడునటుల శాసించవలయును.

జమాబంది

1. గవర్నమెంటు గ్రామాదులలో ప్రతిసంవత్సరము రైతు కష్టసుఖములను చెప్పుకొనుటకు జమాబంది ఏర్పరచినట్లు జమీందారీలలో కూడ తప్పనిసరిగ జమాబంది ఏర్పరచవలయును.

3. పైరు కోయకమునుపే పంటమూఖముననే రైతుల యిబ్బందులు, అవసరాలు తెలుపుకొనునట్లుగా జమాబంది కాలము ఏర్పాటు చేయవలయును.

ల్యాండుకోర్టులు.

జమీందారులకు, రైతులకు మధ్యవచ్చే వివాదములలో రైతులకు సులువుగా న్యాయము కలుగునట్లు సంచారపు ల్యాండుకోర్టులు స్థాపించవలయులు,

జమీందారీ భూమిని ట్రాన్సఫరు పొందువారికి పూర్వపు శిస్తు బకాయిలు చెల్లించవలసిన ఎట్టి పూచీ లేకుండా ఉండవలయును.

ప్రతి గ్రామమునుండి జమీందారు వసూలు చేయు శిస్తు మొత్తమునుండి రూపాయికి రూ 0-4-0 చొ॥న శిస్తు మొత్తమునుంచి ప్రత్యేకించి సదరు నిధిపై గ్రామపంచాయితీకి అధికారముండునట్లు శాసించవలయును.

1. పైకోర్కెలన్నియు 1936 వ సంవత్సరం వరకు సవరింపబడిన ఎస్టేటు ల్యాండు అక్టు ప్రకారము నిర్వచింపబడ్డ ఈనాందారీ, మొఖాసాదారీ, శ్రోత్రియ గ్రామాదులకు కూడా లభించునట్లు ఏర్పాటు చేయవలయును.

2 165 వ సెక్షను ప్రకారము ఏర్పరచవలసిన ట్రిబ్యునల్సును సత్వరము ఏర్పరచవలయును

15 గ్రామరైతులందరి తరఫునసమిష్టిగదావాలు మున్నగు అన్ని వ్యవహారములలోను వ్యవహరించుటకు బాధ్యత వహించుటకు, సమిష్టి వ్యవహారములలో కలిగిన లాభములను అందరు అనుభవించుటకు అవకాశము కలిగించుటకును జిల్లాయిరుసంఘములకు అధికార ముండవలయు.

రైత్వారీ రైతులు.

1. 1914 వ సంవత్సరమువరకు తరువాత భూమికున్న, నీటి తీరువాలపై విధించబడిన సమస్త రీసెటిలుమెంటు అదనపు పన్నులను క్లాసువారీ రేట్లను పూర్తిగ రద్దుచెయ్యాల.

2. కనీసము కుటుంబపోషణకు చాలని ఆదాయము వున్న భూవసతిగల పేదరైతులవద్దనుండి ఏ విధమైన పన్నులు వసూలుచేయరాదు. వ్యాపారమువలన గలుగు లాభములపై వసూలుచేయు ఇన్‌కంటాక్సు పద్ధతి ననుసరించి వ్యవసాయపు ఆదాయపు పైరాబడి పన్ను విధించవలయును. చవిటిభూములై వ్యవసాయపు ఖర్చులకే చాలని ఆదాయమువచ్చు భూములకు పన్ను రద్దు చేయవలయును.

రెండవపంటకు నీటితీరువాలు వసూలు చేయరాదు.

4. 1. ప్రభుత్వ పెట్టుబడి లేనట్టియు, స్వాభావికమైనట్టియు కాలువలు, కొండవాగులు, వాగులు, మురుగుకాలువలు మొదలగు జలాశయములనుండి పారుదలగాబడు నీటిచే సాగగు భూములకు పెనాల్టీలు విధించరాదు.

2. అట్టి స్వాభావిక జలాశయములనుండి యెత్తుడు ఇరిగేషనుద్వారాగాని స్వయముగా నీటిని మోసుకొనుట ద్వారాగాని సాగుచేసుకొని పెంచుచున్న పైరులకు నీటితీరువాలు కట్టరాదు.

5. తోటపైరులకు కాలువలనీరు పెట్టుచున్నపుడు రేట్లుకట్టకుండా వంటినీటి తీరువాలే కట్టవలయును.

6. ఎట్టి పరిస్థితులలోను డాములు నీటితీరువాలకన్న పెనాల్టీలు రూపాయికి మించరాదు. ప్రస్తుతము వసూలుచేయుచున్న హెచ్చు పెనాల్టీలకు వెంటనే స్టే ఆర్డరులు యివ్వించవలయును.

7. (1) ఆయకట్టు నజరానాలు పూర్తిగా తొలగించవలయును. ప్రస్తుతము వసూలుచేయుచున్న నజరానాలను వసూలుచేయకుండా ఆపుదల చేయవలయును.

(2) గత 5 సంవత్సరములనుండిగాని అంతకుపైనుండిగాని పెనాల్టీ నీటితీరువాలు విధింపబడుచున్న ఆయకట్టులో చేరని భూములను వెనువెంటనే ఆయకట్టులో చేర్చుటకు ఉత్తరువులివ్వవలెను.

(8) పెనాల్టి విధించినపుడు వెంటనే రైతుకు తెలియపర్చవలయును. మాగాణి భూములను మెరకచేసి నివేశనస్థలములుగా మార్చినపుడు అట్టి భూములకు నివేశస్థలములు ఆక్రమించుకొన్నంత

29 వ పేజి కొరవ.

బడియున్నవి. అందొక సులభసాధ్యమగు ఆయుష్కరసాయనమును ఉదాహరణముకొరకు ఇటు వ్రాయుచున్నాడను. దీనినే మారీవ్యాపండితులు సేవించియున్నారు. ఆరోగ్యముగనుండు పొడుగచెట్టు (పుచ్చు, తొఱ్ఱ, పురుగులు మొదలగు దోషములులేనిది) యొక్క కొమ్మపై మూడు మూరలుండునటుల నరికి దానిమధ్యను రెండు మూరల పొడవున రంధ్రమును తొలిచి ఆరంధ్రమునిండుగ క్రిందపడకుండ అప్పుడుకోసిన ఉత్తమమైన ఉసిరికపండ్లను పోసి ఆకొయ్యకు రెండు ప్రక్కలనుండురంధ్రములను ఆకొయ్యతోనేసందుకుండ బిగించి, దానిని దర్భలతో చుట్టి తామరకొలనులోని బురదను లావుగ బూసి ఆరనిచ్చి, గాలిలేనిచోట కొంచెము గుంటత్రవ్వి, ఆవుపేడ యెరుడుపిడకలతో తగినటుల పుటము వేయవలయును. పుటము చల్లారినపిమ్మట ఆకొయ్యలోపల ఉడికియుండు ఉసిరికపండ్లను తీసికొని లోపల విత్తనములను తీసివైచి తేనె, ఆవునెయ్యి వీనితో కలిపి భుజించి కపిలగోక్షీరమును త్రాగుచుండవలయును. ఇటుల ప్రతిదినమును చేయుచు నాగముదినములు సేవించవలయును.

వెంటనే పడుకొండుదినములు గడచినపిమ్మట పూర్వమునుండిన కేశములు, దంతములు, నఖములు ఊడిపోయి చర్మము ముడతలులేక వెంటనే కొన్నిదినములలో క్రొత్తదంతములు నఖములు కేశములు, తరుణవయస్సు, సౌందర్యము, మేధాశక్తి, ఔదార్యము మొదలగు మహోపురుషలక్షణములతో గూడిన యౌవనశరీర మేర్పడును. దీనిని ఒకసారి సేవించినయెడల వేయి సంవత్సరములు జీవించెదరు.

వరకు గల ప్రదేశములకుకూడా వసూలుచేయ బడుచున్న నీటి తీరువాలు రద్దుచేసి ఏవిధమైన పన్నులు విధించకుండా ఉండుటకు వృత్తాంతము లిప్పించవలయును.

9. కొల్లిల్లి మొదలగు తోటపైరులకు డికం బను 1 వ లేవీలోగా నీరు పెట్టుకోరాదు- అను నియమము రద్దుచేయుము ఉత్తరువు చేయ వలయును.

10. కొన్నికొన్ని ప్రదేశములలో క్రొత్తగా మాగాణిచేయబడ్డ భూములకు మొదటిపైరుకు మాడుసెలలకరకే నీరు యిచ్చుటకలన వ్యవ సాయఖర్చులకు, కుటుంబఖర్చులకు తగిన ఆదా యము రాకపోవడముచేతను నీరులేక భూములు ఎండిపోయి చాలుపాక్కి- నిస్సారమగుటచేతను అట్టిప్రదేశములలోని మొదటిపైరుకు 6 నెలల వరకు నీరు ఇచ్చుటకాగాను ఉత్తరువు లివ్వ వలయును.

11 రూ 0-4-0 పంటగాని, అంతకు తక్కు వపంటగాని పండిన వ్యవసాయఖర్చులే గిట్టవు. గనుక శిస్తురివిూషను తప్పక యివ్వవలయును.

12. ప్రస్తుతము జరుగుచున్న జమాబంది రైతు లకు ప్రయోజనకారిగలేక కేవలము ప్రభుత్వజమా ఖర్చులు లెక్కచూచుకొనుటకే ఏర్పడినట్లు ఉం దుటచేతను రైతులు రెవెన్యుబ్బందులను అవసరా లను పంటనుఖానే తెల్పుకొనుటకుగాను నవం బరు మాసములో కలెక్టర్లు జమాబంధీవంటి సమా శోషములు ఏర్పరచవలయును.

13. ప్రస్తుతమున్న ఇర్రిగేషన్ బోర్డులను రద్దుపరచి వాటిస్థానే ఎన్నుకోబడిన ప్రజల సల హాసంఘములను ఏర్పరచవలయును

14. పి. డబ్లియు. డి. వారు రైతుల కోర్కె లను మొచ్చుగా మన్నించుటకు గాను రైటుసం ఘప్రతినిధులకు ఆయాగ్రామపంచాయితీలకు నీటి పంపకముమీద సమానహక్కు లుండవలయును.

15 రాష్ట్రమంతటా ప్రస్తుతము అమలులో నున్నట్టియు, మొచ్చు లంచగొండితనమును వృద్ధిపరచుచున్నట్టియు శిరీమాదలింగ్ స్కీమును రద్దు పరచవలయును.

16. రాష్ట్రములో సీటిపారుదల వసతులు ఎచట తక్కువగానున్నవో అచ్చట మొంటనే మైనర్ ప్రాజెక్టులను ఆరంభించవలయును.

17. తుంగభద్రా, భవానీ, సంగమేశ్వర్, మేజర్ ప్రాజెక్టులను తప్పక ఆరంభించవలయును.

18. నీటి పరమ్మతుల కంట్రాక్టులను అయా ఆయకట్టులోని రైతుసంఘములకే యివ్వవల యును.

19. ప్రభుత్వ వివిధశాఖలలో యింతవరకు లంచగొండితనము సాగుచునే యున్నది. దానిని త్వరగా రూపుమాపుటకును ప్రజలచే మొచ్చు గా తొలగించుమని కోరబడిన ఉద్యోగులను మొం టనే తొలగించవలయును. అధమము ట్రాన్స్ ఫరు అయినా చేయవలయును.

(అ) ఋణములు:—

ఋణభారముతో కుంగిపోతూవున్న అసం ఖ్యాకులగు వ్యవసాయదారులకు ఋణపరిష్కార చట్టముతోబాటు ఈ కిందివి ఏర్పాట్లు సత్వర ముగ చేయవలయును.

1. ప్రతి తాలూకాకు నొక ఋణపరిష్కార బోర్డును ఏర్పరచవలయును. ప్రస్తుతమున్న అధి కారములకన్న మొచ్చు అధికారములను సత్వర ముగ, నిర్బంధముగ ఋణ పరిష్కారము చేయు టకు ఈబోర్డులకు కలిగించవలయును.

2. ఋణపరిష్కారచట్టము ప్రకారము తేలిన ఋణాల మొత్తమును ప్రభుత్వమే మాహుకార్లకు తీర్చివేసి నె 1 కి నాటికి రూ 0-4-0 లు కన్న మొచ్చుగాని వడ్డీలతో 40 సంవత్సరముల సమా హాయిదాలమీద ఋణస్థులు తీర్చుకొను అవకాశ ములు కలిగించవలయును.

3. ఇందుకుగాను అగ్రికల్చరల్ డెట్ రెడం పథకాలలో ఒక దానిని ఏర్పాటు చేయవల యును. లోను మొత్తము కనీసము 20 రూపాయి అయినా ఉండవలయును.

4 ప్రస్తుతము భూమి తనఖా బ్యాంకులకు ప్రభుత్వ మిచ్చిన హామీగాని, కనీసము మరి పదికోట్లుకైనను గ్యారంటీ యివ్వవలయును

5. ప్రభుత్వమే రైతులకున్న అ ల లో కొంతభాగమునకు మూచీబడి ప్రభుత్వ దివెంచ ర్లను మాహుకార్లకు యిచ్చి రయితులు దీర్చువా యిదాలపై స్వల్పవడ్డితో తీర్చుకొనే అవకాశాలు కలుగజేయవలయును.

6. ఈచట్టము అమలులోనికి రాకడనుచేత వ్యవసాయదార్లకు మాహుకార్లు ఒత్తిడి మొచ్చ యినది. యితరప్రాపరపతి చెడిపోయినది. అందు చేత గవర్నమెంటు మైవీగ్యాట్లు బేసేవరకు ఈ కుధ్యకాలములో మాహుకార్లు ఋణస్థుల ఆస్తు లను మేలంవేసి కఠినచర్యలవలంబించకుండా 5 సం వత్సరముల వరకయినా కఠినచర్యలనుండి రక్షిం చవలయును.

6. ఇకముందు వ్యవసాయదార్లకు వ్యవసాయ ఖర్చులకు, కుటుంబఖర్చులకు వలయు పరపతి సౌకర్యములు కలుగుటకు ప్రతిగ్రామమున సహా కార పరపతిసంఘములు ఏర్పాటుచేయవలయును.

(ఆ) 1. ఇకముందు వడ్డీరేటు నెల 1 కి నూ టికి రు 0-4-0 కన్న మొచ్చుండరాదని సవ రణ చేయవలయును.

2. కనీసకుటుంబ జీవితావసరములను తీర్చ గల వ్యవసాయ ఆదాయమునిచ్చు భూవసతి మిన హాయించే ఋణములను రాబట్టుటకు స్థిరాస్తిని వేలముగాని జప్తుకానిచేయట్లు సవరణ చేయ వలయును.

3. ఇకముందు కనీసకుటుంబపోషణ చాలని ఆదాయమేరాకట్టి, భూవసతిగల పేదరైతుల భూములను అప్పులతీర్మానమునకై అన్యాక్రాం తము చేయరాదు.

21 అడవులు:—

1. పుల్లరిచేట్లుపూర్తిగా తొలగించవలయును.

2. వ్యవసాయమునకు, ఎరువులకు, గృహాద్య వ్యములకు అవసరమయినకలప, కంప, కట్టె, ఆకు మొదలైనవి. ఉచితముగా తెచ్చుకొనుటకు రైతు లకు, కూలీలకు హక్కుండవలెను.

3. అడవుల, కొండలప్రక్కనున్న గ్రామా దుల వ్యవసాయకుల, పశువుల మేతకై గ్రామము చుట్టూ 2 మైళ్లు దూరములోనున్న అడవులను కొండలను ఉచితముగా మేతమేపుకొనుటకు అన్ రిజర్వుగా వదలిపెట్టవలయును.

4 అటవీ పరిపాలనకు గ్రామపంచాయతీలకు బదిలీచేయవలయును.

అడవుల ప్రక్కన, కొండల ప్రక్కన ఉన్న గ్రామాదులలో నివసించుజనులకు, కూలీలకు వ్యవసాయములను పాడుచేయకుండా అడవిమృగముల బాధతొలగించుటకు ఆయుధములను కొనుక్కొనుటకు లైసెన్సులు వెంటనే యిచ్చుటకు సానిక ధికారులు ఉత్తరవు లివ్వవలయును.

5. పుల్లరికట్టిన రయితులు తమ పశువులను తమ జిల్లాలోనున్న అడవిలో నెన్నటనైనను మేత మేపుకొనవచ్చును.

6. అడవిలో వ్యవసాయమునకుగాని, పెద్ద పెద్ద గృహ నిర్మాణమునకు పనికిరాని కలపకుగాని పనికిరాకపడకుండ చిన్నచిన్న పేకలతో దొరకుచున్న అరణ్యమును పేద రయితులకు, కూలీలకు సాగుకు యివ్వవలయును.

1 ప్రతి గ్రామములోను ప్రభుత్వము సంకల్పించిన పంచాయితీవిధానము ననుసరించి గ్రామ పంచాయితి ఏర్పాటు చేయవలయును.

2. యుక్తవయస్సువచ్చిన ప్రతివారికి స్త్రీ పురుష భేదములేకుండ ఓటింగువాక్కు యివ్వ వలయును.

3. మంచినీటి సౌకర్యములు సాధ్యమైనంతి వరకు అన్ని ప్రాంతములలోను ఏర్పాటు చేయవ లయును.

4. వైద్యసహాయము, అందరికి అందుబా టులో నుండునట్లు వైద్యశాలలను విరివిగా యేర్పాటు చేయవలయును.

5. నిర్బంధ ప్రాథమిక విద్య ఆములులోనికి త్వరగా తీసుకురావలయును.

6 పల్లపుప్రదేశాలలో మలేరియా మొదలగు మన్యపుజ్వరములనుండి ప్రజలను రక్షించుటకు మురుగుపోవు సౌకర్యములు కల్పించుట వలయును.

7. కాష్ట్రమంతటా యొక సమగ్రమైనవిధా నముద్వారా విద్యుచ్ఛక్తిసీ్కములను వ్యవసా యాభివృద్ధికిని గ్రామపరిశ్రమాభివృద్ధికిని తోడ్పడు లాగు సత్వరముగ ప్రారంభించవలయును.

8. వ్యవసాయపు పంటలు, యితరదినుసులు సరియైన ధరలు కల్గియుండేలాగున ఆపైరుపంటలు నిలువచేసుకొనుటకు ప్రభుత్వము గిడ్డంగులు నిర్మించి కో ఆపరేటివ్ లోన్ మరియు సేల్ సొసై టీలను విరివిగా స్థాపించి విక్రయసౌకర్యములు లభించేటట్లు మార్కెటింగు బోర్డులను ఏర్పాటు చేయవలయును.

9. వ్యవసాయక పరిశోధనఫలితములను ప్రతి గ్రామమున విరివిగ ప్రచారముచేయుటకు వ్యవ సాయకపరిశోధన కేంద్రములతరపున ప్రత్యేక ప్రచారక సంఘములను స్థాపించవలయును.

10. కాష్ట్రమంతటా ఒకేతూనిక, కొల మానములను ఏర్పాటుజేయవలయును.

11. వ్యవసాయదార్లు ఒకరి భూమిలోనుండి మరొకరి భూమిలోకి వెళ్లుటకు పబ్లిసదార్లవలెనే సైరుపంటలను నష్టము లేకుండా ఒకరి భూమిలో నుండి మరొకరి భూమికి వెళ్లుటకు ఎట్టి అటంక ములులేకుండా ఏర్పరచాలి.

1. వ్యవసాయ కూలీలకు ఆయాప్రదేశములలో ఉండే పరిస్థితులనుబట్టి కనీసవేతనములు ఏర్పాటు చేయవలయును.

2. మంచినీటివసతులు హెచ్చుచేయవలయును

3 గృహములు కట్టుకొనుటకు ప్రస్తుత ము ప్రభుత్వమిచ్చు సౌకర్యములను మరింత హెచ్చు చేయవలయును.

4 పరపతి సౌకర్యములు కలుగజేయుటకు గాను లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలు హెచ్చు గావించవలయును.

5 వ్యవసాయ కూలీల అప్పులను పూర్తిగా రద్దుచేయవలయును.

6. యుక్తవయస్సువచ్చిన ప్రతి స్త్రీ పురుషు లకు ఓటింగు హక్కుండవలయును.

7. కొన్నిపల్లెలకు కలిపి యొక్క సహకార వస్తువిక్రయాలకు ప్రభుత్వమే యేర్పాటు చేయ వలయును.

8. వ్యవసాయకూలీలకు ఉచిత వైద్య సహా యము అందుబాటులో నుండునట్లుగా వైద్య శాలలు, మెటర్నిటీ వైద్యశాలలు యేర్పాటు చేయవలయును.

9. సాగుకు లాయకుగా ఉన్న బంజరుభూము లను ముఖ్యంగా వ్యవసాయ కూలీలకు సహకార పద్ధతులపై వ్యవసాయముచేసుకొనుటకు యివ్వ వలయును. అందుల కట్టి నజరానా పుచ్చుకో గూడదు.

10. వ్యవసాయ ఖర్చులకు వలయు ప్రథమ పెట్టుబడి ప్రభుత్వమే యివ్వవలయును. అటుపై వాయిదాలపై 10 సంవత్సరములైన తదుపరి వడ్డి లేకుండా వసూలుచేసుకొనవచ్చును.

11. సర్వవిధములగు వెట్టి నిర్బంధసాంఘిక సేవలను నిషేధించి శిక్షార్హులను చేయవలయును.

12. పనిలేని రోజులలో పని కల్పించుటకు ఆయా ప్రదేశములలోనుండు ఉపపరిశ్రమలను ప్రోత్సహించవలయును.

13. వ్యవసాయకూలీ స్వంతపనిముట్లు, నివాస స్థలము, యిల్లు, పశువులను ఎట్టి పరిస్థితులలోను అన్యాక్రాంతముకాకుండా కాపాడవలెను.

14 నిర్బంధప్రాథమికవిద్య సత్వరము ప్రవేశ పెట్టవలయును.

15 స్త్రీ పురుష భేదములేకుండా సమాన పనికి సమానవేతనలు యిచ్చునట్లు కాపాడవల యును.

16 కూలీలందరితరపున సమష్టిగ వ్యవహరిం చుటకుగాను కూలీసంఘమును కూలీలప్రతినిధిగా గుర్తించవలయును.

మహత్తుని ప్రసాదము.

పుంసత్వఖర్జూరపుకాయలు, అమృతతిలా

నపుంసకత్వమును తొలగించి యింద్రియమును ఘట్టిపరచి, దీర్ఘస్కలనము కలిగించి అంగము యొక్క నరములకు శక్తియిచ్చి ఘటులకొలది స్త్రీలతోరమింప శక్తియిచ్చును. 22 కాయలు అమృతతిలాసహా రు 6-0-0 లు పోస్టుఖర్చు వేరు.

రాజవైద్య H M. కమాలుద్దీన్

కాళ్వేటినగరంపోస్టు, చిత్తూరుజిల్లా.

ఉడిపి శ్రీకృష్ణభవన్

కస్సా కెంటు.

153 రాయజీవీధి, నెల్లూరు.

ఇచ్చట చేయువస్తువులన్నియు శుభ్రముగా నేతితో రుచికరముగా చేసి పుంచీయివ్వగలవారము.

వచ్చి భుజించి మమ్మోత్సాహపరచెదరుగాక.

యస్. హనుమంతరావు,
ప్రొప్రియిటరు.

ముంతమామిడి పప్పు

లేక బీడిపప్పు వ్యాపారం.

గుండ్లపల్లి రామయ్యశెట్టి కొమార్డు
శ్రీరాములు

బ్రోకరుపేట, నెల్లూరు.

ఉపాధ్యాయుడు కావలెను.

కేవూరు మజరా యిసకపల్లె గ్రామంలో నూతనముగా నిర్మింపబోవు పంచాయతీ బోర్డు స్కూలుకు ఒక హైయ్యస్సు యెలిమెంటరీగ్రేడు హైస్కూలు టీచరు కావలెను. యోగ్యతలతోటి యీ క్రింది అడ్రసుకు దరఖాస్తులు పంపుకోవలెను.

పాలపాటి పాపిరెడ్డి,
ప్రెసిడెంటు పంచాయతీబోర్డు-కేవూరు,
మహీపతిపాలూరు పోస్టు, ఆత్మకూరు తాలూకా.

తయారైన తెలుగు టాకీలు

సతీ తులసి

శ్రీ మహా విష్ణువు

కృపనడసిన తులసి- హిందూ గృహముల పావనముచేయుతులసి పవిత్ర చరిత్ర ఇది. బృందతులసి ఎట్లయ్యెనో వీనుల విందుగా విని కన్నుల పండువుగా చూచుటకు పుణ్యప్రదమైన అగ్రగణ్యమైన తెలుగు టాకీ పిల్మ్.

చిత్రనళీయం

నలదమయంతి

నలభీమ పాకముగా తయారైన నాణ్యమైన తెలుగుటాకీ.

మోహగాధలలో మేల్మి బంగారము. నటీనటకులు నవరత్నములు:

మాధవపెద్ది—
అద్దంకి —
శ్రీరంజని—

అద్భుతముగా రసవంతముగ నటించిరి.

నలదమయంతికిసాటి-
నలదమయంతియే—

వేమస్ ఫిలిమ్సువారి

పెంకటేశ్వర మహాత్మ్యం

For Booking Apply to;—
SREE RAMA FILMS LTD. NELLORE.

జవిళాందార్ల-
విడ్డూరపాలన.

—చిత్రగుప్తుడు.



మూతి కళ్లాందీసి - ముడ్డికిబెట్టి
ధాడెత్తమంటావు - తన్నుతుంటావు.

అవ సవ్యపు సవారి - అదిఎట్లుసాగు?
ఈలోకమర్యాద - ఎరుగనివాడ

వేవూరు పాంథుడా! - ఎక్కడివాడ
వేమార్గమునబోదు - వేదిగమ్యంబు?

కాల హాయమా ముందు _ గతిపోవుచుండె
వెను దిరిగి కూర్చుంటి - వేటి మర్యాద?

నీ గుట్టమొకవంక - నీవొకవంక
నీదృష్టియొకవంక - నీవొకవంక

నీవారలొకవంక - నీవొకవంక
నీ పయన మొకవంక - నీవొకవంక.

నోటినట్రుము; మంచి - మాటయేరాదు.
దారి తోడా లేదు - తన వారులేరు

తలతిక్కవూహలు - ధర్మభంగాలు
కడు వక్రమార్గలు - దుడుకు తనాలు.

కనులున్నవిజ్ఞులే - కళవళపడెడు
ఈకాళరాత్రిలో - నీవంటి శుద్ధ

పుట్టంధుడీదారి - నెట్టుపోగలడు?
సాహసంబేగాని- సాగదుదారి.

అదిగాక నీగుట్టి - మసురసురనుచు
సొక్కుచు సోలుచు - సొంగవేసెడిని.

ఎన్నడైనామేత - యే బెట్టలేదు.
మాలీజులేదు ఆ - మాటె వినరాదు.

ఇన్నాళ్లనుండినీ - వెక్కుతుండినను
దానిపైశ్రద్ధ చిం - తాకంతలేదు.

దానికి భక్తి అం - తకుమున్నె లేదు.
ఇరువురి అన్యోన్య - మిమాదిరేబ్బె?

ఈగట్టమును - ఇక నెక్కబోకబ్బి!
ఏ సుమూర్తాననో - తోసిపోతుంది.

నీదారిపయనంబు - నింతతోనిలుపు
తప్పగాలిలోనావ - తర్లించగెవరు.

ఇంతకాలమునీకు - ఎంతజెప్పినను
విన్నావుగాన వి - వేకత చేత.

ఇకసాగదోయన్న! - ఇకసాగదయ్య!
దిగవయ్య గుట్టాన్ని - దిగియెమాటాడు.

భావవ్యాహము.

(గుట్టం వెంకటనుబ్రహ్మాణ్యం)

పట్టణము ఁగ్రొత్తసొచ్చిన పల్లెకాపు
పోల్కి భావ వీథీవ్యూహమునఁ దగులొ
నియెను దిక్కు తెలియక నా నెమ్మనమ్ము
ముందు వెనుక లెఱుంగదు, సందుగొందు
లఁబడు, నాఁగుఁ జతువ్వథుల నలపుగొను
చుట్లు తిరుగును, సంశయించును సమస్త
ము, నదరు, బెదరు, నేమఱపునఁ జరించు.

కాని మరలఁ దొంటివలె సుగమపరిచిత
సంకుచిత సీమఁ బ్రాక్తనాచార పర్ణ
శాల స్థిర నివాసము గొనంజాలదు, నవ
నవ సమున్మేష జీవలోక విరహాము స
హింపఁ జాలదు, గిరిగీచి యిడియ విపుల
యనిన నమ్మఁజాలదు, తృప్తినెనయఁ జనదు.

విడిది కుదురుఁగుదురక పోయెడిని గాక
భృతి గలుగుఁగలుగదు గాక, బెట్టిదంపు
టిడుమ లొదవుగాక, విధియు యెదురునిల్చు
గాక, వెన్నాటు పాటిలఁగాదు మదికి.

నాణ్యతకు, చొక్కకు, చక్కదనానికీ పేరెన్నికగన్న

TRADE MARK



BTN

House for Guaranteed Soverign Gold Jewellery &
Pure Silver wares.

విలేజి పోస్టమెన్ వేడుపు.



అబ్బా!!

ఈ జమీందారైతు పత్రికల్తో చచ్చిపోతున్నామయ్యా!

ఊరూరికి ఒకటి తగిలించారు. అంతకుముందు పల్లెలకు పోయినా పోకున్నా సరిపోతుండిందిగాని యిప్పుడో ప్రతి వూరికి చచ్చినట్లుపోయి తీరాలె.

ఈబాధపడలేకనే మెయిలు కార్టర్లు కొంత కుంభకోణం చేస్తున్నారు—

కొరవా సరవా మేం జేస్తున్నాం—

ఇదీ! దీనికి మందు—

మనోహరమైన
ఆధునిక తమిళ
చిత్రరాజం. *

భక్తవిహార

దైవ. వి. రావు.
డైరెక్టరు

ముఖ్యపాత్రలు.
దైవ. హెచ్. రావు, బి. ఎ.
వసుంధరాదేవి గారలు.

విద్వాన్ శ్రీనివాసన్
యల్. నారాయణరావు
యం. ఆర్. దొరైరాజాగార్లు
కూడా పాల్గొనుచున్నారు.

స్టూడియో:
న్యూస్టోన్ స్టూడియోస్
కీల్పాకు - మద్రాసు.

టెలిఫోను 8331

టెలిగ్రాం: కామధేను.

చింతామణి పిక్చర్స్ - లిమిటెడ్,
166. రాయపేట హైరోడ్,
మద్రాసు.

ఓడియన్ రికార్డులపై "భక్తవిహార" పాటలకు నిరీక్షించండి.

పల్లెటూళ్ళు - పార్టీలు.

—సంగం జానికిరామయ్యగారు,
బి.ఎ బి.యల్,

పార్టీలు:—

ఈమాట ఈ వ్యాసంలో ఇంగ్లీషుమాటకాదు. ఇది తెనుగుమాట. ఇంగ్లీషులో పార్టీలంటే పొలిటికల్ పార్టీలని సమాజంగా అర్థమవుతుంది. గ్రామస్థులలో పార్టీఅంటే గ్రామాల్లో నివసించే జనసముదాయంలో ముఖ్యులలో వ్యక్తిద్వేషాల్వలవల్ల ఏర్పడ్డ కక్షలన్నమాట. ఈగ్రామ పార్టీలను ఉదరు పార్టీయొక్క గమనాగమనమునుబట్టి Velocity) మూడు రకాలుగా భాగింపవచ్చు. అందు సహిత రైటింగు పార్టీ మొదటిరకం. ఇది పరమోత్తమైన విషయం. రెండవరకం సివిల్ వ్యాజ్య సమేత చిల్లర క్రిమినల్ కేసులపార్టీ. ఇదిమధ్యమం. ఇక సామాన్యతరగతి కృష్ణా గోదావరి తరంగిణుల మోస్తరుగా ప్రక్కప్రక్కగా రెండు పార్టీలు ప్రవహిస్తూయుంటవి. అప్పుడప్పుడు కోపవీక్షణములను మార్చుకుంటూవుంటవి. దీన్నే ఇంగ్లీషులో armed neutrality అంటారు. అంటే మీసాలు దువ్వే పార్టీలన్నమాట. సమాజంగా మూడవరకంలో పారంభమై మొదటి రకాని కొస్తవి పార్టీలు.

ఈలాంటి పార్టీలు ఇందుగల దనము లేదనము సందేహము లేక ప్రతిగ్రామంలోనూ కాస్తో కూస్తో వుండనే ఉంటాయి. భరతఖండం గ్రామ భూయిష్టమైన ఖండమంటారు. (Continent of villages) కాబట్టే దేశం వృద్ధిగావాలంటే గ్రామం వృద్ధికావాలి. గ్రామ పునర్నిర్మాణమనకు అవరోధాకారక్యపట్నసీమాల్లో కాఫీతోటల్లలో పాటుపడేవాళ్లంతా ముఖ్యంగా గమనించవలసిన విషయం.

ఇటీవల మన దేశంలో ప్రజ్వరిల్లిన రాజకీయ వికాసం కూడ కాస్తో కూస్తో ఈ పార్టీల వృద్ధి చేసింది. ఒక గ్రామంలో ముఖ్యుడైన ఒక రెడ్డిగారు ఎలెక్షనులలో కాంగ్రెసుకు సహాయము చేస్తున్నాడనుకోండి. ఆగ్రామమంతా సమాజంగా ఆరెడ్డిగారి మాటనే అనుసరిస్తుంది. మరియొక అభ్యర్థి ఆగ్రామంలో మరియొక రెడ్డిగార్ని ఆశ్రయించడం "నీవు మాగ్రామ రెడ్డివి కావా" అని ఉద్బోధించడం, అమాత్రం చేతనే సదరు రెడ్డి సహాయం చేస్తానని మాట యివ్వడం. పిమ్మట ఉభయ రెడ్లు గ్రామాల్లో కాటిల్ బ్రెయిన్ పాస్ లక్ష ప్రకారం కాన్వాసింగు ప్రారంభించడం, ఎలెక్షనులు గడచి పోవడం, తర్వాత ఈ రెడ్డిగారు ఆ రెడ్డిగారు తన్నుకచావడం జరుగుచుంటుంది. పార్టీలు లేని గ్రామాల్లో ఈ ఎలెక్షనులు వచ్చి పార్టీలు కల్పించాయి. ఉన్న ఊళ్లల్లో ప్రజ్వరిల్ల జేశాయి. పార్టీలు నసిస్తేనేగాని గ్రామాల్లోఅభివృద్ధికి అవకాశం లేదు. నశించాలనంటే ఎకారణం చేతనైతే ఇవి ఉద్భవించాయో ఆకారణం నసింపు కావాల.

గడుసుపల్లె చరిత్ర కాస్త విచారిస్తాను—

గడుసుపల్లె అనే గ్రామంలో దాదాపుకి 8వేల జనులున్నారు. అందరికి ఇంచుమించుగా వ్యవసాయమే వృత్తి. వ్యవసాయానికి పనికొచ్చే పొలాలు దాదాపు 1500 ఎకరాలున్నాయి. రెడ్డిగారికి అందులో 500 ఎకరాలు. ఈరెడ్డిగారి కుటుంబములో రెండుపాయలు. అంటే- కంపోజిటు కుటుంబము. అంటే కంపల్సరి సంబంధీకుల కుటుంబమున్నమాట. వీరి తాతుర్ని వారి కొడుక్కు, వారి తాతుర్ని వీరి కొడుక్కు ఈ గ్రాగుజడ తరానికి ఒక గణుపు చొప్పున సాగుచుంది. మన కథాకాల మప్పటి జడ పిరుగులు దాటింది. రెండవ కుటుంబం నాయుడు గారిది. దాదాపు 200 ఎకరాలు భూమి. తర్వాత 100 యకరాల వాహయిద్దరు రెడ్లు మిగిలిన వారంతా చిల్లర రైతులు. గ్రామంలో దాదాపు 8 వంతు జనానికి భూములు లేవు. అంటే క్రయ విక్రయాలు లేని బానిస లన్నమాట

రెడ్డిగారే గ్రామమునసబ్ అవగా గ్రామ జీవితనిర్మాణ్యంలో ఒకపెద్ద Dictator అన్న మాట. సివిల్ క్రిమినల్, రెవిన్యూ మొదలైన యావత్తు అధికారం ఇతనిజే. ఇతనిమాటంటే రాళ్ళాజ్ఞ. సమస్త భూతకోటులు శిరసావహించవలసిందే లేకుంటే శిక్షతప్పదు. గ్రామానికి తలచుగా తగిలే చిన్నఉద్యోగస్తులుకూడా రెడ్డిగారిమాట జవదాటడానికి వీలులేదు. ఆగ్రామ సమీపపట్టణాల్లోవున్న పోలీసు సబ్ ఇన్ స్పెక్టరుగారికి రెడ్డిగారు బహిప్రాణం. సబ్ ఇన్ స్పెక్టరుగారు గ్రామంవచ్చారంటే పొట్టేలు లెగవలసిండే. రెడ్డిగారి కటాక్షవీక్షణం సోకిన కూసీ కూడా సహజమరణంగా మారిపోతుంది.

నాయుడు గారికిన్నీ, రెడ్డిగారికిన్నీ బాహ్యానికి స్నేహం. గ్రామంలో ఏతగాదా వచ్చినప్పటికిన్నీ, నాయుడుగారు లేండరెడ్డిగారు తీర్మానం చేయరు. అంటే నాయుడుగారి అభిప్రాయం చలామణి అవుతుందనికాదు. పాలసీ కోసం.

ఇట్లావుండగా అసెంబ్లీ ఎలెక్షన్ వచ్చింది. తహశీలుదారుని వారు జస్టిసుపార్టీపై అభిమానం కలవారగుటవల్లనూ జస్టీసుపార్టీ అధికారంలో ఉన్నందువల్లనూన్నా, పానగల్ రాజాగారు రోడ్డున పోవుచున్నప్పుడు రెడ్డిగారు వారిని సాష్టాంగం చూచి వుండడాన్నిబట్టిన్నీ, పైగా తనభావమరది జిల్లాబోర్డుమెంబర్ కంట్రాక్టరు అగుటవల్లనూన్నా, జస్టీసుపక్ష అభ్యర్థికి రెడ్డిగారు మాట ఇచ్చినందువలనూ, తనవకీలు అంతటివాడే జస్టీసుపక్షంలో పని చేయుటనుబట్టిన్నీ, రెడ్డిగారు జస్టీసుపక్షం ప్రతినిధిగా సహాయకారివైరు. అంటే రెడ్డిగారి సినారియో స్వరూపమైన గ్రామమంతా అయిందన్న మాట.

ఇక జస్టీసుపక్షఅభ్యర్థికి పోటీచేసే అయన కమ్మ ఈయన సోషలిస్టు. గడుసుపల్లె గ్రామంలో వున్న నాయుడుగారి సమీపబంధువు సదరు కమ్మఅభ్యర్థికి సహాయంచేస్తున్నాడు. ఒకానొకదినం గ్రామంలోకి దుమ్ములురేపుతూ ఒకకార

వచ్చింది. వచ్చి నాయుడుగారివాకిట నిలచింది. కాయలోనుండి కమ్మకాండిడేటుగారున్నూ, వారికి సహాయకుడున్నూ, మననాయుడున్నూ, కాయలోనుండి దిగి నాయుడుగారి వాకిటలోనికి వెళ్లి కారు. నాయుడుగారింట్లో కుర్చీకూడాలేదు. నాయుడుగారే ఒకమంచాన్ని దుమ్ముదిదిల్చి వాకిట్లోవాల్చి దుప్పటిపరచి కూర్చోబెట్టారు. తోడుపెండ్లికొడుకు ఎలెక్షన్ ఉపన్యాసం పాగించారు. కాండిడేటుగారితో ఈ నాయుడుగారి కుటుంబం బహు పురాతనమైనదనిన్నీ గాని కుమంతా వారి ఆదుపాజ్ఞలలో ఉన్నదనిన్నీ ఇత్యాది ఎలెక్షన్ బొంకులు బొంకినాడు. అభ్యర్థిగారు స్వయంగా తనకోరు తానే తెరచి మాకు దేవుడు కూడు గుడ్డ ఇచ్చాడు, మీ ఇంటికి కూడు గుడ్డ పెట్టమనిరాలేదు, ఒక్కమాట సహాయంకోసం వచ్చాము, ఏదో కొంచెంకులం ఒకటి ఉన్నదనిపించండి, అని చెప్పి పార్టీకి అంకురార్పణచేసి వెళ్లారు.

ఈ సంగతంతా రెడ్డిగారికి వెంటనే తెలిసింది. రాత్రి భోజనాంతరం గ్రామంలో ఉండేటటువంటి ఓటర్లను నాన ఓటర్లను యావన్మందిని రెడ్డిగారుపిలిపించారు. నాయుడుగార్ని పిలిపించలేదు. మరుదినం నాయుడుగారి గృహాభరిభాగంలో కొంతమంది రోమక సామ్రాజ్యంలో కిరస్తాని వాళ్లమోస్తరుగా పాత్రాలు పిడికిట్లో పెట్టుకొని రహస్యంగా చేరారు. వాళ్లందరూ ముఖ్యంగా కమ్మవారు. ఇక పార్టీ వెరిగిపోతుంది. నాయుడు పార్టీ ఒకటి. రెడ్డిగారిపార్టీఒకటి. బహుళసంఖ్యాకమైంది. నాయుడుగారిపార్టీ మైనార్టీపార్టీఐనా ఫరవాలేదు. నాయుడుగారికి రెడీఇన్‌ఫ్లుయన్సుఉన్నది నాయుడుగారి పార్టీఅనుచరులపై రెడ్డిగారిపార్టీ వారి బుణదాతలదావాలు, వీరువారిపై దావాలు, జప్తీలు బహుజోరుగా జరుగుతున్నాయి. బాకీలు ఎగగొట్టడానికి ఉభయపార్టీలు ఇన్‌సాల్వెన్సీ పెటిషన్‌లు పెట్టుకున్నారు. ఇంతకూ ఎలెక్షన్ కాలంలో పోలింగులో కలరా వున్నందున ఓటర్లు అట్టే కాస్తిమంది వెళ్లలేదు.

ఒకదినం వర్జంచేత సకాలానికి వంటచేయలేదని ఒకభర్త భార్యనుకొట్టాడు. అనిర్భాగ్యపు భర్త నోటు నాయుడుపార్టికిచ్చాడు. రెడ్డిగారు వానిభార్యను రావించి ఓదార్చి మేజస్ట్రీటు కోర్టులో చంపవచ్చాడని నరకవచ్చాడని సెక్షను పై సెక్షన్ తగిలించి తెలిసిన పోలీసుచేత దావా చేయించాడు. నాయుడుగారు భర్తచేత ఆమనిషి తనభార్యకాదనిన్నీ, తాను కొట్టలేదని ఇదంతా రెడ్డిగారి కుట్రాగమని వాదంపెట్టారు. రెడ్డిగారు భార్మతరపున సాక్ష్యంవస్తే అయన్ను "నీవు క్రాగుతావుకదా, నీవు ముండ వున్నది కదా" అనే భూతైనప్రశ్నలు వేయడానికి స్పెషల్‌వకీల్ను పెట్టించి అడిగించాడు నాయుడు. మాజస్ట్రీటుగారు సీనియర్, అనుభవజ్ఞుడు కావడంచేత ఫిర్యాదికి ముద్దాయి భార్యకాదని తీర్మానించి కేసుతోసివేసి ఫిర్యాదికే జుల్మానావేసాడు. దాంతో రెడ్డిగారికి కోపం పూర్తిగా తలకెక్కింది. నాయుడికి తగినశాంతి చేయాల్నని తీర్మానించాడు. తనస్నేహితుడైన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును ఆశ్రయించాడు. నీవేతప్ప ఇతఃపరం బెరుక" అని వాపోయాడు. ఇన్‌స్పెక్టరు వారు చేయిపూర్తిగా తడిచేసుకొని పాట్టేల్ని దొంగలించాడని నాయుణ్ణి ఒకానొక ముహూర్తంలో అరెస్టుచేసి గ్రామంలో సంకెళ్లతో పట్టుకెళ్లాడు. అయితే కేసుపెట్టలేదు లేండి.

నాయుడు తనకోపం గుల్లయినాసరే రెడ్డిగారికి తగినప్రతీకారం చేయాలని నిగపటిచుకొని అదే పోలీసుఇన్‌స్పెక్టరును శరణుజొచ్చాడు. సబ్ ఇన్‌స్పెక్టరు వారి రెడ్డిగారిని అరెస్టుచేశాడు. పైఅధికారులహుకుంపై. నాయుడుగారికి వుల్నే గ్రామంలో నడిపించి కాణాటు తీసుకెళ్లాడు. చివరకు మిత్రప్రణయాన్ని ఒప్పరికింపజాలక ఉద్యోగమైనాపోనీ "మరేమైనగానీ" అని వదిలిపెట్టాడు కొండంతసుండెతో. పార్టీ స్పిరిటుతో గ్రామాన్నంతం ఊగ్గిటూపుతున్నది.

గ్రామంలో ఒకఆచారం ఉన్నది. బ్రహ్మోత్సవానికి రెడ్డిగారు చలువపందిలివేసే ఆచారం. ఆ ఆచారం ప్రకారం రెడ్డి చలువపందిలి వేసాడు నాయుడుగారుకూడా వేశాడు. దేవుడుకూడా. రెడ్డిగారిపార్టే కాబట్టి నాయుడుగారి పందిట్లో దిగలేదు. వారింట నైవేద్యం తీసుకోలేదు. ఆరాత్రే రెడ్డిగారివాకిట్లోని చలువపందిలి తనుల బద్దలు. సంవత్సరంలోపల గ్రామంలో ఆరువారగుదావాలు, 40 ప్రామిసరీనోటుదావాలు, 18 క్రిమినల్ కేసులు, దాఖలైనవి. సబ్ ఇన్‌స్పెక్టరు నిష్పాక్షికంగా ఇరుపార్టీలను సమానదృష్టితో చూచుచు, ఇరుపార్టీలపై కేసులు పెట్టుచు, తొలగించుచు, అరెస్టుచేయుచు, రిలీజుచేయుచు, సవ్యసాచిత్వం జరుపుచున్నాడు.

కుమ్మరి అనులో బూడ్డివిషయం తగాదా వచ్చింది. కుమ్మర సోదరులు తగులాడారు. పెద్ద రైటింగు జరిగింది. ఒక్కప్రాణికూడా పోయింది. పోలీసువారు రైటింగు కేసు పెట్టారు. ఇరువార్ని 70 మందిని అరెస్టు చేశారు. ఉభయ పార్టీలకును కలసి 20 వేలు నష్టం. నాయుడు గారింటికి అధికార్లు రాసాగారు కుర్చీలు టేబిల్లు కాఫీలు, ఫలహారాలు కప్పులు సాసర్లు మొదలు గాగల నాగరక చిహ్నాలు నెల కొల్పబడ్డవి. నాయుడుగారి వద్దనున్న 20,000 రూపాయలు ఖర్చు కావడమేగాక 10 వేలు అప్పు కూడ బడ్డాడు. రెడ్డిగారిది ద్రవ్య సంపన్నమైన కుటుంబము కాగు. 50 వేలు అప్పు బడ్డాడు. రాతి క్రిందికప్పలవలె కుప్పతీవనంచేయు వైశ్యగణం తారాజువ్వల వలె వైకి లేచారు. పెద్దశెట్టిగారి పెద్ద కుమార్తె వివాహానికి 15 వేలు ఖర్చు పెట్టి అఖండ వైభవంతో జేశాడు. రెడ్డిగారి అస్తంతా అతనికి దనఖా. రెడ్డిగారు స్వయంగా మందలవుండి గ్రామంలోని పాటకజనం చేత అష్టాది పెట్టివాకిరి చేయించాడు. పార్టీకి ముందుగోబ్బల్లో పెద్దశెట్టికి రెడ్డిగారి సముఖానికి పోవడానికి దొమ్మలు లేవు. ఇప్పుడు పదికి పదిహేనుసార్లు రెడ్డిగారు స్వయంగా పాదచారియై శెట్టిగారి వద్దకు వెళ్లుచున్నాడంటే ఎగరైనా నమ్మితారా. కొందరు రాజీ ప్రయత్నాలుకూడా చేశారుగాని, కిరోసిను మంటలో పోసిన నీళ్లవలె పార్టీని మరి కాస్త ప్రజ్వరిల్ల చేసినవి. ఉభయ పార్టీల వకీళ్లు నూతనగృహాల్ని నిర్మించారు. సబ్ ఇన్‌స్పెక్టరు వారు భార్య పేరుతో రు 40000 లు అసిని స్వయంకొన్నాడని రూమరు అబద్ధమని అఫియల్ రిపోర్టు ఇస్తుండగా నాయుడు పార్టీకి తడిభుజం

మలావుండి కరణం గారిని ఒక రాత్రి ఎవరో పొడి చేశారు. రెడ్డిగారు వారిపార్టీ ముఖ్యులు ముద్దయిలయ్యారు. రుజువు లేదు. అప్పలిచ్చేవారు లేరు. ఖర్చు శాస్తిగా కావాలి. ఎందులోనూ చిల్లరలేరాలు పనికిరావు. ఇంట్లోవుండే బంగారంతా పెద్దశెట్టికొస్తున్నది సగంధరకు. షరాబు కారణీకుతో. ఆ పెద్దశెట్టిగారి తమ్ముడు నాయుడుగారికి పెట్టుబడిదారు. వారున్నూ ఐశ్వర్యవంతులయ్యారు. అక్కన్న మాదన్న గార్లకంటె ప్రతిభావాలురు ఆగ్రామంలో ఇద్దరు బ్రాహ్మలున్నారు. వారిద్దరు అన్నదమ్ములు. అంతర్యంలో ఇద్దరూ సౌహార్దంతో ఉన్నా బాహ్యానికి ఒకర్నొకరు విరోధులుగా నటిస్తూ ఒకర్నొకరు బూతులు తిట్టుకుంటూ చెరియొక పార్టీలోచేరి చెరి పదివేలు గడించారు.

విజిలెన్సుకమిటీలో పోటీ సివిలుదావావలన వచ్చింది. జిల్లాలోగాని తాలూకాలోగాని ఏ పోటీవచ్చినా గడుసుపల్లెలో పార్టీ యుద్ధావసరంలో వసంతవచ్చేట్లు. ద్రోహుపడ్డ పార్టీ చెట్లన్నీ చిగిర్చేవి. ఈవిధంగా బాహాబాహి ముష్టాముష్టి పార్టీయుద్ధం 5 వర్షాలు ఎడతెరిపి లేక జరిగింది. కాంగ్రెసుఉద్యమం వచ్చింది. రెడ్డిగారు గ్రామమునసబ్ కాబట్టి గవర్నమెంటు పార్టీక్రింద లెఖ. కాబట్టి నాయుడు గారు ఖద్దరు ధరించడం మొదలెట్టారు. పిమ్మట నాయుడుగారిపై నాన్‌కోఆపరేషన్ కేసులు. కాంగ్రెసు వాలంటీర్లకు అన్నంబెట్టాడనీ ఖద్దరు వేసుకున్న వారికి మంచినీళ్లు ఇచ్చాడని. అట్లే రెడ్డిగారిపై కూడా నాన్‌కోఆపరేషన్ కేసులు. రెడ్డిగారికి గ్రామమునసబ్ పనిపోయింది. పార్టీలు నూత్న చైతన్యంతో చెలరేగుచున్నవి. గ్రామంలో కల్లుసారాయిలాలఖర్చుకు మేరలేదు. కల్లంగడిపాట 30 రూ॥ల నుండి మూడువేలకులకు పెరిగింది. స్వంతడబ్బుతో తాగలేకపోతే పార్టీనాయకులు బయటకువచ్చారంటే కత్తికర్రలతో చెరి ఇద్దరైనా అంగరక్షకులు తయారు.

ఒకరోజు ఇరుపార్టీనాయకులు తమతమ అంగరక్షకులతో గ్రామరచ్చవద్ద కలిసారు. నాయుణ్ణి చూచిగరోషాభ్యాసమంతా ధనడిచింది. రెడ్డిగారు ఉమ్మిశేశారు. నాయుడుగారికి తల కొట్టినట్లైంది. తప్పత్రాగియున్న అనుచరులిద్దరు మెడలు కరుచుకున్నారు. నాయుడుగారి అంగరక్షకుడు రెడ్డిగారితలపై ఒకదెబ్బ వేసాడు. దాంతో రెడ్డిగారు కూలారు. ఈసంగతి భోనభోంతరాళం నిండింది. రెడ్డిగారితలమనిషి నూరుమంది జనంతో నాయుడుగారింటిమీదికి నాయుడుగార్ని కుమ్మంకడనే పూర్వం ఎలెక్షన్‌వారికి వేయబడిన మంచమున్న ప్రదేశంలోనే కూనీచేశారు. రెండుశవాల్ను డాక్టరుగారు ఒకరోజే తోసి పరీక్షించారు. ఉభయులు ఒకరొకరుకొట్టుకొని మరణించారని క్రొత్తగ్రామ మేజస్ట్రీటుగారి రిపోర్టు. సెట్టిసోదరులు ఇరువురు రెండు కుటుంబములపై దావాలుచేసి చవుకధరలకు ఆస్తులను ఏలంపాడారు. నాయకులైన ఇద్దరునాయకులకు చిన్నపిల్లలున్నారు. వారు బళ్లో తరుచుగా తగవులాడుచుంటారనిన్నీ, బళ్లోపిల్లల్లోకూడా రెండుపార్టీ లున్నాయనిన్నీ, ఉపాధ్యాయుడంటాడు. కాని ఇది అతిశయోక్తి యని నామనవి.

* * *

ఈపార్టీచరిత్రను పరికిస్తే ఇందుకు కారణాలు లేకపోవు. మొదటికారణం అజ్ఞానం. విద్య జాస్తిఅయ్యేకొద్దీ మానవులదృక్పథం విశాలమవుతుంటుంది. దృక్పథం విశాలమయ్యేకొద్దీ అహంకారం తగ్గుతుంది. నిమ్నోన్నతభావాలు నశిస్తాయి. కాబట్టి విద్యవిరివిగా వ్యాప్తంకావాలి.

ఈవిద్య గ్రామాల్లోనేకాదు, అంతటా వ్యాప్తికావలెను. ఎలెక్షన్లలో పాల్గొనే దేశనాయకులలో కొంచంకూడా తప్పులేదు. ప్రత్యేకప్రకటను పాత్రంగాని ఏఅర్హతలేకపోతే కులమే శరణ్యమవుంది. నేను బ్రాహ్మణ్ణి నీవు బ్రాహ్మడివి, నేనురెడ్డిని నీవురెడ్డివి, అనే ఆర్గుమెంటు ఒకటే మిగులుతుంది. ఇది ప్రతివాదంలేని వాదం. దీనికి జవాబులేదు. దీనికి మహాబుద్ధులుకూడా తలయొగ్గవలసిందే. ఎలెక్షన్లో నిలిచే కాండిడేట్లను కాన్వాసుచేసేవారికి నామనవి ఏమంటే మానవునియొక్క Paser instincts కు అపీలుచేయవద్దు. తమతమ తృటిలో అయిపోతుంది నాము నాటిన నాగరికముయొక్క మాత్రం నవదిన ప్రవర్ధమానమై లోకనాశనానికి కారణమౌతుంది.

ఇక చట్టాలు నిర్మించేవారికి ఒకమనవి. ఏపక్షానికి చెందిన ఏకాండిడేటయినా, ఏకాన్వాసరైనా అంటే ప్రచారకుడైనా కులం పేరెత్తినా కులంపేర ప్రచారంచేసినా ఆరునెల్లకఠిన శిక్షకు పాత్రుడుకావాలని ఒక శాసనాన్ని చేయండి.

గ్రామాల్లో కోఆపరేటివ్‌సొసైటీలు ఫారెస్టు పంచాయితీలు పంచాయితీబోర్డులు కోర్టులు మొదలుగాగల సంస్థలు పెట్టేటప్పుడు బహుజాగ్రత్తగా ఎలెక్షన్‌జ్వరం వివమించి ప్రలాపన (Delirium) స్టేజికి రాకుండేటట్లు సంగతి సందర్భాలను ఎరిగి ప్రవర్తించవలసివుంటుంది. Statistics కోసం మాజిల్లాలో ఇన్నిపంచాయితీలున్నాయి అని చెప్పుకోనేకోసం ఈ పంచాయితీసౌధాల్ని స్వల్పగుణావర్ధనాలపై నిర్మిస్తే త్వరలోకూలుతాయి. కూలడమేగాక క్రిందపడి కొందరు మహాశయులుకూడా మరణిస్తారు. ఇంకోమనవిఏమంటే, ఎలెక్షన్ కాన్వాసింగంతా Lic nsed Can vassors చేతనే జరిపించవలెను. తగిన విద్యాబుద్ధులుకలిగి Public Service Commission వారిచేత పట్టాలు పొందబడిన వారికి మాత్రమే ఈఅధికారం ఇవ్వవలెను. మిడిప్రచారాన్ని శిక్షించవలెను.

వ.రా:— (ఇందు వివరింపబడినది ఏగ్రామచరిత్రకాదు. ఇందులోని వ్యక్తులంతా ఊహాజన్యులే)

మలేరియా!

అనేక వేలమందివాడి సుఖించినది. అనేకమంది డాక్టర్ల చేమెప్పుపొందినది. క్వయినా కలియని ఈ దివ్యౌషధమును వాడి మూడు దినములలో ఆరోగ్యవంతులు కండు.

ఆయుర్వేద నికేతనం.

నిడదవోలు, ప॥ గోదావరి.

మద్రాసు బుణాలచట్టం.

ప్రభుత్వపు వివరణ

వైశాయిగారి అనుమతిపొంది ఇటీవల చట్టమైన బుణముల విషయాలోని ముఖ్యాంశాలను సారాంశరూపమున మద్రాసు ప్రభుత్వంవారు ప్రకటిస్తూ, రైతులు వీటినించిది అర్థంచేసుకొనకలేనని, వీటిలోనినిబంధనములు తెలియకపోవడంవల్లగాని ఏమరపాటువల్లగాని వీటిద్వారా తమకు లభించే సౌకర్యాలను కోల్పోవరాదనీ, హెచ్చరిక చేస్తున్నారు—

చట్టం 1938 మార్చి 22 వ తేదినుండి అమలుకు వచ్చును

ప్రభుత్వంవారు ప్రకటించిన చట్టసంగ్రహం ఈదిగువ ఇవ్వబడింది.

చట్టంయొక్క ఉద్దేశ్యములు.

బుణగ్రస్తులైన రైతుల బుణభారాన్ని తగ్గించి వారికి సహాయంచెయ్యడం ఈ చట్టంయొక్క ఉద్దేశ్యం ఈఉద్దేశ్యాన్ని ఈచట్టం త్రివిధంగా సాధిస్తున్నది (1) చెల్లించవలసిన బుణమొత్తాలను తగ్గించడంవల్ల (2) ఇక ముందిచ్చే బుణాలకు ఇంతకన్న ఎక్కువవడ్డీ పుచ్చుకోరాదని నిర్బంధించడంవల్ల (3) జమీందార్లకు ఇనాములకు ఇతర భూస్వాములకు, రైతులు వీరికిందవ బాకీపడియున్న మొత్తాన్ని కొన్నిపరిమితులలోపల రద్దుచెయ్యడంవల్ల.

బుణమొత్తాలను తగ్గించడం.

రైతు బుణాన్ని ఈచట్టంలో రెండుగా విభజించారు. (1) 1932 అక్టోబరు 1 వ తేదికి ముందు తీసికొన్న అప్పులు (2) అదే తేదికి తరువాత తీసికొన్న అప్పులు - ఈరెండు విధాల అప్పుల విషయంలోను ఒకటే సౌకర్యాలను రైతులకు చట్టం కలుగ చెయ్యటంలేదు.

1932 అక్టోబరుకు 1 వ తేదికి ముందు తీసికొన్న అప్పులు.

1932 అక్టోబరు 1 వ తేదికి ముందు తీసికొన్న అప్పుల విషయంలో రైతులకు కలుగజేస్తున్న సౌకర్యము లీక్రిందివైయున్నవి.

(1) ఇట్లాంటి అప్పులపైన 1937 అక్టోబరు 1 వ తేదీ వరకు లెక్క చేస్తే వడ్డీ క్రింద ఇంకా ఎంత చెల్లించవలసి యుండునో ఆమొత్తం అంతా పూర్తిగా రద్దగుచున్నది. అనగా చెల్లించ నక్కరలేదు. అసలు పూర్తిగా చెల్లిస్తేచాలు. అసలుకింద ఇంతవరకే చెల్లించియుంటే అసలులోని మిగతాను చెల్లిస్తే చాలును

(2) అసలుకింద చెల్లించిన మొత్తంగాని, వడ్డికిందచెల్లించిన మొత్తాలను కలిపితేగాని అసలుకు సరిపోయ్యేటట్టయితే బాకీ తీర్మానంయైనట్లే. ఇక నొక పైసా ఏనా చెల్లించ నక్కరలేదు.

(3) అట్లాకాక, చెల్లించిన మొత్తం అసలుకు సరిపుచ్చుకన్న తక్కువా, అసలుకన్న ఎక్కువా ఐ వుంటే, అసలుకు సరిపుచ్చు పూర్తియ్యేటంత వరకు చెల్లించవలసి యుంటుంది. లేదా అసలు క్రింద ఇంక ఎంత చెల్లించవలెనో ఆమొత్తాన్ని చెల్లించినచాలు. వైశాఖంటిలో ఏమొత్తం చిన్న దైతే దాన్ని చెల్లించి బుణవిముక్తి పొందవచ్చు

(4) అప్పుకు క్రొత్తబుణపత్రం వ్రాసిఇయ్యటంవల్ల అసలుమొత్తం పెరుగదు. మొట్టమొదట ఎంతఅప్పిచ్చెనో అదే అసలుగాఉండును. క్రొత్త బుణపత్రంమూలంగా మొదటఇచ్చిన అప్పుగాక, క్రొత్తమొత్తాలు అప్పిస్తేమాత్రం ఈ క్రొత్తమొత్తాలుగూడ మొదటిమొత్తంతోపాటు అసలులో చేరును.

బి. 1932 అక్టోబరు 1 వ తేదీ దరిమిలా బాకీలు.

ఈబాకీల విషయములో, అసలుకాని అసలు భాగముకాని యిచ్చితీరవలెను. వడ్డిలోమాత్రమే సహాయము చేయబడెను. వడ్డి, 100 కి సాలుకు రు 6 లుసామాన్యవడ్డీ కట్టబడును. రైతు చెల్లించిన వడ్డీ యీరేటుప్రకారము కట్టి మిగతాయింకా ఏమైనా ఈయవలసి యున్నచో, నిలవ మాత్రము రైతు ఈయవలెను.

ఇక ముందు నడ్డిపరిమితి

1938 మార్చి 22 వ తేది పిదపరువాత రైతుకిచ్చే అప్పులకు, ఏడాదికి నూటికి $6\frac{1}{4}$ కన్న ఎక్కువవడ్డీ పుచ్చుకోడానికి వీలులేదు (ఏడాదికి రూపాయకు అణా, నెలకు రూపాయకు ఒక దమ్మిడీ అన్నమాట.)

చట్టంనల్ల లాభం ఎవరు పొందవచ్చును?

కంటోన్మెంట్లు మ్యూనిసిపాలిటీలు లేని ప్రదేశాలలో భూమిగలిగియుండి భూమిని అమ్మడానికి హక్కు గలిగినవాడును, జమీందార్ల క్రిందను ఈనాందార్లక్రిందను రైతులుగాగాని, పెనెంట్లుగాగాని ఉన్నవారును, మలబారులో జమీ్మల క్రింద కనాందార్లు కుజి కనాందార్లు వెరుంపట్టాదార్లుగా ఉన్నవారును, కొలుదార్లును, కొలుదార్ల క్రింద కొలుదార్లుగా ఉన్నవారును ఈపైన తెలిపిన విధానా, ఈచట్టప్రకారం తాము చెల్లించవల



ప్రసిద్ధిచెందిన కోహినూర్ స్పెషల్ యీ ఫోటో మార్కు చుట్టలు ఎల్లప్పుడు వాడుడు.

కీన మొత్తాలను తగ్గించుకోటానికి అవకాశముండును. జమీందార్లు జన్మీలు ఈనాందార్లు, వీరిలో చిన్నవారికిమాత్రమే ఈ అవకాశముండును, 500 రూపాయలకన్న ఎక్కువపేష్కసు ప్రభుత్వానికి చెల్లించే జమీందారుకు, 500 రూపాయలకన్న ఎక్కువకిస్తు ప్రభుత్వానికి చెల్లించే జన్మీకి, నూరురూపాయలకన్న ఎక్కువగా ప్రభుత్వానికి క్విటురెంటుగానో కోడీగానో చెల్లించే ఈనాందారుడికిగాని ఈఅవకాశముండదు. వీరికి చట్టము వర్తించదు.

చట్టం ఎవరికి లాభించదు?

(1) పైన తెల్పినట్లు పెద్ద జమీందార్లకు జన్మీలకు ఈనాందార్లకుగాని (2) 1936-37 లో గాని 1937-38 లోగాని ఆదాయపు పన్ను విధింపబడినవారికైనగాని (3) 6 నెలలకు రు 300 లు కన్న ఎక్కువ సంపాదన కలిగి వృత్తిపన్ను విధింపబడిన వారును, ఏటు 600 రూపాయలకన్న ఎక్కువ వకీమ్మతుంగల ఇల్లుగాని భూమిగాని మునిసిపాలిటీ కంటోన్మెంటున్నట్టిగాని లేక పంచాయితీయూనియను లున్నట్టిగాని ప్రదేశాలలో కలిగియుండి, ఇల్లయితే ఇంటిపన్నో, భూమి ఇయితే ఆస్తిపన్నో విధింపబడ్డవారును, చట్టం మూలంగా తాము చెల్లింపవలసిన మొత్తాలను తగ్గింపుకోడానికి వీలులేదు. వారికి చట్టం వర్తించదు.

కొన్ని అప్పులకు చట్టం వర్తించదు.

చట్ట ప్రకారం ఈ క్రింది విధాలైన మొత్తాలు తగ్గవు:—

(1) స్వాధీనపు తనఖా కలిగి వడ్డీ నిర్ణయం లేని బాకీ మొత్తాలు.

2. స్థిరాస్తిని కొన్న తరువాత దానికియ్యవలసిన క్రయమొత్తం కొంత యిచ్చియుంటే మిగత మొత్తములు.

3. వాటాదార్ల కంపెనీలకుగాని, బ్యాంకులకుగాని చెల్లించవలసిన బాకీ మొత్తాలు. ఐతే ఈబాకీ మొత్తాలకు నూటికి ఏడాదికి 9 కన్న ఎక్కువ వడ్డీ చెల్లించ నక్కరలేదు.

4. కోర్టువారు ఖర్చు క్రింద ఇచ్చుకోవలెనని నిర్ణయించే మొత్తాలు.

5. తనఖా పెట్టిన ఆస్తిని భద్రంగా కాపాడడంకోసం తనఖా దారునికైన ఖర్చు.

6. ప్రభుత్వానికిగాని, స్థానిక సంస్థలకుగాని చెల్లించవలసిన ఏ మొత్తమైన సరే.

7. మ్యునిసిపాలిటీ కంటోన్మెంటులున్న ప్రదేశాలలోను, లేక పంచాయితీ యూనియను వుండిన ప్రదేశాలలోను ఉన్న ఇల్లు మాత్రమే తణఖాగావుండి యితర తణఖా లేవీ లేని బాకీలు.

8. సహకార సంఘానికిగాని భూమి తణఖా బ్యాంకులకుగాని చెల్లించవలసిన బాకీ మొత్తములు.

9. బాకీల రూపాన రావలసిన అసలు మొత్తం 3 వేల రూపాయలుగాని, లేక అంతకన్న తక్కువగాని ఐయుండి, ఇల్లు నగలు దుస్తులు తప్ప ఇతర ఆస్తిలేని స్త్రీకి చెల్లించవలసినబాకీ.

10. వ్యవసాయ కూలీల కియ్యవలసినకూలీ.

11. భరణం మియ్యవలసిన మొత్తం.

సమష్టి కుటుంబాలు.

సమిష్టి కుటుంబాలుకూడా ఈ చట్టంవల్ల లాభం పొందవచ్చు. సమిష్టి కుటుంబంలో కొంతమందికి మాత్రమే చట్టం వర్తించే అర్హత కలిగియుంటే వారు మాత్రమే ఈచట్టంవల్ల లాభాలు పొందవచ్చు. ఇతరులకు వీలులేదు. ఒక సమిష్టి కుటుంబానికంతకూ మొత్తం మీద ఆదాయపు పన్ను ఆస్తి పన్ను వృత్తి పన్ను విధిస్తున్నట్లయితే, ఆకుటుంబములో ఎవ్వరికీ ఈ చట్టం వర్తించదు.

ఇన్సాల్వెంటుకుగూడా వర్తించును

ఆస్తి అమ్మకం, ఋణదాతలకు పంపకం ఇంకాజరుగకపోతే, ఇన్సాల్వెంటైనవారు కూడా ఈచట్టంవల్ల లాభాలు పొందవచ్చు.

అర్జీలు పెట్టుకోవలసినవారు

చట్టం అమలుకువచ్చే తేదీ అనగా 1938 మార్చి 22 తేదీదాకా, అమలుజరుగని డిక్రీలను అమలుజరుపకుండా ఆపివేసి ఆడిక్రీని సవరించటానికి వీలున్నది. ఆడిక్రీ అమలు నాపివేసినరోజు నుండి 60 రోజులలోగా, ఆడిక్రీని సవరించవలెనని అర్జీపెట్టుకోవలెను. పెట్టుకుంటే ఆడిక్రీలో చెల్లింపవలసిన బాకీమొత్తాన్ని చట్టప్రకారం తగ్గించి కోర్టువారు డిక్రీని సవరింతురు.

(కౌరవ పత్రిక-పేజీ)

ది న్యూటాకీ పిక్చర్ ప్యాలెస్, నెల్లూరు.



త్వరలో వచ్చుచున్నవి.

ప్రభాతవారి— (1) Unexpected (దునియానమానె లేక తలవని తలంపు)
(2) Gopalakrishna (గోపాలకృష్ణ)

న్యూథియేటరువారి— (1) President (ప్రెసిడెంటు) (2) Vidyapathi (విద్యాపతి)

ఋణచట్టం శేషం:

1987 అక్టోబరు 1 వ తేదినాడుగాని తర్వాత గాని అమ్మకమైనట్టిగాని అమ్మకానికి స్వాధీనం చేసుకొనబడినట్టిగాని, స్థిరాస్తినిగూర్చి చట్టం అమలుకు వచ్చే 1988 మార్చి 22 వ తేదీ నుండి 90 రోజులలోగా ఆర్జీపెట్టుకుంటే ఆ భూమిని అమ్మకంనుండి విడిపించి మళ్లీ ఋణగ్రస్తుని కిచ్చివేస్తారు. ఆభూమిని ఏవిధంగా ఋణగ్రస్తుడు పరాధీనం చెయ్యడానికి వీలుండదు

చరాస్తిని 1987 అక్టోబరు 1 వ తేదినాడుగాని ఆతర్వాతగాని బాకీతీర్మానంకోసం అమ్మఉంటే, ఈచట్టప్రకారం బాకీమొత్తం ఎంతవరకు తగ్గుతుందో అంతమాత్రం ఆట్టిపెట్టుకొని మిగతాడబ్బును ఋణగ్రస్తునికి ఇచ్చివేయవలెను.

జమీందారీ శిస్తులరద్దు

జమీందార్లకుగాని, వారి క్రిందివారికిగాని మలబారులో జన్మీలకుగాని వారి క్రిందివారికిగాని చెల్లించవలసిన శిస్తుబాకీలు రద్దగుటానికి మరతులు.

(1) 1947 ఫసలీశిస్తును 1938 సెప్టెంబరు 80 వ తేదీలోగాను, 1846 ఫసలీశిస్తును 1939 సెప్టెంబరు 80 వ తేదీలోగాను పూర్తిగాచెల్లిస్తే అంతకుముందు ఫసలీ సంవత్సరాలలో చెల్లింపక ఏర్పడిన శిస్తుబాకీలంతా రద్దగును.

(1) 1847 ఫసలీ శిస్తు పూర్తిగా చెల్లించి తీరవలెను. 1846 శిస్తులో కొంతభాగం మాత్రం చెల్లించటం జరుగవచ్చును. అట్లాంటిసందర్భాలలో 1847 ఫసలీకి 1846 ఫసలీకి కలిపి పూర్తిగా చెల్లించవలసినశిస్తులో ఈ చెల్లించినశిస్తు ఎంతభాగమో, అంతకుముందు ఫసలీలకు సంబంధించిన బాకీలలో అంతభాగముమాత్రమే రద్దగును.

(8) 1984 మద్రాసు ఎస్టేటులాండు సవరణ చట్టప్రకారము శిస్తు కనూలు అపీలేయ వలసిన సందర్భంలో మాత్రం 1845 ఫసలీ శిస్తుగూడా చెల్లిస్తేనేగాని పూర్వపు శిస్తు బాకీరద్దుకాదు.

1846, 1847 ఫసలీల శిస్తులలో సవా నీటితీ రువ దావా జరిగితే కోర్టు నిర్ణయించే ఖర్చులు ఇత్యాదులు ఇచ్చుకోవలెను.

పొణకా వట్టాభిరామరెడ్డిగారు.



(పీఠవెల్లూరుజిల్లా కొట్లపూడి గ్రామంలో 1918 సంలో నుజనరంజనీ సమాజాన్ని స్థాపించి దానికి అధ్యక్షులుగా నుండిరి. ఈసమాజపు భూమిలోనే రాచకీయబీజం ప్రథమంగా మొలకెత్తి దిన దిన ప్రవర్థమానమై నేడుజిల్లాఅంతా ప్రాకింది)

పొణకా కనకమ్మగారు.



(ఈమెగారి కుటుంబాస్తి అహుతైన త్యాగముండడంనుండే "జమీ్ందారైతు" మొలకెత్తింది)

1938 మార్చి 22 తేదీ తర్వాత చెల్లించే శిస్తును 1347 శిస్తుగా జమీందార్లు జన్మీలు జమకట్టవలెను. తరువాత ఇంకామిగిలితే దానిని 1848 ఫసలీ శిస్తుగా జమకట్టవలెను.

పి. శేషయ్యగారు.



(జమీ్ందారైతు - చిత్రకారుడు.)

ఆంధ్ర వైతాంగ విద్యాలయము.

మే 1 తేదీన.

మదనపల్లిలో ప్రారంభమవుతుంది.

ఆచార్య రంగాగారు ప్రధాన అధ్యాపకులు.

స్వామి సహజానంద సరస్వతి, మోహన్ లాల్ గౌతమ్, డాంగే, సోమేంద్రనాథ్ తాగూరు.

శ్రీమతి భారతీదేవి, కమలాదేవి ఛటోపాధ్యాయి, మాలతీదేవి (పారిస్) గార్లు ఉపన్యాసకులుగా ఆహ్వానింపబడిరి.

దరఖాస్తులు ప్రవేశరుసుము 10 రూపాయలతో పంపుకోవలెను.

డి. యస్. వల్లభరావు,
విద్యాలయ కార్యదర్శి,
మదనపల్లి.
గారికి వ్రాయండి.



స్వామి సహజానందసరస్వతి.

...స రైతు ఉద్యమనాయకులు, అఖిలభారత రైతుమహాసభకు ...టు అధ్యక్షులుగ నెన్నుకొనబడియున్నారు. రైతుఉద్యమములో ...గినవారికి, వీరికి హోరాహోరీ యుద్ధంజరుగుచున్నది.

కీ॥ శే॥ బెజవాడ పట్టాభిరామిరెడ్డిగారి జీవితము.

—ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం



వీరు 1874 వ సం॥ ప్రాంతమున బుచ్చిరెడ్డిపాలె మున జన్మించిరి. వీరి తండ్రి బాబురెడ్డి తల్లి పార్వతమ్మ గారు. చాల నిరాడంబర జీవి. షుమారు 40 సం॥ లకు ముందు పంటరెడ్డి ప్రముఖులును ఆగర్భ శ్రీమంతులును, జగ్గమోపూరు కాపురస్తులును అగు కీ॥ శే॥ రేబాల పట్టాభిరామిరెడ్డిగారి 6-వ పుత్రిక యగు సీతమ్మను వివాహము చేసుకొనిరి. వీరికి ముగ్గురు పుత్రులు 1, శ్రీ చంద్రశేఖరరెడ్డి, 2 గోపాలరెడ్డి(మంత్రి) 3 రామిరెడ్డిగార్లున్నూ 6 గురు కొమార్తెలును జన్మించిరి.

ఆంధ్ర, ఆంగ్ల, గీర్వాణములు అత్యల్పముగ చదివినను; స్వయం కృషి చేతను, అనేకమంది పండితులు వారిని దర్శించుట చేతను, వారితో నిసేవ చర్చలు చేయుట మొదలగు కారణములచే యీ మూడు భాషలయందును చక్కని పరిచయము గలిగించుకొనిరి

వ్యవహారికముగ గానీ, రాజకీయముగ గాని, సారస్వత విషయములగ గానీ, అతిశేవి పరిశ్రములు వీరితో మాటలాడునప్పుడు, వీరి పరిశోధనములందును, వీరి వక్తృత్వమునందును, వీరికిగల శక్తిసామర్థ్యములకు అబ్బురపడుచుండిరి. వేదాంతమతముల యొక్క రహస్యములను తెలుసుకొని, అద్వైతమునందు మిక్కిలి అభిమానము, అనుభవము కలిగి వుండిరి. వీరు కొంతకాలము "వర్తమాన తరంగిణి" అను మాసపత్రికను నడుపుచుండిరి.

వక్తృత్వదాతృత్వములయందు రెడ్డి కులములో విఖ్యాత పురుషులు.

వీరిని సందర్శించి వృథాగాపోయిన వారు లేరు. సర్వజనులభుడు. ఏ పాటక జనులకు గానీ, ఏ సామాన్యులకు గానీ కొంగుబంగారము వలె సందర్శనమిచ్చుచుండిరి. ఉచితానుచితములు గుర్తెరిగి, పాత్రాపాత్ర విచక్షణ ఎరిగి దానముచేయుచుండిరి. వీరిని ఎవ్వరు దర్శించినను ఆవుత్తరక్షణమే కోరికలను నెరవేర్చుచుండిరిగాని రేపు మాపని గాని, మధ్యాహ్నం సాయంత్రమని గాని, త్రిప్పి ఎరుగరు.

వీరు చేసిన ఉపనయన గృహాది దానములకు లెక్కయే వుండదు. వీరు గుణ పక్షపాతులు.

పెద్ద కుటుంబములలో తగాదాలు కలిగినప్పుడు కోర్టుల కెక్కనీయక అతి సులభముగ తీర్మానించుచుండిన వారు. మా మండలములో గృహస్థులకేమైన తగాదాలు సంభవించినచో "పదరా పట్టాభిరామిరెడ్డి వద్దకు మన న్యాయం బయట పడుతుంది అక్కడ" అని అనుకొనేవారు. జ్యోతిష్యమునందు మంచి ప్రజ్ఞగలదు.

1916 వ చనిపోయిరి వీరు జీవులైవుండగా "ఆంధ్రోద్యమము" మన దేశమున ప్రారంభమైనది. శ్రీ డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు

రామయోగిగారు.



తలప పన్నెండు వర్షముల్ దాటెనయ్య
మౌనపస్థాగరిష్టతబూని నీవు
మాదు అదృష్టమున మొన్న మానినావు
అమృతవాక్సేవనమున దర్పంగ మమ్ము;
అతులితానందభోగి రామయ్యయోగి!

స్వర్గీయ వల్లూరి సూర్యనారాయణరావు భావనాచార్యులు వగైరాలు నెల్లూరిలో ఆంధ్రోద్యమ ప్రచారము చేయుటకు వచ్చినప్పుడు రెడ్డిగారి అధ్యక్షత క్రింద వారు ఉపన్యాసములు చేయుచు, వీరి వక్తృత్వమును గూర్చి వేనోళ్ళ ప్రశంసించిరి.

వీరు చిరకాలము జీవించవలసిన పురుషులు. 42 సం॥లు దాటీ దాటకముందే స్వర్గమలంకరించి ఆంధ్రదేశమునకు తీరని నష్టము కలిగించిరి.

ఆనాడు హరిజన స్త్రీలను సైతము "అమ్మా" యని తప్ప మరొకవిధంగా సంబోధించి ఎరుగని మహానుభావుడు.

ఈ మహాపురుషుని జీవితసంగ్రహమును గూర్చి వేరుగ గ్రంథము అచిరకాలములో వెలువడనున్నది.

ఈ వివరములనొసగిన గునపాటి యానాది రెడ్డిగారికి నా వందనములు.

జమీందారీలు - చెఱువులు.

నాగినేని వెంకయ్యగారు.



పెద్దగాన తాలూకా జమీ రైతుల సంఘాధ్యక్షుడు.

జమీందారీల చెఱువులు పూర్వ రాజ్యాధిపతులను తదితరులోదారులు వేయించిన దశబంధము చెఱువులు అని వాడుకలోనున్నవి. వానిక్రింద పండు మాగిలి శిస్తును జమీందారులే అనుభవించుచున్నారు. చాలాచెఱువులు సంవత్సరముల కొలది రిపేరిచేయించు నాధుడులేక దీనస్థితిలోయున్నవి. ఆయకట్టు నిర్ధారణ చేసికోలేని రైతులు ఎంతపాలపైనను సాగుచేయుటయు జమీందారులు దానికి శిస్తుకట్టుటయు తటస్థించుచున్నది.

చెరువులక్రింది మాగిలియంతయు సక్రమముగా పండవలెనన్న రెండుమూడుసారులు చెఱువులు నింపునటులు వర్షములు కురియవలెను. కాని ప్రకృతిలో ఒకసారి కురియుటయే కరువుగాన జరుగవప్పుడు రెండుసార్లు ఎట్లు కురియగలదు? సొంత కమతములుగల జమీందారులు తమ పొలములకు బాగుగా పండుటకుచాలినంతనీరు దీసికొని మిగిలినది వదలునప్పుడు రైతుల పొలములు పండుటకు అసలే వీలులేదు. ఎస్టేటుల్యాండు ఆక్ట్ర ననుసరించి దావాలుచేసి రిపేరిచేయించుకొను హక్కు రైతులకున్నన్నూ ప్రస్తుత రైతుల స్థితినిబట్టి చూడ అది పొసగకేరదు మీదుమిక్కిలి యిట్టి చెరువుల క్రింది కిస్తే ఆయకట్టు నిర్ధారణ కలిగి బాగుగా ఫలించు డెల్టాలు చెఱువులక్రింద గవర్నమెంటు శిస్తుకంటె మిక్కిలి హెచ్చు ఇప్పటి చట్టములనుసరించి పండినను పండకపోయినను రైతులు శిస్తులు చెల్లించవలసినదేకాని జమీందారులు రిమిమనిచ్చుట మానిరి.

ఒక్కయకరా సాగైనా విత్తనములు ఎరువులు వాటుఖర్చులు మొదలగునవి రు. 85-0-0 కు తక్కదు. వెంకటగిరి ఎస్టేటులోని భేనువకొండ గ్రామములోని లెక్క యిది.

యకరా 1 కి రు 9—9—7 లు మొదలు రు 17-4-6ల వరకు సెన్సుగాక శిస్తుగలదు. రెండుసార్లు సశ్యాలములో వర్షించినగాని రెండుసార్లు చెఱువు నిండదు. రెండుసార్లు చెరువు నిండినగాని బాగుగాపండదు. మొత్తము 190 యకరములు మాగిలిగలదు. దానికి శిస్తు రు 2692 లు. పైరు ఎండినచో సాగుఖర్చు శిస్తు కలిసి రు 9842 లు నష్టపడవలసివచ్చును.

ఇట్టి నిదర్శనములే కొంచము హెచ్చైనను తగ్గినను అన్నిజమీందారులలో జరుగుచున్నవి. ఇంతకంటె రైతు దివాలాజేయు మార్గము వేఱొక్కటి లేదు. రైతు దరిద్రుడైన శిస్తు వసూలు కాదు. పైని దావాఖర్చులు వెఱుగును. జమీందారులు కోర్టులకు పోయినట్టి ధనమును చెరువుల మరమ్మత్తుకు వినియోగించిన నెంతయో మేలయ్యెడి

డి. యస్. మూర్తి.



విశాఖపట్నం జిల్లా కార్యదర్శి సేవకుడు.

ఈ క్రింది నిమ్నాంశములు కారణాలోనుంచుకొనుట జమీందార్ల ధర్మమని నా మనవి.

1. ఒకసారి చెరువు నిండిన మొగటి పంట పండునట్లు సాగు మాగిలి తగ్గించి మిగిలిన మాగిలిని మెట్టగా మార్చుట.

2. దశ బంధము దారులకు ఇది వరకు వారు చెరువులు వేయించి జమీందార్ల ఆదాయమునకు తోడ్పడి నందుకు పూర్వముకన్న అభివృద్ధి అయి నందుకు శిస్తు లేక పోయినామములను వారికి వదలి జేసి రిపేరు భాద్యతయు తాము స్వీకరించుట.

3. ప్రతి సంవత్సరము మాగిలి శిస్తుమొత్తము లో మూడవ వంతు ఖండుగా జోర్చి చెరువుల రిపేరుకు పీలకు చెరువుల అభివృద్ధికి తోడ్పడుట.

4 సరియైన ఇంజనీరింగు డిపార్టుమెంటుల నేర్పాటుచేసి పనుల కంట్రాక్టులను తత్సంబంధములయిన గ్రామముల కిచ్చుట.

5. శిస్తు రేట్లు పెంచాయి గవర్నమెంటు రెట్లుకు ఎక్కువ కాకుండ తగ్గించుట. రైతులు ఆయకట్టు నిర్ధారణకు చెరువు రిపేరికి రిమిమన్లకు తగు ప్రయత్నముచేసి లేనంపలేని దారిద్ర్యాంబుధి లో నుంచి బయటు పడదురుగాక!

రంగా పెత్తనం

—గొట్టిపాటి సుబ్బరాయచౌదరిగారు.

రంగాపెత్తనంబు-రైతుకున్నపుడే
బంగారుపంట మా - భాగ్యమాతుంది రంగా॥
తుంగభద్ర పొలాల - పెంగలిస్తుంది
సంగమేశ్వరకట్ట - చాకలిస్తుంది రంగా॥
ఖంగారు «బడ్జెట్టు» - కళలీనుతుంది
ముంగారిచెలువంబు - ముద్దులిస్తుంది॥ రంగా॥

అడవిబాధలు పూర్తి - అడుగంటుతాయి
హాలికులకష్టాలు - అంతరిస్తాయి॥ రంగా॥

రైతువిజ్ఞానంబు - రచ్చకెక్కించీ
రైతుపాలితశక్తి - జ్యోతివెల్గించీ
రైతుకళామందు - రసములొల్కించీ
రైతుఆర్థికతత్వ - నీతిజూపించుటకు
రంగాపెత్తనంబు రైతుకుండాలి
బంగారుపంట మాభాగ్యమాతుంది॥



ఋణచట్టనిర్మాత రాజాజీ!



కృతజ్ఞత...

మా ఋణంబును దీర్పంగ పాటుబడితి
వీ ఋణంబెట్లు దీర్తుమోయీ! ప్రధాని.
వందనంబైనగొని చెల్లువాసి కొనుము
చూచునను నూలుపోగన్న సామెతగను.

—రైతుబిడ్డ.

గొప్పమందులు

స్నిగ్ధ మకరధ్వజ-
పూర్ణ చంద్రోదయము
వసంత కుసుమాకరము
మహా కనకసుందర రసము
స్వర్ణభస్మము
స్వర్ణమాలినీ వసంతము
మాక్షికభస్మము

నస్తావర్త పీరబలా తైలము
అశ్వగంధ బలా లాక్షాదితైలము.
మహా విషముష్టి తైలము
మహా శిగ్రుఘృస్న రసాయనము
ద్రాక్షాపాకము

మొదలగు వివిధగల ప్రశస్తౌషధములను-
జి.ఓ నెం. 2411 P H —4-10-29 లోని
సమస్తౌషధములును, ఓషధులును మావద్ద
దొరకును—

నెల్లూరు జిల్లాబోర్డు ఆయుర్వేద వైద్య
శాలలకు మామందులు సప్లయి చేయుచున్నాము.



ఆయుర్వేదభూషణ
శ్రీమాన్ ఏటూరు శ్రీనివాసాచార్యులుగారు A.M.A.C
యోగరత్నాకర ఆంధ్ర
వ్యాఖ్యానకర్తలు.
ఇండియన్ మెడికల్ స్టోర్స్ & డిస్పెన్సరీలకు అధ్యక్షులు.

యోగరత్నాకరము.

తెలుగు వ్యాఖ్యానముతో
ప్రథమ సంపుట ముద్ర
ణము పూర్తిఅయినది.
వివరములకు వ్రాయుడు.

ఇండియన్ మెడికల్ స్టోర్స్ & డిస్పెన్సరీ

దండువారివీధి, నెల్లూరు.

రంగారి ఆశీస్సులు.



న్యూఢిల్లీ మార్చి 31 తేది—

"జమీ్ందారైతు పత్రికకు నా అభినందనాలు. రైతు ప్రబోధమునకు స్వతంత్రాభిప్రాయముల వెలిబుచ్చుగల ఒక వేదిక ఆవశ్యకతగల దినాల్లో మీరు ఆ పనిని జయప్రదముగ సాగించుచుండుట ముదావహము. రైతులోకము మేల్కాంచును. రైతురాజ్యము త్వరలోనే ఏర్పడగలను. కాంగ్రెసులో సర్దారుగారి బలవత్తరమైన పలుకుబడి కిసానులకు వ్యతిరేకముగా నున్నను అది కిసానుల మనోభీష్టమునకు అడ్డురాదనియే తలంచెదను. రైతులందరు కిసాను మ సభలో చేరి దానిని బలపరచెదరు గాక యనికోరుచున్నాను" (తంతి) —రంగా.



"ఇక పుట్టమను టి
కవి బ్రహ్మలను; ఏలాంటి చిన్నె
వన్నెలు పటాలుగావాలో?
వ్రాయించిచూపుతాం."
అని అంటున్నారు
వెళ్లారు పెద్దలంతా
ఈబూడిదొనను
దర్శించి—

రెండూ:—
చొక!
గుణా!

"తిక్కన ఫోటో ఏది?"

మొన్న నెల్లూరిలో జరిగిన తిక్కన
జయంతినాడు కవి బ్రహ్మ రూప
పటాన్ని దర్శింపలేక పోయి
నందుకు అంతపెద్ద సభా
చిన్న బోయింది—

రాత్రైతేనేం?
పగలైతేనేం?

మీకు ఏవేళటప్పుడు కావాలంటే
ఆవేళటప్పుడు రండి.
రెడీ! ఫోటోలు తీయడం
బ్రోమైడ్ ఎన్లార్జిమెంట్లు
ఆయిల్ పెయింటింగులు,
అన్నీ తయారుచేసి యిస్తాము.
ఎలక్ట్రిక్
సాయంతో రాత్రిగూడా ఫోటోలు తీస్తాం.
ఇంకెదుకు మీరు మద్రాసుకుపోవడం. హైదరాబాదు
నుండి మీప్రీతి సముపార్జనకేగా ఇంతదూరంవచ్చింది?

ఏదీ! మీ అడ్డరు?

ఎస్. బి. సుందరం ఆర్టిస్టు.
కారఖానా మసీదుకు తూర్పు
నెల్లూరు.

తెలుగులో అద్వితీయ ఫిలిం!

గత నెల 17 నుండి ఆంధ్రదేశమంతా మార్ మ్రోగి పోతున్నది.

అపూర్వ! అనన్యము!!
అద్భుతము!!

జయా ఫిలిమ్స్ వారి

★

జీవన జ్యోతి

*

డైరక్టరు:
చిత్రపు
నరసింహారావుగారు

మ్యూజిక్ డైరక్టరు:
గాలి పెంచలు నరసింహా
రావుగారు

కథకులు:- శతావధాని వేలూరి
శివరామశాస్త్రిగారు

కీర్తనలు:-బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారు,

ఆర్ట్ డైరెక్టరు:-శిల్పాచార్య యస్. బ్రహ్మగారు

ప్రఖ్యాత తారాగణము.

గగ్గయ్య—

కొచ్చర్లకోట—

సత్యనారాయణ—

రామకృష్ణశాస్త్రి—

లక్ష్మయ్య—

బ్రహ్మయ్య-

రాజమ్మ—

దుర్గాకుమారీ—!

అంజనీభాయి—

*

నేడే మాచిత్రమును దర్శించి ఆనందింపుడు.

6—4—38 తేదీన

రాజమండ్రి ... శ్రీ కృష్ణ సినిమా హాలులోను
కాకినాడ ... క్రౌన్ టాకీసులోను విడుదల

10—4—38 తేదీన

గుంటూరు పిలిప్పు టాకీసులో విడుదల కానున్నది.

సికింద్రాబాదు, విజయనగరం, బెజవాడ, బందరు, ఏలూరు నగరములయందు సినిమా హాలులో క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ఆనందరాజ్యాన్ని చవిజూపుతుంది.

నెల్లూరు శ్రీ వినాయక సినిమాహాలులో


ఎప్పుడు?

Apply For Booking:

JAYA FILMS

Mirjapurhouse, M

జవహరిలాల్ నెహ్రూ



విరమించిన
కాంగ్రెసు సంఘాధ్యక్షుడు.

సుభాసు చంద్రబోసు



నేటి కాంగ్రెసు సంఘాధ్యక్షుడు

నెల్లూరుజిల్లా.

రైతుమహాసభ

10—1—1939 — నెల్లూరులో

అధ్యక్షులు:—

టి. యస్. రామకృష్ణారెడ్డిగారు

సభా ప్రారంభకులు:—

[illegible]గారు

సభలో చర్చనీయాంశాలు.

(1) తుంగభద్రా ప్రాజెక్టు - సంగమేశ్వర ప్రాజెక్టు - మోపాడు ప్రాజెక్టు గండిపాళెం ప్రాజెక్టు - మొదలగు ప్రాజెక్టు విషయాలు,
(2) అడవుల యిబ్బందులు తొలగించుకొనుట.
(3) నెల్లూరు అనకట్టమీద ఫాలింగు షట్టర్సు.
(4) వ్యవసాయ కూలీలసమ్మేలు - కార్మిక, కర్షకులు ఏకంగా ఉండుటకు మార్గాలు.
(5) గవర్నమెంటు గ్రామాలశిస్తు తగ్గింపునుగూర్చి.
(6) జమీ రైతు బిల్లునుగూర్చి.
(7) రాచకీయాలలో రైతుస్థానం.
(8) జిల్లారైతు సంఘ స్థాపన.
(9) ఇంకాఎన్నో విషయాలు.

మహాసభ 10—1—39 తేది ఉ॥ 9 గం॥ కు నెల్లూరు పురమందిరాన- ఆహ్వానసంఘ సభ్యులసుసుము రు 1 లకు పైన- ప్రతినిధి రుసుము 0-8 0 లు, ప్రతినిధులకు భోజన సదుపాయములు ఉచితము. స్వంతభూమి ఉన్నవారంతా [illegible]గా రావచ్చును.